ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
29-11-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 299, పేజీలు : 12 వెల : 6.50

రేపు కడప, నంద్యాల జిల్లాల్లో సిఎం జగన్ పర్యటన 3లో
5 రాష్ట్రాలలో 1452 మంది అభ్యర్థులపై క్రిమినల్ కేసులు 9లో

# ఇక భారీగా విద్యుదుత్పాదన



మంగళవారం విజయవాడలో విద్యుత్ సబ్‌స్టేషన్లు, సోలార్ విద్యుత్ ప్రాజెక్టులను వర్చువల్‌గా ప్రారంభిస్తున్న సిఎం జగన్

● రూ. 3,100 కోట్లతో 28 సబ్‌స్టేషన్లకు శ్రీకారం ● 12 కేంద్రాలు ప్రారంభం, మరో 16 స్టేషన్లకు శంకుస్థాపన ● కడపలో 750 మె.వా, అనంతపురంలో 100 మె.వా సోలార్ ప్రాజెక్టులకు కూడా శంకుస్థాపన ● భవిష్యత్తులో విద్యుత్ సరఫరా పుష్కలం: సిఎం జగన్

**విజయవాడ,నవంబరు28 ,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో విద్యుత్తురంగంలో అనేక ప్రయోజనకర మైన మార్పులు తీసుకుని వస్తున్నామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.రాష్ట్రంలో మరో 25యేళ్ల వరకు కరెంటు ఉత్పత్తికి ఇబ్బంది లేకుండా విద్యుత్తురంగంలో విస్తృతస్థాయిలో పెట్టుబడులు పెడుతున్నామన్నారు.పలు గ్రీన్ ఎనర్జీ ప్లాంట్లు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామని పునరుద్ఘాటించారు.ప్రతి ప్రాంతానికి నాణ్యమైన విద్యుత్తును అందివ్వాలనేదే ప్రభుత్వ కీలక లక్ష్యమన్నారు.విద్యుత్తు సబ్‌స్టేషన్లు లేక ఇబ్బంది పడుతున్న వారికి కష్టాలు తీరనున్నాయన్నారు. రాష్ట్రంలో ఏకకాలంలో 28 ఎపి ట్రాన్స్‌కో సబ్ స్టేషన్లు, కడపలో 750 మెగావాట్ల సోలార్ ప్రాజెక్ట్,అనంతపురంలో 100 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టుల నిర్ణయం తీసుకున్నారు.నిర్దేశిత విద్యుత్తు సబ్‌స్టేషనులు ప్రారంభం, శంకుస్థాపనల బృహత్తర కార్యక్రమానికి.సోలార్ ప్రాజెక్టుల పనుల ప్రారంభానికి మంగళవారం సిఎం జగన్ మజిలీ కార్యాలయం నుంచి శ్రీకారం చుట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.3100కోట్లు విలువైన ఎపి ట్రాన్స్‌కోకు చెందిన 28 సబ్‌స్టేషనులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం కార్యచరణ రూపొందించింది, వీటిలో 16 సబ్‌స్టేషన్లకు శంకుస్థాపన, 12 సబ్ స్టేషన్లు ప్రారంభోత్సవం సిఎం జగన్ వర్చువల్‌గా నిర్వహించారు. కర్నూలు, నంద్యాల, వైఎస్సార్ కడప, సత్యసాయి, ప్రకాశం, గుంటూరు, ఏలూరు, పశ్చిమ గోదావరి, కోనసీమ, తూర్పుగోదావరి, కాకినాడ, అనకాపల్లి, విశాఖపట్టణం, విజయనగరం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, పల్నాడు, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు, అన్నమయ్య జిల్లా పరిధిలోని 28 ప్రాంతాల్లో 132/33 కేవీ,220/132 కేవీ, 400/220 కేవీ,400/132 కేవీ సామర్థ్యాలతో ఈ సబ్‌స్టేషన్లు ఏర్పాటు ≫2



## చంద్రబాబు బెయిలు రద్దుపై 'సుప్రీం' విచారణ
# డిసెంబర్ 8కి వాయిదా
### ఈలోగా కౌంటర్ దాఖలుకోసం బాబుకు నోటీసులు జారీచేసిన సుప్రీంకోర్టు

**విజయవాడ,డిసెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసుల తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు హైకోర్టు ఇచ్చిన సాధారణ బెయిల్ రద్దు అంశంపై సుప్రీం కోర్టు విచారణను డిసెంబర్8కి వాయిదా వేసింది.ఈ లోపుగా కౌంటరు దాఖలు చేయాలని చంద్రబాబుకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.చంద్రబాబుకు హైకోర్టు ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలంటూ సుప్రీం కోర్టును ఎపి సిఐడి ఆదేశించింది.స్కిల్ స్కామ్ కేసులో విజయవాడ ఎసిబి కోర్టు చంద్రబాబుకు జ్యూడిషియల్ కస్టడీ విధించింది.ఆయనకు ఎసిబి కోర్టు బెయిల్‌కు నిరాకరించడంతో ఆయన ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.అక్కడ ఆయన నాలుగు వారాలు మధ్యంతర బెయిల్‌ను ఆరోగ్యకారణాల రీత్యా హైకోర్టు మంజూరు చేసింది.అనంతర పరిణామాల్లో చంద్రబాబు తరపు న్యాయవాదులు ఆయన సాధారణ బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్టులో వాద,ప్రతివాదనలు జరిగాయి.ఈ క్రమంలో ఈ నెల 20న స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో కీలక నిందితునిగా ఉన్న విపక్షనేత చంద్రబాబు ≫2



మంగళవారం బట్నవిల్లిలో యువతతో ముఖాముఖి సమావేశంలో పాల్గొన్న నారా లోకేష్

# రాష్ట్రాన్ని గంజాయి కేపిటల్‌గా మార్చిన జగన్

## ఓటుతో యువత పవర్ చూపించాలి
### టిడిపి, జనసేన ప్రజా ప్రభుత్వంలో 20 లక్షల ఉద్యోగాలు
### మార్పుకోసం యువత, మహిళలు రాజకీయాల్లోకి రావాలి
### యువగళం పాదయాత్రలో నారా లోకేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబరు 28, ప్రభాతవార్త :** వైఎస్సార్సీ అధినేత సిఎం జగన్ ఎపిని గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మార్చేశాడని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు. అమలాపురం నియోజకవర్గం బట్నంవిల్లిలో యువతతో ముఖాముఖి సమావేశంలో పాల్గొన్న నారా లోకేష్ యువత అడిగిన పలు ప్రశ్నలకు తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు. అమలాపురంకి ట్రైన్ సౌకర్యం ఉంటే అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని, మాకు నిరుద్యోగ భృతివద్దు ఉద్యోగాలుకావాలని విద్యార్థులు అన్నారు. విద్యార్థులతో లోకేష్ మాట్లాడుతూ నాది కాలేజ్ లైఫ్ అని జగన్‌ది జైల్ లైఫ్‌అని ఎద్దేవా చేశారు. చంద్రబాబు హయాంలో ఎపి జాబ్ క్యాపి ≫2

# తెలంగాణలో ముగిసిన ప్రచారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు28:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ప్రచార పర్వానికి తెరపడింది. దాదాపు నెల రోజులుగా హోరెత్తించిన మైకులు బంద్ అయ్యాయి. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు మంగళవారం సాయంత్రం 5 గంటలతో ప్రచార గడువు ముగిసింది. అసెంబ్లీ ఎన్నికలకు అక్టోబర్ 9వ తేదీన ప్రకటన వెలువగా... ఈనెల మూడో తేదీన నోటిఫికేషన్ విడుదలైంది. ప్రకటన కంటే ముందే రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. నామినేషన్ల ఘట్టం పూర్తయ్యాకి ప్రచారం మరింత ఉధృతంగా సాగింది. ప్రచార రథాలు, పాటలు, బహిరంగ సభలు, పాద యాత్రలు, ర్యాలీలు, బైక్ షోలు ఒకవైపు సాగగా, మరోవైపు అభ్యర్థులు, వారి అనుచరులు గడపగడపకు వెళ్లి ఓటర్లను కలవడం ఇలా తమకు తోచిన పద్ధతులలో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు.

ప్రచారం జరిగినన్ని రోజులు అభ్యర్థులు ఉదయాన్నే సభల నిర్వహణకోసం జనసమీకరణ చేసుకొని సభల్లో పాల్గొని తర్వాత రాత్రికి ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలవ డంతో ముగించేవారు. అధికార భారత్ రాష్ట్ర సమితితో పాటు ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్, బిజెపి విస్తృతంగా అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించాయి. మజ్లీస్, బిఎస్పీ, వామపక్షాలు సహా ఇతర పార్టీలు,స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించాయి. ఆయా పార్టీల తరఫున అగ్రనేతలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార సభలు, సమా వేశాలు,ర్యాలీలు, రోడ్‌షోలలో పాల్గొన్నారు.విమర్శలు, ప్రతి విమర్శలతో ఎన్నికల ప్రచారం కదన రంగాన్ని తలపించింది.

## బిసిల అభ్యున్నతికోసం
# పలు సంక్షేమ పథకాలు
### మహాత్మా జ్యోతిరావుఫూలే జాతి మరువలేని మహనీయుడు
### ఘనంగా నివాళులర్పించిన సిఎం జగన్



**విజయవాడ,నవంబరు28,ప్రభాతవార్త ప్రతినిధి:** బడుగు,బలహీనవర్గాల అణగారిన ప్రజల హక్కుల సాధన కోసం మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. పూలే ఆదర్శాలు, ఆశయాల కనుగుణంగా తమ ప్రభుత్వ బడుగు,బలహీనవర్గాల సంక్షేమానికి పలు పథకాలను అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు. బలహీనవర్గాల్లో మహిళలుచదువుకోవాలని ఆశించారన్నారు. దేశంతో మహిళావిద్యకోసం పూలే స్ఫూర్తితోనే తొలి మహిళా విద్యాలయాలు అందుబాటులోకి వచ్చాయన్నారు.సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడ,సంఘం సేవకుడిగా జ్యోతిరావు పూలే చేసిన సేవలను మరువలేమన్నారు. వై(ట్విటరు) లోను ఆయన సిఎం జగన్ పూలేకి ఘన నివాళిని అర్పించారు. ఈ సందర్భంగాను, సిఎంవో కార్యాలయ వర్గాల ద్వారా అందిన సమాచారాన్ని అనుసరించి జ్యోతిరావు పూలే సామాజానికి చేసిన సేవలను స్మరించారు. పేదల సంక్షేమానికి, బడుగు బలహీన, అణగారిన వర్గాల సంక్షేమానికి కృషి చేసారన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ మహనీయుడు సైతం ఆయనను ఆదర్శనీయంగా తీసుకున్నారు. మహాత్మా జ్యోతిరావు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తోందన్నా, ప్రధానంగా బిసిల అభ్యున్నతికి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు,బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సేవలందిస్తూ వస్తోందన్నారు. మంత్రివర్గంలో బిసిలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చినట్లు తెలిపారు..ఉప ముఖ్యమంత్రి పదవితో కలిపి ఏడుగురికి మంత్రివర్గంలో స్థానం కల్పించామన్నారు.బీసీలకుశాసన సభ స్పీకరు పదవినిచ్చామన్నారు.. బీసీల స్థితిగతుల అధ్యయనం, వారి సమస్యలకు శాశ్వత ప్రతిపాదికన పరిష్కారానికి బీసీ కమీషన్ ఏర్పాటు చేసినట్లు వివరించారు.వివిధ పథకాల ద్వారా గత 55 నెలల్లో మొత్తం సుమారు.2.90కోట్ల మంది బీసీలకు దాదాపు 50వేల కోట్లుపైగా పయోజనం కల్పించినట్లు చెప్పారు.


ప్రతి బీసీ కార్పోరేషన్‌కు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించామన్నారు, వృత్తుల పరంగాను, విద్యా విషయకంగాను, ఆర్థికంగాను వారికి అండగా నిలుస్తోందన్నారు. బిసిలకు కులాల వారిగా కార్పోరేషన్లు ఏర్పాటు చేస్తానన్న ఎన్నికల వాగ్దానాన్ని నిలబెట్టుకున్నట్లు సిఎం జగన్ తెలిపారు. వాగ్దానానికి అనుగుణంగా బిసి కులాలకు ప్రత్యేకంగా సంక్షేమ,ఆర్థిక సంస్థలు(కార్పోరేషన్లు) ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ ≫2

# రాష్ట్రంలో సాగుతున్న సంస్కరణల పాలన
### నెల్లిమర్లలో సామాజిక సాధికార బస్సుయాత్ర సభలో మంత్రి ధర్మాన
### పేద, బలహీనవర్గాల సంక్షేమానికి పలుచర్యలు: డిప్యూటీ సిఎం రాజన్నదొర



మంగళవారం నెల్లిమర్లలో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్రలో మాట్లాడుతున్న ధర్మాన

**నెల్లిమర్ల ( విజయనగరం జిల్లా) నవంబరు 28 ప్రభాతవార్త :** రాష్ట్రంలో సిఎం జగన్మోహనరెడ్డి సంస్కరణల పాలన అందిస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. వైఎస్సార్సీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా నెల్లిమర్ల నగరపంచాయితీలోని మొయిద జంక్షన్ వద్ద ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి ధర్మాన మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వం, ఏ ముఖ్యమంత్రికి రాని ఆలోచనలతో ముందుకు వెళ్తూ సిఎం జగన్మోహనరెడ్డి అణగారిన వర్గాలకు, పేద, బడుగు బలహీన వర్గాలకు మంచి జరిగే విధంగా సంస్కరణలు తీసుకువచ్చారని ఆయన వివరించారు.జగన్ పాలన గొప్పదని అన్నారు. పాలనను సచివాలయ వ్యవస్థ, వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిటకు తీసుకువెళ్లారని అన్నారు. గత పాలనలో లంచాలతో బెంబేలెత్తిపోయిన జనం నేడు ఎలాంటి లంచాల వ్యవస్థ లేకుండానే నేరుగా పథకాలు, ఆర్థిక సదుపాయాలు అందుకుంటున్నారని అన్నారు. సిఎం జగన్ అధికారానికి ముందే పూర్తి ఆలోచనలతో వచ్చారని, వాటిని ముఖ్యమంత్రి హోదాలో అమలుచేస్తున్నారని అన్నారు. విద్యా, వైద్య రంగాల్లోచేసిన అభివృద్ధి విశేషంగా చెప్పుకోవచ్చని ≫2



నెల్లిమర్ల సభకు హాజరైన జనసందోహం



మంగళవారం టన్నెల్ నుండి బయటకు వచ్చిన కార్మికుడిని పూలమాలతో స్వాగతిస్తున్న సిఎం పుష్కర్‌సింగ్

## ఎట్టకేలకు బాహ్య ప్రపంచంలోకి
# 41 మంది 'టన్నెల్' కూలీలు
### ఫలించిన ర్యాట్‌హోల్ మైనింగ్ టెక్నిక్
### 41 అంబులెన్స్‌ల్లో ఆసుపత్రులకు తరలింపు
### టన్నెల్ వద్ద పూలమాలలతో స్వాగతించిన సిఎం పుష్కర్‌సింగ్

**న్యూఢిల్లీ, నవంబరు 28:** ఉత్తరాఖండ్‌లోని సిల్క్యారా వద్ద ఉన్న సొరంగంలో చిక్కుకుని పోయిన 41 మందిని ఎట్టకేలకు సురక్షితంగా బయటకు తీసుకురాగలిగారు. ఇందుకు సాహసోపేతంగా కృషిచేసిన ఎన్‌డిఆర్‌ఎఫ్, ర్యాట్‌హోల్ డ్రిల్లింగ్ సిబ్బందిని ముఖ్యమంత్రి పుష్కరసింగ్ ధామి అభినందించారు. మంగళవారం రాత్రి తొమ్మిది గంటలు దాటిన తర్వాత మొత్తం 41 మంది సొరంగంలోని కార్మికులను బయటకు తీసినట్లు అధికారులు ప్రకటించారు. మొత్తం 60 మీటర్ల రాక్ ప్రాంతాన్ని ఎంతో ధైర్యంతో ర్యాట్‌హోల్ మైనింగ్ టెక్నిక్‌తో తవ్వి వారందరిని ఒక పెద్ద పైపులైన్‌ద్వారా బయటకు తీసుకురాగలిగారు. ప్రతి కార్మికుడు అనేక వాతావరణ పరిస్థితులను ఎదుర్కొన్నారు. సుమారు 14 డిగ్రీల సెల్సియస్ మాత్రమే ఉన్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ప్రత్యేకంగా రూపొందించిన స్ట్రెచర్లపై కార్మికులను బయటకు తీసుకువచ్చారు. రెండు మీటర్ల వెడల్పు ఉన్న పైపులైన్‌ను రంధ్రాల్లోకి చొప్పించి కొండప్రాంతాని తవ్వారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది ముందు పైపులను లోపలికి పంపించి చిక్కుకుపోయిన కార్మికుల పరిస్థితిని అంచనా వేసారు. తదనంతరం క్షణం ఆలశ్యం చేయకుండా రక్షణ కార్యకలాపాలు ప్రారంభించారు. 60 మీటర్ల లోతున ఉన్న సొరంగం ప్రాంతం నుంచి కొండగరాయి, శిథిలాలనువేరుచేస్తూ కార్మి ≫2

# ఇద్దరు ఐఎఎస్‌లకు జైలు, జరిమానా

**విజయవాడ,నవంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వం కీలక శాఖలో ఐఎఎస్ అధికారులుగా ఉన్న ఇద్దరికి హైకోర్టు నెల రోజుల పాటు జైలు శిక్షను విధించింది. అంతే కాకుండా రూ.1000 జరిమానా విధించింది.ఈ ఇద్దరు అధికారులు హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను ఒక కేసు విషయంలో విస్మరించారని న్యాయస్థానం ఆరోపణ,దీనిపై పూర్వాపరాలను విచారించిన హైకోర్టు ఐఎఎస్ అధికారులు శ్యామలరావు, పోలా భాస్కర్‌లు ఉద్దేశపూర్వకంగా హైకోర్టు ఆదేశాలను పాటించలేదని భావించింది. వారిద్దరు కోర్టు దిక్కారణకు పాల్పడినట్లు స్పష్టమైన ఆధారాలున్నందున వారికి శిక్షను ఖరారు చేసింది. కోర్టు దిక్కారణ పరిధిలో అధికారులు ఇద్దరు నేరస్తులుగా హైకోర్టు భావించింది.వారిద్దరికి నెల రోజుల జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధించింది.

వారు వచ్చే నెల 8వ తేదిలోపుగా రిజిస్ట్రార్ జ్యూడిషియల్ వద్ద లొంగిపోవాలని హైకోర్టు ఆదేశించింది. లభించిన సమాచారాన్ని అనుసరించి ఐఎఎస్ అధికారులు శ్యామలరావు, పోలా భాస్కర్‌లు హైకోర్టును తమ శిక్షణ విషయంలో పునఃసమీక్షను జరిపాలని అభ్యర్థించినట్లు సమాచారం.తమ న్యాయవాదుల ద్వారా హైకోర్టులో అభ్యర్ధన పత్రాలు సమర్పించినట్లు సమాచారం.



మంగళవారం న్యూఢిల్లీలో న్యాయసహాయ సదస్సుకు హాజరైన రాష్ట్రపతి ముర్ము, సిజెఐ చంద్రచూడ్

# సంస్కరణల పాలన

అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో ఏం అభివృద్ధి సాధించిందని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు 14 ఏళ్ల పాటు సిఎంగా పనిచేసి ఎలాంటి అభివృద్ధిని సాధించలేకపోయారని అన్నారు. జన్మభూమి కమిటీలు పెట్టి జేబులు నింపేసున్నారని అన్నారు. 1,208 కోట్ల రూపాయిలతో భూములను కొనుగోలు చేసి, 32 లక్షల కుటుంబాలకు పట్టాలు పంపిణీ చేసి ఊర్లకు ఊర్లే నిర్మించిన ఘనత జగన్మోహనరెడ్డిది అని అన్నారు.2 లక్షల 40 వేల కోట్ల రూపాయిలను సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు జమ చేయడం జరిగిందని ఆయన వివరించారు. రాష్ట్రంలో ఎలాంటి హక్కులేని పేదలకు సుమారు 37 లక్షల ఎకరాలపై హక్కు పత్రాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. గత 76 సంవత్సరాలుగా ఎవరూ చేయని భూ సమగ్ర సర్వేకు జగన్మోహనరెడ్డి శ్రీకారం చుట్టడం గొప్ప విషయమని అన్నారు. దీని ద్వారా ఎన్నో దశాబ్దాల సమస్యలకు పరిష్కారం లభిస్తున్నదని అన్నారు. సర్వే ప్రయోజనాలను రైతులను అడిగితే తెలుస్తుందని ధర్మాన అన్నారు. పేదలకు మంచి విద్య నందించే కార్యక్రమాన్ని జగన్మోహనరెడ్డి చేపట్టారని అన్నారు. చంద్రబాబునాయుడు చేసిన తప్పిదం వల్ల మన రాష్ట్ర రాజధాని ఏదో తెలియని పరిస్థితి నెలకొందని అన్నారు. పదేళ్ల పాటు అప్పటి రాజధాని హైదరాబాద్‌లో ఉంటూ కొత్త రాజధాని నిర్మాణం చేసుకోవచ్చని విభజన సమయంలో కమిటి చేసిన సూచనలను చంద్రబాబు నిర్లక్ష్యం చేశారని అన్నారు. అన్ని రంగాలుగా అభివృద్ధి చెందిన విశాఖను జగన్ పాలనా రాజధానిగా ప్రకటిస్తే తెలుగుదేశం పార్టీ నాయకులు విమర్శలు చేయడం దారుణమని అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి విశాఖ పాలనా రాజధాని ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. విశాఖ రాజధానిని ఎవరు వ్యతిరేకించినా వారికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెబుతారని అన్నారు. రోడ్లు గుంతలు పడినంత మాత్రాన పరిపాలన బాగోలేదని విమర్శించడం సమంజసం కాదని అన్నారు. ఇప్పటికే ఎన్నో సమస్యలు పరిష్కారం చేశామని, మరెంతో అభివృద్ధి సాధించామని అన్నారు. మిగిలిన సమయంలో మరి కొన్ని సమస్యలను పరిష్కారం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ పాలనకు, తాజా వైఎస్సార్సీ పాలనకు తేడాను ప్రజలు తెలుసుకోవాలని అన్నారు.సిఎం జగన్మోహనరెడ్డి వల్లనే అన్ని సామాజిక వర్గాలకు మంత్రి పదవులు వచ్చాయని ఆయన వివరించారు. గతంలో ఏ ప్రభుత్వం ఇలా రాజకీయ రాజ్యాంగ బద్ద పదవులు ఇచ్చిన దాఖలాలు లేవని ఆయన పేర్కొన్నారు. సామాజిక న్యాయం జగన్మోహనరెడ్డి వల్లనే సాధ్యమని అన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు అన్ని రకాలుగా ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు. రైతులను, డ్వాక్రా మహిళలను మాఫీ పేరుతో మోసం చేశారని అన్నారు. బాబు వస్తే జాబు వస్తుందని చెప్పి అవకాశం ఉన్న మేరకు ఆయన కుటుంబీకులకే పదవులు ఇచ్చుకున్నాడని అన్నారు.రాష్ట్ర ఐటి మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం పరితపించే నాయకుడు జగన్మోహనరెడ్డి ఒక్కరేనని అన్నారు.విజయనగరం జిల్లా భోగాపురంలో 5 వేల కోట్ల రూపాయిలతో నిర్మిస్తున్న విమానాశ్రయం వల్ల ప్రపంచ పటంలో భోగాపురానికి గుర్తింపు వచ్చిందని అన్నారు.

# ఇక భారీగా విద్యుదుత్పాదన

చేస్తున్నారు. ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ ఇవాళ ప్రారంభించిన సబ్‌స్టేషన్లను స్థానికులకే అంకితం ఇస్తున్నామన్నారు. రైతులకు తొమ్మిదిగంటల పాటు పగటి పూట విద్యుత్తు అందిస్తున్నారు.ఇది అధికారంలోకి రాగానే తీసుకున్న నిర్ణయం అన్నారు. దేవుడి దయ,ప్రజలందరి చల్లని దీవెనలతో ఈ రోజు మంచి కార్యక్రమం చేస్తున్నా మన్నారు.14 జిల్లాల్లో విద్యుత్తు పంపిణీ వ్యవస్థ తాము తీసుకున్న నిర్ణయం వలన బలోపేతమవుతుందన్నారు.28 సబ్‌స్టేషన్‌ల్లో కొన్నింటిని ప్రారంభించామన్నారు.కొన్నింటికి శంకుస్థాపన చేసామన్నారు.రికార్డు స్థాయిలో పనులు ప్రారంభించిన సబ్‌స్టేషన్లు పూర్తి అవుతాయన్నారు.గోదావరి ముంపు ప్రాంతాల్లో చింతూరు,వీఆర్‌పురం,ఎటపాక తదితర ప్రాంతాల్లో ఇటీవల తిరిగినప్పుడు సబ్‌స్టేషన్లు లేకపోవడం వల్ల ఇబ్బందులు వస్తున్నాయన్నారు.ఆ సమస్యను పరిష్కరిస్తూ అక్కడ సబ్‌స్టేషన్లు ఇవాళ ప్రారంభించానన్నారు. వాటినూ తాను ప్రజలకు అంకితమిచ్చానన్నారు.దాదాపు రూ.3099 కోట్లతో సబ్‌స్టేషన్లకోసం ఖర్చు చేస్తున్నామన్నారు. ఇప్పటికే కొన్నింటిని ప్రారంభించామన్నారు. రూ.3400 కోట్లతో 800 మెగావాట్లు సోలార్ పవర్ ప్రాజెక్టు నిర్మాణ ప్రారంభపనులు చేపడుతున్నామన్నారు. విద్యుత్తు రంగంలో తాజా పెట్టుబడుల వలన అదనపు ఉద్యోగాలు వస్తాయన్నారు.20 విద్యుత సబ్‌స్టేషన్‌ల్లో 200మందికి ఉద్యోగవకాశాలు వస్తున్నాయన్నారు. 85- మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్రాజెక్టు వల్ల 1700మందికి ఉద్యోగాలు వస్తున్నాయి. హెచ్‌పిసిఎల్‌తో రూ.10వేల కోట్ల పెట్టుబడికి ఒప్పందం పెడుతున్నామన్నారు. సోలార్,విండ్.పీఎస్పీ, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులను వీరు పెడుతున్నారన్నారు. దాదాపుగా 1500 మందికి ఉద్యోగావకాశాలు అందుబాటులోకి వస్తాయన్నారు. కాలుష్యరహిత విద్యుత్తు రాష్ట్రానికి మేలు చేస్తోందన్నారు. పలు విద్యుత్తు ప్రాజెక్టులను ఈ రోజు ఇక్కడి నుంచి ప్రారంభిస్తూ ఈ రంగంలో మరింత అభివృద్ది సాధించే దిశలో అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా,వర్చువల్‌గా పాల్గొంటున్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు అన్నారు. వీటన్నింటి కోసం దాదాపుగా రూ.6500కోట్లు పెట్టుబడి అవుతుందన్నారు.మరో వైపున అవేరా స్కూటర్లు తయారీ సంస్థకు శ్రీకారం చుడుతున్నామన్నారు.ఇప్పటికే ఇందులో 100కి ఉపాధి ఉంటే,మరో 100కి ఉపాధి లభిస్తుందన్నారు. రాష్ట్రంలో ట్రాన్‌మిషన్ కెపాసిటిని పెంచుతూ నాణ్యమైన రైతుకు విద్యుత్తును అందిస్తున్నామన్నారు. ఇది మరింతగా పెంచాలన్నదే తమ ప్రభుత్వ కీలక లక్ష్యమన్నారు.విద్యుత్తు రంగంలో మనం అనుహ్యమైన మార్పులు తీసుకుని వస్తున్నామన్నారు.ఈ రంగంలో మనం తీసుకుని వస్తున్న మార్పులు సామాన్యులనుంచి అందరికి ఉపయోగమన్నారు. రైతులకు ఎటువంటి విద్యుత్తు ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఇంధన రంగంలో మనం ఆహ్వానించిన మేరకు పెట్టుబడులు వస్తున్నాయి.ఇవి రాబోయే రోజుల్లో మరింత విస్తృతమవుతాయన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ. పారిశ్రామిక, డోమెస్టిక్ రంగాల్లో విద్యుత్తు సమస్యలు ఉండకూడదన్నదే తమ లక్ష్యమన్నారు. డిస్కమ్‌ల పరిధిలో ఎప్పటికప్పుడు రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా విద్యుత్తును అందుబాటులో ఉంచే ప్రయత్నం జరుగుతుందన్నారు. గ్రామీణ స్థాయిలో భవిష్యత్తులో అన్ని ప్రాంతా లకు అందుబాటులో ఉండే విధంగా సబ్‌స్టేషన్లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.శివారు ప్రాంతాలకు సైతం విద్యుత్తును నిరాటకంగా సరఫరా అయ్యేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.

వీటిని మరింత పటిష్టం చేస్తామన్నారు.ఇంధనశాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యుత్తు రంగంలో ప్రభుత్వం అనేక సంస్కరణలను తీసుకుని వచ్చిందన్నారు. సిఎం జగన్ ఇచ్చిన మాటను అనుసరించి వ్యవసాయం, ఆక్వా, పశుసంవర్ధకం, ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఇతరులు 39.64 లక్షల మంది లబ్దిదారులకు ఈ అక్టోబరు నెలాఖరు నాటికి రూ.46,581 కోట్లు రాయితీ ఇచ్చామన్నారు.పెట్టుబడుల సదస్సులో జరిగిన ఒప్పందాలను అనుసరించి రూ.52,015 పెట్టుబడులు గ్రౌండ్ అయ్యాయన్నారు. అంతేకాకుండా ఈ రంగంలో 12,686 మందికి ఉద్యోగవకాశాలు కల్పించామన్నారు.

ఉచిత విద్యుత్తు కోసం రూ.1700కోట్లు ఖర్చు పెట్టామన్నారు. పూర్తి స్థాయిలో ఫీడర్లు ఏర్పాటు చేసామన్నారు. ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్,ఎండి ఎపి జెన్కో,జెఎండీ ఎపి ట్రాన్స్‌కో కేవీఎన్ చక్రధర్‌బాబు, జెఎండి విజిలెన్స్ సెక్యూరిటీ బి.మల్లారెడ్డి ఆయా డిస్కంల సిఎండిలు పృధ్వితేజ్, జె.పద్మజనార్థనరెడ్డి, కె.,సంతోషరావు, సోలార్ పవర్ కార్పోరేషన్ ఇంచార్జి ఎండీ/సిఇఒ కమలాకర్ బాబు, ఎపి ట్రాన్స్‌కో గ్రిడ్ డైరెక్టర్ ఏవీకే భాస్కర్, డైరెక్టర్ ఫైనాన్స్ టీ.వీరభద్రరెడ్డి, ట్రాన్స్‌కో విజిలెన్స్ జెఎండీ మల్లారెడ్డి, ఆయానా, స్ప్రింగ్ అగ్నిత్రా, సోలార్ ఎనర్జీ, ఎపి సిక్స్ ప్రైవేటు లిమిటెడ్, అవేరా ఏఐ మెబిలిటీ ప్రైవేట్ లిమిటెడ్ ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



మంగళవారం హైదరాబాద్‌లో జిహెచ్‌ఎంసి కార్మికులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

# డిసెంబర్ 8కి వాయిదా

నాయుడుకు ఎపి హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. మధ్యంతర బెయిల్‌ను అనుసరించి ఆయన ఈ నెల 28న రాజమండ్రి సెంట్రల్ జైలుకు వెళ్ళాల్సిన అవసరంలేదని హైకోర్టు స్పష్టం చేసింది. మధ్యంతర బెయిల్ మంజూరు సమయంలో విధించిన షరతులు ఈ నెల 28 వరకే వర్తిసా_యని స్పష్టం చేసింది.29వ తేది నుంచి రాజకీయ ర్యాలీలు,సభల్లో చంద్రబాబు పాల్గొనవచ్చని న్యాయమూర్తి తెలిపారు. అయితే ఈ నెల 30న ఎసిబి కోర్టు ముందు చంద్రబాబు హజరు కావాలని చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేసిన న్యాయ మూర్తి జస్టిస్ మల్లిఖార్జునరావు ఆదేశించారు. చికిత్సకు సంబంధించిన నివేదికను ఎసిబి కోర్టులో అందించాలని ఆదేశాలు జారిచేసారు.స్కిల్ డెవలప్ మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఏపీ హైకోర్టు ఈనెల 20వ తేదిన ఇచ్చిన సాధారణ బెయిల్‌ను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భారత అత్యున్నత న్యాయ స్దానంలో పిటిషన్ దాఖలు చేసింది.

ఈ పిటిషన్‌పై ఈ నెల 28వతేది మంగళ వారం సుప్రీంకోర్టు విచారణ నిర్వహించే అవకాశాలున్నాయి. జస్టిస్ బేలా ఎం,త్రివేది, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ నేతృత్వంలో 16వ కోర్టులో ఐటం నెంబరు 64కింద ఈ కేసు లిస్టు అయింది.స్కిల్ కేసులో చంద్రబాబు అవినీతికి పాల్పడి,ఆ నిధులను తెలుగుదేశం పార్టీ ఖాతాలకు మళ్లించారనేందుకు సిఐడి ఎలాంటి ఆధారాలు సమర్పించలేదంటూ చంద్రబాబు తరపు న్యాయవాదులు ఎపి హైకోర్టులో వాదించారు. సిఐడి న్యాయవాదులు తమ వాదనను విన్పించారు.అయితే ఆరోగ్యకారణాలు, చంద్రబాబు తరపు న్యాయవాదుల వాదనలను పరిగణనలోకి తీసుకుని ఎపిహైకోర్టు చంద్రబాబుకు సాధారణ బెయిల్ ఇచ్చింది.అయితే సందర్భంలో హైకోర్టు న్యాయమూర్తి మిని ట్రయల్ నిర్వహించదంతో పాటు, వాస్తవాలను పరిగణనలోకి తీసుకోవడంలో పొరబడిందని,అందువలన చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని కోరుతూ ఎపి సిఐడి సుప్రీం కోర్టును ఈ నెల 21 ఆశ్రయించింది, మెరిట్స్‌పై అభిప్రాయం వ్యక్తం చేయడం ద్వారా హైకోర్టు తన పరిధిని ఉల్లంఘించిందని, చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని సిఐడి భారత అత్యున్నత న్యాయస్థానాన్ని అభ్యర్ధించింది.ఈ నేపథ్యంలో మంగళవారం చంద్రబాబు బెయిల్ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ బేలా ఎం,త్రివేది, జస్టిస్ సతీష్‌చంద్ర శర్మ నేతృత్వంలోని ధర్మాసనం చంద్రబాబు హైకోర్టు ఇచ్చిన బెయిల్ రద్దు అంశాన్ని వచ్చే నెల 8న వరకు స్కిల్‌స్కామ్ కేసులో ఆయన ఎటువంటి వ్యాఖ్యలు చేయకూడదని ఆదేశించింది. అయితే ర్యాలీలు,రాజకీయ కార్యకలాపాల్ల పాల్గొనవచ్చునని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

# పథకాలు

చేయడంతో పాటు,ఆయా కార్పోరేషన్లు నామినేటేడ్ చైర్మనులను ఏర్పాటు చేసామన్నారు. ఇందులో మహిళలకు చైర్మన్ పదవుల్లోను,డైరెక్టరు పదవుల్లోను 50శాతానికిపైగా అవకాశం కల్పించామన్నారు.139 బీసీకులాలకు న్యాయం చేసే దిశలో 56 బిసి కులాలకు కార్పోరేషన్లు ఏర్పాటు చేసామన్నారు. బిసి, ఉపకులాలకు ప్రాతినిధ్యం వహించేవిధంగా 56 బిసికార్పోరేషన్లు పనిచేస్తాయని సీఎం జగన్ స్పష్టం చేసారు.ప్రభుత్వం ఇస్తున్న సామాజిక భద్రతా పించన్లకు మాజీ జడ్పీటిసి, మాజీ ఎంపిటీసి, మాజీ సర్పంచ్‌లను కూడా అర్హులుగా నిర్ధారిస్తూ తక్షణం ఆదేశాలు జారీ చేయాలని ఆదేశాలు జారీ చేసామన్నారు.

**SINGAM KUIL GREEN TUESDAY**
DrawDate on:28/11/23

DAY - SINGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 551478
2nd Prize Rs.7000/- 37505
3rd Prize Rs.3500/-
01512 03914 27407 35487 36881
61600 61799 85125 91249 96254
4th Prize Rs.200/-
1180 2308 3173 5642 7124 7421 8630
8850 9174 9352
5th Prize Rs.100/-
0055 1575 2040 2321 2882 4208 5230
6271 8460 8468
6th Prize Rs.50/-
0103 1693 3802 5113 5974 7339 8863
0455 2064 3815 5218 6096 7348 8944
0586 2145 3833 5253 6135 7499 9082
0677 2224 3908 5321 6218 7502 9369
0734 2231 3963 5332 6366 7865 9384
0781 2409 4045 5333 6379 7875 9494
0799 2466 4141 5374 6437 8063 9507
0992 2487 4256 5514 6546 8095 9512
1030 2554 4264 5533 6818 8198 9788
1152 2641 4608 5541 6859 8251 9962
1300 2917 4616 5590 6970 8305
1304 2965 4679 5839 7018 8360
1399 3223 4760 5928 7102 8443
1441 3332 4823 5935 7169 8521
1449 3481 4877 5969 7329 8837

DAY - KUIL SERIES Dr No:215
1st Prize Rs.100000/- 723659
2nd Prize Rs.7000/- 95303
3rd Prize Rs.3500/-
02643 13484 28652 66029 67002
73270 74345 75063 75821 78718
4th Prize Rs.200/-
1583 3586 4169 5459 6839 7146 7814
8014 8087 8151
5th Prize Rs.100/-
0883 1628 2369 2877 3263 5272 6113
7489 8256 8291
6th Prize Rs.50/-
0062 1389 2970 4415 5753 7559 9160
0151 1484 2977 4435 5841 7591 9267
0163 1760 3061 4468 5912 7663 9454
0166 1870 3180 4480 6096 7672 9527
0230 1926 3221 4566 6153 7736 9608
0466 2081 3356 4594 6212 7747 9657
0597 2118 3379 4688 6220 7930 9668
0669 2212 3469 4750 6684 8234 9672
0730 2216 3572 4838 6857 8293 9709
0787 2442 3673 4984 7062 8442 9883
0819 2504 3889 5218 7164 8507
0918 2526 3972 5288 7316 8544
0929 2575 4296 5536 7318 8869
1104 2718 4297 5581 7535 9023
1118 2943 4351 5725 7551 9158

**ROSA DEAR SUPER TUESDAY**
DrawDate on:28/11/23

DAY - ROSA SERIES Dr No:215
1st Prize Rs.100000/- 898824
2nd Prize Rs.7000/- 30447
3rd Prize Rs.3500/-
01952 31022 35791 45674 50427
56006 56731 74724 97657 98664
4th Prize Rs.200/-
0673 1008 2408 4543 6297 7151 7596
7854 9351 9448
5th Prize Rs.100/-
1125 1154 1788 3250 4693 5266 6320
6554 7583 9672
6th Prize Rs.50/-
0090 1728 2920 4290 5921 7554 8943
0137 1891 2926 4438 6059 7571 9099
0144 1973 3034 4758 6092 7761 9475
0284 1987 3073 4864 6247 7777 9536
0715 2109 3166 5188 6258 7815 9557
0734 2335 3174 5267 6278 7827 9605
0763 2390 3296 5515 6321 7987 9654
0818 2399 3340 5533 6460 8070 9835
1131 2427 3397 5565 6685 8113 9986
1175 2481 3444 5576 6840 8238 9996
1351 2615 3774 5618 6868 8325
1390 2772 3800 5738 7240 8437
1442 2840 3999 5755 7324 8576
1574 2859 4007 5855 7402 8757
1642 2873 4117 5864 7509 8760

DAY - DEAR SERIES Dr No:215
1st Prize Rs.100000/- 237980
2nd Prize Rs.7000/- 38159
3rd Prize Rs.3500/-
12635 19208 37153 39725 61944
67179 71442 72937 75579 94230
4th Prize Rs.200/-
0170 0412 1308 1450 3663 5843 6964
8914 9469 9960
5th Prize Rs.100/-
3214 4825 5317 6829 6904 7390 7872
8988 9491 9565
6th Prize Rs.50/-
0084 1739 3534 4353 5723 7595 9108
0115 1788 3543 4370 5825 7655 9217
0229 1893 3578 4500 6062 7703 9315
0275 1919 3674 4609 6133 7760 9410
0313 2208 3721 4615 6179 7817 9511
0427 2263 3724 4652 6181 7848 9580
0448 2302 3761 4731 6235 7858 9645
0584 2415 3778 4733 6266 7925 9755
0715 2698 3818 4765 6549 7938 9798
0841 2715 3930 4815 6616 8083 9914
1280 2836 3948 5001 6751 8165
1306 2863 3960 5325 7279 8279
1346 3212 4027 5351 7395 8360
1405 3341 4065 5416 7482 8659
1489 3346 4348 5619 7526 8697

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
DrawDate on:28/11/23

DAY - THANGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 488126
2nd Prize Rs.7000/- 58476
3rd Prize Rs.3500/-
15790 43384 55026 56124 64404
76011 82669 93614 94417 95011
4th Prize Rs.200/-
1059 3293 3522 3776 6515 6658 6704
7141 8038 9414
5th Prize Rs.100/-
1742 2430 2467 3138 5165 5260 6856
7336 8687 9517
6th Prize Rs.50/-
0173 1510 2928 4570 5991 7121 9156
0309 1261 2976 4642 6025 7283 9175
0366 1755 3072 4907 6036 7288 9244
0582 1766 3108 4968 6138 7334 9415
0924 1899 3157 5174 6167 7412 9474
0944 2005 3265 5181 6296 7421 9479
0956 2229 3399 5304 6388 7985 9535
0963 2355 3495 5322 6409 8019 9750
1102 2396 3502 5331 6471 8182 9948
1131 2519 3539 5354 6503 8244 9978
1245 2580 3632 5811 6673 8278
1258 2607 3643 5839 6697 8588
1324 2743 3814 5843 6720 8807
1459 2854 4259 5951 6806 8853
1466 2915 4365 5952 6966 9017

DAY - VAIRAM SERIES Dr No:74
1st Prize Rs.50000/- 371312
2nd Prize Rs.7000/- 12848
3rd Prize Rs.3500/-
17299 24896 30684 53319 60190
69046 77147 79761 91296 98997
4th Prize Rs.200/-
2136 3488 3740 4771 5970 6498 8128
8512 9586 9783
5th Prize Rs.100/-
1160 2139 2223 3869 4531 5948 6612
9246 9306 9359
6th Prize Rs.50/-
0085 2023 3443 4338 5752 6825 8920
0166 2113 3451 4379 5788 6876 9065
0225 2143 3462 4398 5863 6959 9107
0331 2183 3505 4642 5927 7079 9150
0449 2313 3514 4765 5956 7243 9169
0507 2338 3516 4826 6026 7344 9256
0508 2433 3663 4889 6033 7549 9341
0552 2528 3752 5069 6149 7680 9372
0609 2535 3790 5181 6292 7813 9444
0691 2728 3936 5208 6399 7843 9992
1697 2744 3955 5246 6512 8123
1708 3058 3957 5396 6555 8221
1724 3252 4112 5440 6556 8384
1820 3302 4174 5508 6570 8394
1917 3351 4312 5559 6734 8662

**NALLANERAM MANI CHANCE TUESDAY**
DrawDate on:28/11/23

DAY - NALLANERAM SERIES Dr No:215
1st Prize Rs.50000/- 413249
2nd Prize Rs.7000/- 43570
3rd Prize Rs.3500/-
04919 09472 15260 16673 20505
31501 39217 43092 52281 72609
4th Prize Rs.200/-
0028 1770 4196 4248 4796 5342 6397
6826 7958 9294
5th Prize Rs.100/-
1078 1091 1769 2233 2871 2879 3681
4608 8374 9492
6th Prize Rs.50/-
0106 2058 3766 5220 6458 7926 8543
0444 2078 3916 5329 6589 7959 8845
0450 2082 3988 5507 6768 7989 8914
0619 2104 4088 5563 6804 8121 9034
0770 2203 4135 5769 7052 8131 9109
1044 2318 4175 5791 7135 8153 9291
1048 2646 4376 5810 7190 8158 9423
1200 2863 4447 5907 7235 8242 9455
1263 2916 4554 5922 7371 8253 9502
1337 3010 4555 6066 7404 8339 9696
1429 3315 4780 6077 7461 8344
1476 3350 4967 6107 7667 8415
1500 3541 5099 6125 7744 8489
1783 3606 5135 6208 7837 8492
1851 3686 5167 6394 7876 8493

DAY - MANI SERIES Dr No:74
1st Prize Rs.50000/- 625161
2nd Prize Rs.7000/- 12841
3rd Prize Rs.3500/-
14433 15531 16790 38760 61610
63842 66443 69332 85178 85930
4th Prize Rs.200/-
0757 2521 3003 4651 5367 5452 5625
6343 7311 9388
5th Prize Rs.100/-
0410 1300 1591 2069 3152 3903 5354
5502 6623 9142
6th Prize Rs.50/-
0024 1552 3305 4753 5802 6810 8262
0081 1635 3326 4776 5805 6959 8290
0164 1661 3478 4795 5985 7139 8372
0276 1667 3471 5053 6020 7159 8481
0353 1669 3525 5086 6081 7245 8610
0395 1746 3884 5152 6127 7531 8700
0416 1799 3896 5207 6136 7539 9164
0599 1938 4074 5215 6137 7545 9420
0601 2030 4193 5232 6293 7727 9492
0817 2192 4259 5393 6303 7799 9694
0974 2204 4368 5441 6344 7803
1150 2364 4377 5529 6640 7816
1313 2473 4398 5546 6749 8080
1338 2504 4399 5563 6753 8107
1525 2585 4653 5742 6773 8132

**KUMARAN VISHNU MOON TUESDAY**
DrawDate on:28/11/23

DAY - KUMARAN SERIES Dr No:215
1st Prize Rs.50000/- 632784
2nd Prize Rs.7000/- 22890
3rd Prize Rs.3500/-
09728 23387 28594 29325 29526
31421 50282 55388 82865 94230
4th Prize Rs.200/-
0957 0961 1283 5559 6571 7069 7573
7899 9235 9590
5th Prize Rs.100/-
0454 2552 3308 4100 4848 6709 7234
7647 8126 8851
6th Prize Rs.50/-
0195 1646 2810 3948 6105 6955 8730
0222 1651 2902 4476 6120 6957 8869
0237 1719 3108 4887 6137 7011 8916
0298 1857 3115 4914 6174 7084 8963
0732 1858 3220 4927 6394 7140 9286
0799 1882 3293 4980 6467 7221 9463
0825 1948 3353 5165 6490 7236 9606
1137 1982 3392 5484 6501 7596 9927
1191 2211 3590 5549 6569 7715 9959
1197 2220 3766 5553 6601 7793 9988
1484 2377 3819 5628 6621 7836
1507 2527 3865 5720 6628 8007
1553 2600 3897 5745 6640 8073
1575 2706 3898 5792 6719 8557
1600 2730 3903 5873 6794 8714

DAY - VISHNU SERIES Dr No:215
1st Prize Rs.50000/- 138451
2nd Prize Rs.7000/- 63542
3rd Prize Rs.3500/-
19867 27572 40207 49445 51075
55444 57086 74060 81717 95117
4th Prize Rs.200/-
0820 0966 2103 3426 3749 5629 8532
8540 8635 8705
5th Prize Rs.100/-
1803 2304 2617 3206 3567 4291 5386
6790 6856 9447
6th Prize Rs.50/-
0107 2117 3220 4586 5579 6848 8843
0139 2240 3486 4654 5667 6888 9123
0190 2286 3536 4877 5682 7459 9133
0295 2308 3546 4897 5685 7558 9159
0364 2336 3700 4917 5709 7655 9502
0388 2681 3716 5027 5792 7870 9515
0553 2687 3756 5059 5983 7995 9559
0570 2709 3948 5078 6106 8212 9612
0737 2834 4235 5114 6131 8258 9956
0999 2841 4312 5175 6156 8519 9962
1129 2875 4408 5223 6166 8602
1311 2980 4429 5292 6495 8704
1441 3056 4459 5296 6690 8774
1911 3104 4493 5395 6758 8800
2025 3172 4563 5523 6805 8829

**SWARNALAXMI LION CORAL TUESDAY**
DrawDate on:28/11/23

SWARNALAXMI SERIES Dr No:215
1st Prize Rs.50000/- 948410
2nd Prize Rs.7000/- 61875
3rd Prize Rs.3500/-
15457 26642 37221 37927 48842
59528 61249 72755 83638 94711
4th Prize Rs.200/-
0194 0526 2531 3053 3469 4427 4849
6411 8733 9945
5th Prize Rs.100/-
1099 1154 3022 3330 4210 4823 5165
8523 8728 9546
6th Prize Rs.50/-
0024 1721 3113 4165 6193 7161 8416
0151 1724 3133 4306 6215 7277 8639
0202 1861 3270 4351 6278 7326 8982
0206 2027 3338 4482 6372 7371 9137
0208 2139 3581 4586 6419 7599 9409
0428 2182 3590 4592 6537 7731 9434
0450 2221 3750 4773 6554 7732 9435
0552 2249 3930 4797 6647 7741 9517
0715 2264 3940 5242 6654 7813 9829
0733 2353 3959 5291 6714 7814 9844
0770 2636 3964 5296 6737 7886
0897 2712 4002 5340 6781 8079
1142 2730 4038 5505 6803 8200
1184 2801 4077 5628 6818 8208
1536 3107 4155 5907 7061 8210

DAY - LION SERIES Dr No:74
1st Prize Rs.50000/- 836743
2nd Prize Rs.7000/- 25676
3rd Prize Rs.3500/-
14101 25187 36640 47171 47922
58591 69596 71279 82326 93520
4th Prize Rs.200/-
2635 2724 2759 3333 4159 6230 7679
9741 9877 9907
5th Prize Rs.100/-
0437 0966 1384 4828 5054 5483 5580
5811 6581 7802
6th Prize Rs.50/-
0349 1995 3915 4833 6132 7842 9164
0474 2269 3998 4834 6195 7945 9263
0765 2316 4120 4922 6232 7967 9388
0767 2332 4143 4954 6249 8084 9427
0890 2395 4147 4967 6361 8122 9575
0971 2488 4245 5065 6445 8250 9695
1082 2536 4273 5319 6558 8322 9827
1123 2786 4308 5324 6616 8360 9864
1126 2857 4310 5367 6665 8469 9929
1330 3090 4326 5423 7110 8650 9951
1559 3221 4333 5521 7117 8681
1710 3323 4479 5689 7158 8704
1739 3843 4668 5715 7247 8890
1798 3898 4750 5725 7261 8909
1962 3909 4752 5866 7503 8951

# గంజాయి కేపిటల్‌గా మార్చిన జగన్

టల్ ఆఫ్ ఇండియాగా ఉండేదని కియా, ఫాక్స్ కాన్ లాంటి కంపెనీలు వచ్చాయన్నారు. జగన్ హయాంలో బూమ్ బూమ్, ప్రెసిడెంట్ మోడల్ వచ్చాయని యువత పవర్ ఏంటో మొదటి సారి ఓటర్లుగా మీరు జగన్‌కి చూపించాలని హితవుపలికారు. దివంగత బాలయోగి అమలాపురం రైల్వే లైన్ కోసం ఎంతో కృషి చేశారని పనులు మధ్యలోనే ఆగిపోయాయని 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రాన్ని ఒప్పించి చంద్రబాబు పనులు ప్రారంభించేలా చేశారన్నారు. జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పనులు నిలిపివేశారన్నారు. 25కి 25 పార్లమెంట్ సీట్లు టిడిపికి ఇవ్వండి అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో అమలాపురం రైల్వేలైన్‌తో పాటు మెరుగైన రోడ్లు వేస్తామని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అని ఎవరైనా అడిగితే చెప్పే పరిస్థితి లేకుండా చేశాడని సిఎం జగన్‌ని దుయ్యబట్టారు. జగన్ ప్రభుత్వం అడ్వకేట్లను కూడా ఇబ్బంది పెడుతుందని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో భూ వివాదాల పరిష్కారం కోర్టులో కాకుండా రాజకీయ నాయకులు ప్రమేయంతో జరిగే వ్యవస్థ తీసుకురావాలని అనుకుంటున్నా రన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజల ఆస్తులపై పెత్తనం చెయ్యాలని జగన్ ఆలోచిస్తున్నాడని టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ తెచ్చిన కొత్త ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తామని ప్రకటించారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రారంభిస్తామని టిడిపి, జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే పాత ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రారంభిస్తామని యువత రాజకీయాల్లోకి రావాలని మహిళలు రాజకీయాల్లోకి రావాలని మార్పు కోసం మీరు ముందుకు రావాలని సూచించారు. టిడిపి, జనసేన అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.20లక్షలు ఉద్యోగాలు కల్పిస్తామని ప్రతీ ఏడాది ఒక పద్దతి ప్రకారం పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రభుత్వ పోస్టులు భర్తీ చేస్తామని ప్రతీ ఏడాది నోటిఫికేషన్ ఇస్తామని ప్రకటించారు. జగన్ పాలన ముగిసేసరికి ఎపి అప్పు రూ.12 లక్షల కోట్లకు చేరుతుం దని జగన్ త్రో ఇంజిన్‌ని ఆపేశాడని ఆరోపించారు. జగన్ వలన రాష్ట్రం పరువు పోయిందని అమర్‌రాజా లాంటి అనేక కంపెనీలను పక్క రాష్ట్రానికి తరిమేశాడని దుమ్మెత్తి పోశారు. రాష్ట్రంపై పోయిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం అంత సులభం కాదని రాష్ట్రం పరువు నెలబెట్టడం ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమని, టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కేజీ నుండి పిజి వరకూ సిలబస్ ప్రక్షాళన చేస్తామని విద్యార్థి స్థాయి నుండే మహిళలు విలువ తెలిపి గౌరవించే విధంగా ప్రత్యేక పాఠాలు ప్రవేశ పెడతామని మహిళల్ని ఇబ్బంది పెట్టే వారిని శిక్షిస్తామన్నారు. జగన్ భర్తీ చేస్తానని అన్న 2.30 లక్షల ఉద్యోగాలు ఎక్కడ అని నిలదీశారు. జగన్‌వలన ఎపిలో ప్రతీ వీధిలో గంజాయి దొరుకుతుందన్నారు. స్కూల్ దగ్గర నుండి మెడికల్ కాలేజ్ వరకూ అందర్ని గంజాయికి బానిసలుగా చేస్తున్నారని అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు.

# 41 మంది ‘టన్నెల్’ కూలీలు

కులను మొత్తంగా బయటకు తీసుకురాగలిగారు. మొత్తం అందరినీ అంబులెన్స్‌ల్లో సమీప ఆసుపత్రులకు తరలించారు. అంతేకాకుండా అత్యవసర సమయంలో వైద్యసేవలకోసమని ఆర్మీకి చెందిన చినూక్ హెలికాప్టర్‌ను కూడా తీసుకువచ్చారు. అంతేకాకుండా మొత్తం 41 మంది కార్మికులకోసం 41 అంబులెన్స్‌లు కూడా సిద్ధంచేసారు. అలాగే అత్యవసర వైద్య సేవలు అందుకునేందుకు వీలుగా ఈ 41 అంబులెన్స్‌లకు దారి ఇచ్చేందుకు గ్రీన్‌కారిడార్‌ను ఏర్పాటుచేసారు. ఈ వైద్య సాయం కేంద్రం 30 కిలోమీటర్ల దూరంలోని చిన్యాలిసార్‌వద్ద ఏర్పాటుచేసారు. ఉత్తరకాశి టన్నెల్ ఆపరేషన్‌లోభాగంగా 4.5 కిలోమీటర్ల నిర్మాణంలో ఉన్న సొరంగంలో ఈకార్మికులు చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. ప్రతిష్టాత్మకమైన చార్‌ధామ్ ప్రాజెక్టులో భాగంగా ఈ టన్నెల్ నిర్మాణం చేపట్టారు. అన్ని వాతావరణపరిస్థితుల్లోను తట్టుకుని నిలిచేవిధంగా కనెక్టివిటీని పెంచేందుకు ఈ టన్నెల్ నిర్మాణం అవుతోంది. ఉత్తరాఖండ్, బద్రీనాథ్; కేదార్‌నాత్; గంగోత్రి, యమునోత్రిలను కలిపేందుకు వీలుగా ఈ టన్నెల్ నిర్మాణం చేపట్టారు. ఈ టన్నెల్‌నే సిల్‌క్యాకరా టన్నెల్ అని పిలుస్తారు. దండల్‌గాంవ్‌లోని సిల్‌క్యారా ప్రాంతాన్ని ఈ టన్నెల్ కలుపుతుంది. డబుల్‌లేన్ టన్నెల్‌గాను చార్‌ధామ్ ప్రాజెక్టులో అత్యంత పొడవైన టన్నెల్‌గా ఉంది. సిల్‌క్యారా వైపు 2.4 కిలోమీటర్లు, 1.75 కిలోమీటర్లు ఇతరవైపున ఈ టన్నెల్ నిర్మాణం చేస్తున్నారు. పూర్తి అయితే గంటసమయం ఆదా అవుతుంది. హైదరాబాద్ ప్రాంతానికి చెందిన నవయుగ ఇంజనీరింగ్ కంపెనీ ఈ టన్నెల్ నిర్మాణం చేపట్టింది. ఇలాంటి ఎన్నో ప్రాజెక్టులు గతంలోచేసిందని అధికారులు చెపుతున్నారు. ఈనెల 12వ తేదీ 205నుంచి 260 మీటర్లమధ్యలోని టన్నెల్ ఒక్కసారిగా కూలిపోయింది. 260 మీటర్లవద్ద కార్మికులు చిక్కుకుపోయారు. వారు బయటకు వచ్చే మార్గం పూర్తిగా మూసుకుపోయింది. దీనితో గడచిన 17 రోజులుగా కార్మికుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిపోయింది. చివరకు ప్రభుత్వ కృషి, ఎన్‌డిఆర్‌ఎఫ్; ర్యాట్‌హోల్‌మైనింగ్ నిపుణుల కృషితో 41 మందిని వెలికి తీసుకురాగలిగారు. ముందు 57 మీటర్ల పొడవున పైపులైన్ వేసి కార్మికులవద్దకు చేరాలని నిర్ణయించిన అధికారులు ఆగర్ యంత్రంతో డ్రిల్లింగ్‌చేపట్టారు. ఈ మిషన్ 47 మీటర్లు తవ్విన తర్వాత ప్రమాదవశాత్తూ సొరంగంలోని ఇనుప పట్టీని ఢీకొనడంతో బ్లేడ్లు విరిగిపోయి పనిచేయలేదు. కొండపైనుంచి నిట్టనిలువునా డ్రిల్లింగ్ పనులుచేపట్టారు. అదేసమయంలో సొరంగంలో చిక్కుకున్న అగర్‌మిషన్ శిథిలాలను కట్టర్‌తో తొలగించారు. 12 మంది ర్యాట్‌హోల్ మైనర్ల సాయంతో డ్రిల్లింగ్ ఫనిచేపట్టి పూర్తిచేసారు.

**తొలిసారిగా బయటకు వచ్చిన కూలీకి సిఎం ధామి స్వాగతం**

సిల్‌క్యారా టన్నెల్‌లో కూలిపోయి 17 రోజులపాటు సొరంగంలో చిక్కుకుపోయిన కార్మికులను ఎట్టకేలకు బయటకు తీసుకువచ్చారు. హైవే శాఖలమంత్రి వికెసింగ్, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కరసింగ్ ధామిలో సొరంగం ప్రాంతం వద్దనే ఉండి పరిశీలించారు.మొదటిసారిగా బయటకు వచ్చిన కూలీని సిఎం పుష్కర్‌సింగ్, కేంద్రమంత్రి వికెసింగ్‌లు పూలమాలలు వేసి స్వాగతం పలికారు. ఒక్కో కార్మికుడిని ఐదునుంచి ఏడు నిమిషాలలోపే మొత్తం అందరినీ బయటకు తీసుకునివచ్చారు.

**వారం - వర్జ్యం**

తేది : 29-11-2023, బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
విదియ మ.1.57, మృగశిర మ.1.58,
వ.రా.10.44-12.24, దు.ఉ.11.33-12.17
శుభసమయం ఉ.6.00-6.40
అనురాధ కార్తె
రాహుకాలం మ.12.00-1.30 వరకు

**వార్తాఫలం**

**మేషం:** బాధ్యతల నిర్వహణలో వెనుకడుగు వేయరు. శుభకార్యాలు సానుకూల పడతాయి.

**వృషభం:** వ్యక్తిగత రహస్యాలు బయటకు వెల్లడి చేసే వారితో తగు జాగ్రత్తలు వహించండి.

**మిథునం:** సహోద్యోగులతో సఖ్యతను కలిగి ఉంటారు. నూతన వ్యక్తులతో పరిచయాలు

**కర్కాటకం:** ఆర్థిక వ్యవహారాలను ఒక గాడిలోనికి తీసుకు రాగలుగుతారు. ధనలాభం.

**సింహం:** సంతాన విద్య, విషయాలపైన దృష్టిని కేంద్రీకరిస్తారు. ఉత్తరప్రత్యుత్తరాలను సాగిస్తారు.

**కన్య:** అనుకున్న విధంగా నూతన కార్యక్రమాలను ప్రారంభించగలుగుతారు.

**తుల:** ఆస్థి తగాదాలు తీరి లబ్దిని పొందుతారు. దూరప్రాంత ప్రయాణ సూచన. వస్తులాభం.

**వృశ్చికం:** ఒకటికి రెండుసార్లు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం మంచిది. వాహనయోగం.

**ధనుస్సు:** బాధ్యతల బరువుకన్నా కొండను మోయడం తేలికని భావిస్తారు. దైవదర్శనం చేసుకుంటారు.

**మకరం:** వీసా,పాస్ పోర్ట్ వంటి అంశాలు అనుకూలంగా ఉంటాయి. ఆర్థికంగా బాగుంది.

**కుంభం:** ప్రత్యర్థుల బలాబలాలను తెలుసుకుంటారు. మానసిక వత్తిడి అధికంగా ఉంటుంది.

**మీనం:** వాయిదా పడుతున్న ఒక మొండి విషయంలో అనుకూల ఫలితాలను నేడు సాధించగలుగుతారు.


- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# శ్రీకాళహస్తిలో వెల్లివిరుస్తున్న ఆధ్యాత్మిక చింతన

**శ్రీకాళహస్తి, నవంబర్ 28 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఆధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది. ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది. స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతనలో తన్మయత్వం పొందుతున్నారు. మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వెంగల్యరాయస్వామి, తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడాయి. ఉదయాన్నే రాజాలన రద్దీ నోటు చేసుకుంది, స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించారు. సోమవారం ఓమోన్నారు పర్వం కురిసినా మంగళవారం ఆలయానికి భక్తుల సంఖ్య ఏమాత్రం తగ్గలేదు.

పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి, ఆలయంలోని వెంగల్యరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు, తేనే, విభూది, గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్, మురళీలు తీర్చి దిద్దుతున్నారు. కుమారస్వామి ఆలయాలకు పోటెత్తిన భక్తులు:

శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు. ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు. కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వెల్లివేసిన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరిణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.



# రేపు తిరుమలకు టిడిపి అధినేత చంద్రబాబు



**తిరుమల, నవంబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారాచంద్రబాబు నాయుడు ఇష్టదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి గురువారం తిరుమలకు విచ్చేస్తున్నారు. డిసెంబర్ 1వతేదీ శుక్ర వారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల ప్రారంభసమయంలో ఆయన కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకోనున్నారు. టిడిపి రాష్ట్రపార్టీ నుండి టిటిడికి సమాచారం అందింది. ఈనెలలోనే చంద్రబాబు రాజమండ్రి జైలునుండి విడుదలైన తరువాత నేరుగా తిరుమలకు వస్తారని భావించారు. అయితే కొన్ని కారణాలతో ఆయన పర్యటన రద్దయింది. గురువారం సాయంత్రం తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రిహోదాలో ఆయన దర్శన ఏర్పాట్లు చేయనున్నారు. 30వతేదీ గురువారం సాయంత్రం 4గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకోనున్నారు. అక్కడ నుండి నేరుగా రోడ్డుమార్గంలో సాయంత్రం 5గంట లకు తిరుమలలోని రచన అతిథిగృహం విచ్చేస్తారు. రాత్రికి కొండపైనే బసచేయ నున్న ఆయన డిసెంబర్ 1వతేదీ శుక్రవారం ఉదయం ఇష్టదైవమ్ శ్రీవేంక టేశ్వరస్వామిని దర్శించు కొంటారు. అనంతరం 9.30గంటలకు తిరుమల నుండి తిరుగుప్రయాణమవుతారు. ఈ సందర్భంగా ఆయనకు భద్రత ఏర్పాట్లు చేపడుతున్నారు. టిడిపి పార్టీశ్రేణులు కూడా అధినేతకు స్వాగతం పలికేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు.

# అందరి సమన్వయంతో ప్రధాని మోడీ పర్యటన విజయవంతం

**తిరుమల, నవంబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లాలోని పోలీసుశాఖ అధికారులు, జిల్లా యంత్రాంగం, టిటిడి అధికార గణం అందరి సహకారంతో భారత ప్రధాని నరేంద్రమోడీ తిరుమల పర్యటన ప్రశాంతంగా, విజయవంతమైందని అనంత పురం రేంజి డిఐజి ఆర్ఎస్ అమ్మిరెడ్డి తెలిపారు. తిరుమలలో భక్తుల భద్రతకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. భక్తుల రక్షణలో పోలీసులు అంకిత భావంతో సేవలందిస్తున్నారని కితాబిచ్చారు. ప్రముఖుల భద్రతతో బాటు సామాన్య భక్తులకు తమవంతుగా పోలీసులు పనిచేరు బావుచన్నారు. మంగళవారం ఉదయం తిరుమలకు వచ్చిన డిఐజి అమ్మిరెడ్డి విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
సిట్ నెం.45/ఈ.ఈ/గి.సం/NABARAD(RIDF-XXV)/ తేది: 23.11.2023
NTR జిల్లా పరిధిలో ఎ.కొండూరు (V&M) నందు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలకు మౌలిక వసతులు కల్పించుటకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. అంచనా విలువ : రూ.13.66 లక్షలు. టెండరు పెట్టుటకు ప్రారంభ తేది: 02.12.2023, సా.4గం. తరువాత. ఇతర వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in లో చూడవచ్చును. ఫోన్: 08821232207.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీర్, గిరిజన సంక్షేమము, కె.ఆర్.పురం.
DIPR.No. 11798/CL/Advt/1/1/2022-23 తేది: 28.11.2023



# జగన్‌ది స్టిక్కర్ల ప్రభుత్వం
## పురందేశ్వరి ఆక్షేపణ

**విజయనగరం అర్బన్, నవంబర్ 28 ప్రభాతవార్త :** నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి అయిన తరువాత విభజన చట్టంలో ఏపీకి అమలు చేయాల్సిన హామీలను నెరవేర్చారని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. మంగళవారం విజయనగరం వచ్చిన ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అప్పుల్లో కూరుకుపోయిందని ఆరోపించారు. అధికార, అనధికారికంగా ప్రభుత్వ ఆస్తులను తనఖా పెడుతున్న ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితుల్లో ఉందని ఆక్షేపించారు. ఏపిని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా ఆమె అభివర్ణించారు.

రాష్ట్రంలో ముఖ్యమంత్రి, ఆయన అనుయులు మాత్రమే లబ్ధి పొందుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అవినీతి పేట్రేగిపోయిందని ఆరోపించిన ఆమె సామాజిక సాధికారత యాత్ర చేసేందుకు వైసిపికి ఏం హక్కు ఉందని ప్రశ్నించారు. ఎస్.సి. లకు చెందిన 27 పథకాలు ఎత్తివేశారని, రేషన్ బియ్యం కేంద్రం ఇస్తుంటే జగన్ మాత్రం స్టిక్కర్లను అంటించుకుని అంతా తానే చేస్తున్నానని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

# నేటి నుండి రాష్ట్రస్థాయి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ : డాక్టర్ అపర్ణ

**విజయవాడ(గన్నవరం), నవంబర్ 28, ప్రభాతవార్త :** నేటి నుండి విజయవాడలో రెండురోజులపాటు 31వ రాష్ట్రస్థాయి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ నిర్వహించ నున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రశాస్త్రసాంకేతిక మండలి(ఆప్‌కాస్ట్) మెంబర్ సెక్రటరీ డాక్టర్ వై. అపర్ణ తెలిపారు. విజయవాడ భవానీపురంలోని ఆప్‌కాస్ట్ కార్యాలయంలో మంగళవారం ఉదయం విలేకర్ల సమావేశంలో ఆమె కార్యక్రమం ఏర్పాట్లను వివరిస్తూ పిల్లలు పరిశోధనలు అర్థం చేసుకోవటానికి, పరిసరాల్లోని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారాలను వెతకటానికి శాస్త్రీయపద్ధతులు తెలుసుకోవటానికి ఈకార్యక్రమం వేదికగా ఉపయోగపడు తుందన్నారు. రాష్ట్రప్రభుత్వ అనుమతితో రాష్ట్రశాస్త్రసాంకేతిక మండలి ఈకార్యక్రమ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆమె చెప్పారు. వడ్డేశ్వరంలోని కె.ఎల్.డీమ్డ్ యూనివర్శిటీలో జరిగే ఈకార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుండి బాలశాస్త్రవేత్తలు, గైడ్స్, ఎస్కార్ట్ టీచర్లు, జిల్లాకోఆర్డినేటర్‌లు, జిల్లా అకడమిక్ కోఆర్డినేటర్‌లతోసహా మొత్తం 500మంది పాల్గొంటారని తెలిపారు. విచారణ ఆధారిత అభ్యాస కార్యక్రమాలు ప్రతి సంవత్సరం ఒక నిర్దిష్ట ఫోకల్ థీమ్‌పై నిర్వహిస్తున్నామని చెప్పారు. జిల్లాస్థాయిలో బాలశాస్త్రవేత్తలు 4వేల ప్రాజెక్టులను రూపొందించి ప్రదర్శించగా 26 జిల్లాల నుండి 182 ప్రాజెక్టులను రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపిక చేసినట్లు అపర్ణ వివరించారు. జాతీయస్థాయి ప్రదర్శనలో మనరాష్ట్ర కోటమేరకు 17 ప్రాజెక్టులను ప్రదర్శించే అవకాశం ఉన్నందున ఇక్కడ ప్రదర్శనకు వచ్చిన వాటిలో అత్యుత్తమ మైన వాటిని ఎంపిక చేసి జాతీయప్రదర్శనకు పంపించనునట్లు ఆమె తెలిపారు. గత ఏడాది జాతీయబాలల సైన్స్ కాంగ్రెస్ విజేతగా నిలిచిన ఎస్.లావణ్యను, ఏప్లస్ గ్రేడ్ సాధించిన జి.దర్శితను ఈసందర్భంగా అభినందించారు. రాష్ట్ర భూగర్భ వనరులశాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కానున్న ఈకార్యక్రమంలో మంత్రులు బొత్స సత్యన్నారాయణ, ధర్మాన ప్రసాదరావు, ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి, రాష్ట్ర పర్యావరణ అడవులు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరభ్‌కుమార్‌ప్రసాద్, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్, విద్యాశాఖ కమీషనర్ ఎస్.సురేష్‌కుమార్ తదితరులు హాజరుకానున్నట్లు అపర్ణ వివరించారు.




బాలల సైన్స్ కాంగ్రెస్ వివరాలను వెల్లడిస్తున్న డాక్టర్ వై.అపర్ణ

# రేపు కడప, నంద్యాల జిల్లాల్లో సిఎం జగన్ పర్యటన

**విజయవాడ,నవంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నంద్యామల, కడప జిల్లాల పర్యటన ఖరారైంది. సీఎంవో నుంచి ఈ పర్యటన షెడ్యూల్ విడుదలయింది. ఈ నెల 30వ తేదిన నంద్యాల, కడప జిల్లాల్లో ఆయన పర్యటించి వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. నంద్యాల జిల్లాలో అవుకు రెండవ టన్నెల్‌ను జాతికి అంకితం చేస్తారు. అదే రోజు కడప పెద్దదర్గా ప్రధాన ఉరుసు ఉత్సవాల్లో పాల్గొంటారు. ఆయన పర్యటన కోసం ఈ నెల 30వ తేదిన ఉదయం 10గంటలకు తాడేపల్లిలోని తన నివాసం నుంచి బయలు దేరతారు. మొదట నంద్యాల జిల్లా అవుకు మండలం మెట్టుపల్లి చేరుకుంటారు. అక్కడి నుంచి అవుకు రెండవ టన్నెల్ సైట్‌కు చేరుకుంటారు. నీటిని విడుదల చేసి రెండవ టన్నెల్‌ను జాతికి అంకితం చేస్తారు. అక్కడ ఫోటో ఎగ్జిబిషన్ పరిశీలించి పైలాన్‌ను ఆవిష్కరించారు. అక్కడి నుంచి నేరుగా కడపకు సీఎం జగన్ చేరకుంటారు. కడప పెద్ద దర్గా ప్రధాన ఉరుసు ఉత్సవాలల్లో పాల్గొంటారు. అనంతరం అక్కడ నుంచి రెండు జిల్లాల పర్యటన ముగించుకుని 30వతేదిన సాయంత్రం తాడేపల్లికి తిరుగు ప్రయాణమవుతారు.

## కోడికత్తి కేసులో సిఎం జగన్ పిటిషన్‌పై ఎన్ఐఎ రాష్ట్ర హైకోర్టులో కౌంటరు

**విజయవాడ,నవంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** కోత్తికత్తితో తనపై జరిగిన హత్యాయత్నంపై లోతుగా విచారణ చేయాలని ఏపీ సీఎం జగన్ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై ఎన్ఐఏ కౌంటరు దాఖలు చేసింది. విజయవాడ ఎన్‌డిఏ కోర్టులో గతంలో ఈ కేసులో కుట్ర కోణం దాగి ఉందని, లోతుగా విచారణ జరపాలని సీఎం జగన్ తరపు న్యాయవాది ఎన్ఐఏ కోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. అయితే ఆ కోర్టు పిటిషన్‌ను కొట్టివేసింది. దాంతో సీఎం జగన్ తరపు న్యాయవాదులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. దీనిపై ఎన్ఐఏ కౌంటర్ దాఖలు చేయాలని ఏపీ హైకోర్టు కోరింది. ఈ కేసులో కుట్ర కోణం లేదని ఎన్ఐఏ పేర్కొంది. మరింత లోతైన దర్యాప్తు అవసరం లేదని ఎన్ఐఏ తన కౌంటరు పిటిషన్‌లో దాఖలు చేసింది. నాలుగున్నర ఏళ్ళకు పూర్వం విపక్షనేతగా ఉన్న సీఎం జగన్ వైజాగ్ విమానాశ్రయంలో ఉండగా అతనిపై శ్రీనివాస్ అనే వ్యక్తి కోడికత్తితో దాడి చేసారు. దాంతో జగన్ తన ప్రచార కార్యక్రమాలు రద్దు చేసుకుని హైదారాబాద్‌లో చికిత్స చేయించుకున్నారు. తరువాత ప్రచార కార్యక్రమాల్లో యధావిధిగా పాల్గొన్నారు. అప్పట్లో పోలీసు యంత్రాంగం ఈ కేసును హత్యయత్నంగా స్పష్టం చేసినా, తరువాత ఎన్ఐఏకి బదలాయించింది. నాలుగేళ్ళకుపైగా ఈ కేసులో నిందితుడు జ్యూడిషియల్ కస్టడీలోనే ఉన్నాడు.

# అమృత్ నిధులతో మున్సిపాలిటీల్లో మంచినీటి పథకాలకు మోక్షం

## రాష్ట్రంలో 12 మున్సిపాలిటీలకు 207 కోట్లతో టెండర్లు

## తూర్పు గోదావరిలో 93 గ్రామాలకు 215 కోట్లతో మంచినీటి పథకం

**రాజంపేట అర్బన్, నవంబరు 28 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ పథకమైన అమృత్ ద్వారా రాష్ట్ర వాటాతో కలిపి మున్సిపాలిటీల్లో చేపడుతున్న మంచినీటి పథకాలకు మహర్దశ లభించింది. కేవలం మంచినీటి పథకాలకే నిధులు మంజూరు చేస్తున్న ఈ పథకం ద్వారా చిన్న చిన్న మున్సి పాలిటీలకు వరంగా మారింది. తాజాగా రాష్ట్రం లో రాజంపేటతో కలిపి 12 మున్సి పాలిటీల్లో 207 కోట్ల వ్యయంతో ప్రజా ఆరోగ్యశాఖ టెండర్లు పిలిచింది. రాజంపేట మున్సిపాలిటీల్లో 50 ఏళ్ల క్రితం నాటి పైపులైను వ్యవస్థ రూపురేఖలు మార్చేందుకు 30.12 కోట్ల వ్యయంతో మంగళవారం ప్రజా ఆరోగ్యశాఖ టెండర్లు పిలిచింది. అలాగే కడపజిల్లాలో మైదుకూరు మున్సిపాలిటీలో 3.96 కోట్లతో టెండర్లు పిలిచారు. గొల్లపల్లె రిజర్వాయర్ నుంచి పెను కొండ మున్సిపాలిటీకి తాగునీటి సరఫరా చేసేం దుకు 87 కోట్లతో టెండర్లు పిలిచారు. గుంతకల్ మున్సిపాలిటీలో 22.17 కోట్లతో, హిందూ పూర్‌లో 6.48 కోట్లతో, కదిరి మున్సిపాలిటీలో 15.21 కోట్లతో, పుట్టపర్తిలో 6.04 కోట్లతో, కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో 13.54 కోట్లతో, గుత్తి మున్సిపాలిటీలో 11.28 కోట్లతో పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచారు. అలాగే చిత్తూరు జిల్లాలో బి.కొత్తకోట 2.70 కోట్లతో, మదన పల్లెలో 5.46 కోట్లతో, కర్నూలు జిల్లా ఎమ్మి గనూరు మున్సిపాలిటీలో 3.52 కోట్లతో మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం టెండర్లు పిలిచింది.

### తూర్పు గోదావరి జిల్లాలో 93 గ్రామాలకు 215 కోట్లతో మంచినీటి పథకం

తూర్పుగోదావరి జిల్లాలో రాజానగరం, సీతానగరం, కోరుకొండ మండలాల పరిధిలోని 93 గ్రామాలకు సామూహిక రక్షిత మంచినీటి పథకం ఏర్పాటు చేసేందుకు 215 కోట్ల వ్యయంతో చేపట్టేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ రక్షిత మంచినీటి పథకానికి సంబంధించి పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపి టెండర్లు పిలిచేందుకు జుడిషియల్ సమీక్ష క్లియరెన్స్ కోసం ప్రతిపాదనలు పంపారు. వచ్చే నెలలో ఈ రక్షిత మంచినీటి పథకానికి టెండర్లు పిలిచే అవకాశం ఉందని ఆర్‌డబ్ల్యుఎస్ వర్గాల ద్వారా సమాచారం అందింది.

Form No.14 See Regulation 33(2)
OFFICE OF THE RECOVERY OFFICER - II
DEBTS RECOVERY TRIBUNAL
Department of Financial Services,
Ministry of Finance, GOVERNMENT OF INDIA
Ground&1st Floor, 31-31-21,Saibaba Street, Narayana Bhawan, Daba Gardens ,Visakhapatnam - 530 020

DEMAND NOTICE
NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.
R.P. No.1158 of 2019 in OA No.453 of 2018
Axix Bank,Limited, Benz Circle, Vijayawada
Versus
M/s. South India Freight Carrier & others

To
(CD 1) M/s South India Freight Carriers, Represented by its Proprietor N. Nageswara Rao, D.No.9-66-42, Alladavari, Street, Kothapet, Vijayawada-520001.
(CD 2) Sri Nallapaneni Nageswara Rao, S/o. Venkata Subbaiah, D.No.40-25-17/3, Flat No.502, Venkatram Paradise, Netaji Street, 2nd Lane, Backside of Eenadu, Patamata Lanka, Vijayawada- 520010
(CD 3) Smt Nallapaneni Ananta padma W/o. Nageswara Rao, D.No.40-25-17/3, Flat No.502, Venkatram Paradise, Netaji Street, 2nd Lane, Backside of Eenadu, Patamata Lanka, Vijayawada- 520010
(CD 4) Sri Nallapaneni Syam Prasad S/o. Nageswara D.No.40-25-17/3, Flat No.502, Venkatram Paradise, Netaji Street, 2nd Lane, Backside of Eenadu, Patamala Lanka, Vijayawada- 520010
(CD 5) Sri Nallapaneni Venkata Prasad S/o. Nageswara RaoD.No.40-25-17/3, Flat No.502, Venkatram Paradise, Netaji Street, 2nd Lane, Backside of Eenadu, Patamala Lanka, Vijayawada- 520010
(CD 6) M/s SIFC Logistics Private Limited, Represented by its Managing Director, Nallapaneni Nageswara Rao, D.No.54-20/7-8, Plot No.15, 2nd Lane, SKDG officers Colony, Vijayawada - 520008.
This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL Visakhapatnam in OA/453/2018 an amount of Rs5,79,64,475/-(Rupees Five Crore Seventy Nine Lakhs Sixty Four Thousand Four hundred and Seventy Five Only) along with pendentellite and future interest @ 16.75%p.a. with monthly rests w.e.f. 02-04-2018 till realization and costs become due against you (Jointly and Severally/ Fully Limited)
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipt of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 30-11-2023 at 10:30 am. for further proceedings.
5. In addition to the sum aforesaid, you will be liable to pay:
(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and and other process that may be taken place for recovering the certificate amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date: 21-09-2023
(B.N.S.V.S.K. BANGAR RAJU)
Sd/- Recovery Officer

# ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసమే పాలనా రాజధానిగా విశాఖ

**- జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు**

**నెల్లిమర్ల (విజయనగరం జిల్లా ) నవంబరు 28 ప్రభాతవార్త :** ఇంత కాలం వెనుక బడి ఉన్న ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకే ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి విశాఖను పాలనా రాజధానిగా చేశారని జిల్లా పరిషత్ చైర్మన్, వైసిపి జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను) వెల్లడించారు. వైసిపి మంత్రుల సామాజిక సాధికార బస్సు యాత్రను ప్రారంభించే ముందు నెల్లిమర్లలోని ఓ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత తెలుగుదేశం పార్టీ పాలకుల నిర్లక్ష్యం వల్ల ఉత్తరాంధ్ర అభివృద్ధికి నోచుకోలేదని ఆయన విమర్శించారు. అలాగే అన్ని ప్రాంతాలకు సమన్యాయం చేయాలనే ఆలోచనతో సిఎం జగన్మోహనరెడ్డి ఉన్నారని ఆయన పేర్కొన్నారు. గత పాలకులు అభివృద్ధిని విస్మరించారని ఆరోపించారు. శ్రీకాకుళం జిల్లాలో మూల పేట పోర్టు శర వేగంగా అభివృద్ధి చెందుతున్నదని అన్నారు. భోగాపురం విమానా శ్రయానికి అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలో కేంద్ర విమాన యాన శాఖ మంత్రిగా పనిచేసిన అశోక్‌గజపతిరాజు కేవలం శంకుస్థాపన చేసి చేతులు దులిపేసుకున్నారని చిన్న శ్రీను విమర్శించారు. అశోక్ అధికారంలో ఉండి కల్లబొల్లి మాటలు చెప్పి కాలయాపన చేశారని అన్నారు. జగన్ మోహనరెడ్డి ప్రత్యేక శ్రద్ధతో విమానాశ్రయ అభివృద్ధి పనులు పరుగెట్టిస్తున్నారని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో విజయనగరం జిల్లాకు ప్రత్యేకత లభించిందని ఆయన వివరించారు. తారక రామ తీర్థ సాగర్ రిజర్వాయర్ నిర్మాణ పనులు టిడిపి హయాంలో నిలిచి పోయాయని, తాజాగా ఆ ప్రోజెక్టు నుంచి అటు సాగునీరు, ఇటు విజయనగరం పట్టణానికి తాగు నీరు అందేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. విమానాశ్రయానికి కూడా ఇక్కడి నుంచే నీరు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. విజయనగరం జిల్లాలో గిరిజనులకు కళాశాల, విజయనగరంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు సిఎం జగన్మోహనరెడ్డి ఘనతేనని చిన్న శ్రీను చెప్పారు.




జెఎన్‌టియును గురజాడ యూనివర్సిటీగా పేరు పెట్టి గురజాడకు సముచితమైన గౌరవం ఇచ్చామని అన్నారు. సీఎం జగన్ అభివృద్ధి ,సంక్షేమం రెండింటికి ప్రాధాన్యం ఇచ్చి ముందుకు నడిపిస్తున్నారని ఆయన అన్నారు. అంబేద్కర్, పూలే, తదితరుల స్ఫూర్తితో సిఎం ముందుకు వెళ్తూ బిసి, ఎస్‌సి, ఎస్‌టిలకు రాజ్యాంగ పదవుల్లో ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. తామంతా వేదిక మీద ఉన్నామంటే జగన్ మోహనరెడ్డి చలవేనని అన్నారు. ప్రతి పేదవాడికి సంక్షేమం అందించడమే తమ లక్ష్యమని ఆయన వివరించారు. విద్యకు, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. ఎంఎల్‌ఎ బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి, జగన్మోహనరెడ్డిల హయాంలోనే రాష్ట్రంతో పాటు ప్రధానంగా నెల్లిమర్ల నియోజక వర్గం అభివృద్ధి చెందాయని అన్నారు. తారక రామ తీర్థసాగర్ 2004లోఅప్పటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి మంజూరు చేసిన విషయం ప్రతి ఒక్కరు మరిచిపోరాదని అన్నారు. రామతీర్థం దేవాలయం పై జరిగిన దాడికి స్పందించిన సిఎం జగన్మోహనరెడ్డి తక్షణమే 3.50 కోట్ల రూపాయిలు మంజూరు చేసి కొండపై కోదండరామాలయాన్ని నిర్మింపజేశారని అన్నారు. అలాగే మరో కోటిన్నర రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. మళ్లీ జగనే సిఎం అవుతారని అన్నారు. టిడిపి నాయకుల మాటలను నమ్మవద్దని అన్నారు. ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ తన పార్లమెంటు నియోజక వర్గ పరిధిలో ఇంత వరకు జరిగిన నాలుగు బస్సు యాత్ర సభలు విజయవంతం అయ్యాయని అన్నారు. కేవలం సంక్షేమ పథకాల వల్లనే జగన్‌మోహనరెడ్డి పై ప్రేమతో బస్సు యాత్రకు అపరిమితం గా ప్రజలు వస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర, ఎంఎల్‌ఎలు బడ్డుకొండతో పాటు కడుబండి శ్రీనివాసరావు, కంబాల జోగులు, నియోజకవర్గ పరిశీలకుడు అంధవరపు సూరిబాబు, శోభ హైమావతి, జిసిసి చైర్‌పర్సన్ శోభ స్వాతిరాణి, ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు), డిసిఎంఎస్ చైర్‌పర్సన్ డాక్టర్ భావన, ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, సీనియర్ నాయకుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, పులిరాజు, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ లోని రూల్ 8 (5) & (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.
ఋణగ్రహీత చిరునామా: 1) మెస్సర్స్ సాయిరామ్ కృష్ణ కార్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ మంచికట్ల మనోజ్ కృష్ణ, డి.నెం. 2-2-23-22/సి, మారుతి నివాస్, దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ కాలనీ, భాగ్ అంబర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500013. వేరొక చిరునామా: మెస్సర్స్ సాయిరామ్ కృష్ణ కార్స్ ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ మంచికట్ల మనోజ్ కృష్ణ, 43-29-54-1, జిఎఫ్ 101,102, బాలాజీ మెట్రో కమర్షియల్, నరోన రోడ్డు, దొండపర్తి, విశాఖపట్నం -530016. వేరొక చిరునామా: మెస్సర్స్ సాయిరామ్ కృష్ణ కార్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ మంచికట్ల మనోజ్ కృష్ణ, సర్వే నెం.66-1, సమీప డి.నెం.8-60, ఎన్‌హెచ్ రోడ్డు, ఎయిర్‌పోర్ట్ రోడ్డు, నిడమనూరు, విజయవాడ- 521104. 2) శ్రీ మంచికట్ల మనోజ్ కృష్ణ, తండ్రి: వెంకట స్వామి, ప్లాట్ నెం.85, రోడ్డు నెం.72, ప్రషాసన్ నగర్, ఆంధ్రాబ్యాంక్ ఎదురుగా, షేక్‌పేట, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500033. 3) శ్రీ మంచికట్ల ప్రమోద్ కృష్ణ, తండ్రి: వెంకట స్వామి, ప్లాటు నెం.85, రోడ్డు నెం.72, ప్రషాసన్ నగర్, ఆంధ్రాబ్యాంక్ ఎదురుగా, షేక్‌పేట, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500033. 4) శ్రీ బియ్యర్ హర్ష శెట్టి, తండ్రి: బియ్యర్ ఆనంద్‌శెట్టి, హెచ్ నెం.2-2-23-22/సి, మారుతి నివాస్, దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ కాలనీ, భాగ్ అంబర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500013. హామీదారులు: 1) శ్రీ మంచికట్ల మనోజ్ కృష్ణ, తండ్రి: వెంకట స్వామి, ప్లాటు నెం.85, రోడ్డు నెం.72, ప్రషాసన్ నగర్, ఆంధ్రాబ్యాంక్ ఎదురుగా, షేక్‌పేట, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500033. 2) శ్రీ బియ్యర్ హర్ష శెట్టి, తండ్రి: బియ్యర్ ఆనంద్‌శెట్టి, హెచ్ నెం.2-2-23-22/సి, మారుతి నివాస్, దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ కాలనీ, భాగ్ అంబర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500013. 3) శ్రీ మంచికట్ల ప్రమోద్ కృష్ణ, తండ్రి: వెంకట స్వామి, ప్లాటు నెం.85, రోడ్డు నెం.72, ప్రషాసన్ నగర్, ఆంధ్రాబ్యాంక్ ఎదురుగా, షేక్‌పేట, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500033. 4) మెస్సర్స్ యంఅర్‌కె ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్: శ్రీ మంచికట్ల వెంకట స్వామి, డి.నెం.21-4-83/1, ప్లాట్ నెం.16/ఎ, ఐడిఎ, రామగుండం శివారు, గోదావరిఖని, పెద్దపల్లి జిల్లా, తెలంగాణ.
సర్ / మేడమ్
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.17-05-2022న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.16-05-2022 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.9,45,41,921/- (అక్షరాల తొమ్మిది కోట్ల నలభై ఐదు లక్షల నలభై ఒక్క వేల తొమ్మిది వందల ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.
మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.23.08.2022న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.24-08-2022న (ఆంధ్రజ్యోతి : విశాఖపట్నం, కృష్ణాజిల్లా, హైదరాబాద్ & కరీంనగర్ (తెలుగు) మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ : విశాఖపట్నం, విజయవాడ & హైదరాబాద్ ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.
తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.17-05-2022న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తుల విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.
స్థిరాస్తుల వివరములు
ఆస్తి నెం-1: ఎ) తెలంగాణ రాష్ట్రం, పెద్దపల్లి జిల్లా, కరీంనగర్ జిల్లా రిజిస్ట్రేషన్ పరిధి, పెద్దపల్లి సబ్ డిస్ట్రిక్ట్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గోదావరిఖని, మల్యాపురం రెవెన్యూ శివారు, శ్రీనగర్ కాలనీ ఏరియా, డి.నెం.21-1-63/1బి, ఆర్‌యస్ నెం.165లోని 1167 చ॥గ॥ల విస్తీర్ణంలో 204.31 చ॥మీ॥లలో క్రింద అంతస్తు మరియు 377.14 చ॥మీ॥లలో మొదటి అంతస్తులతో కూడిన కమర్షియల్ భవనం శ్రీ మంచికట్ల ప్రమోద్ కృష్ణ, తండ్రి: వెంకట స్వామి గారికి చెందినది. (డాక్యుమెంట్ నెం.3287/2014 ప్రకారం). హద్దులు: తూర్పు: మంచికట్ల పుష్పలత గారి ఖాళీ ప్రదేశం, పడమర: హెచ్ నెం.21-1-57/3తో గల ఎరబిల్లి సుగుణ గారి ఇల్లు మరియు మంచికట్ల పుష్పలత గారి ఖాళీ ప్రదేశం, ఉత్తరం: 100 అ॥ల వెడల్పు రాజీవ్ రోడ్డు, దక్షిణం: మంచికట్ల పుష్పలత గారి ఖాళీ ప్రదేశం.
బి) పెద్దపల్లి జిల్లా, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గోదావరిఖని, మల్యాపురం రెవిన్యూ శివారు, శ్రీనగర్ కాలనీ ఏరియా, ఆర్‌యస్ నెం.165లోని డి.నెం.21-1-63/1బితో గల 28.89 చ॥గ॥ల స్థలం అందు గల కమర్షియల్ భవనం శ్రీ మంచికట్ల ప్రమోద్ కృష్ణ, తండ్రి: వెంకట స్వామి గారికి చెందినది (డాక్యుమెంట్ నెం.2779/2015 ప్రకారం). హద్దులు: తూర్పు: మంచికట్ల పుష్పలత గారి ఖాళీ ప్రదేశం, పడమర: మంచికట్ల పుష్పలత గారి ఖాళీ ప్రదేశం, ఉత్తరం: దానం పొందిన వారి ఖాళీ ప్రదేశం, దక్షిణం: మంచికట్ల పుష్పలత గారి ఖాళీ ప్రదేశం.
ఆస్తి నెం-2: కరీంనగర్ జిల్లా, రామగుండం మండలం, గోదావరిఖని, మల్యాపూర్ శివారు, ఐడిఎ రామగుండం, డి.నెం.21-4-83/1, సర్వే నెం.125లోని ప్లాటు నెం.16/ఎతోగల 2568.78 చ॥గ॥లు సమానమైన 2148.02 చ॥మీ॥ల విస్తీర్ణంలో 919.09 చ॥మీ॥లు (9894.00 చ॥అ॥లు) ప్లింత్ ఏరియాలో ఏ.సి.షీట్ షెడ్ మరియు ఆర్‌సిసి భవనం మరియు 1669.00 చ॥అ॥ల పరిధిలో గల ఆర్‌సిసి భవనం, 85 ఆర్ఎంటి ప్రహారీగోడతో గల ఫ్యాక్టరీ భూమి మరియు భవనం యావత్తు. మెస్సర్స్ ఎంఆర్‌కె ఇండస్ట్రీస్ ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్ మంచికట్ల వెంకటస్వామి గారి పేరున కలదు. (డాక్యుమెంట్ నెం.6323 /2006 హద్దులు: తూర్పు: 15 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి, పడమర: ప్లాటు నెం.15, ఉత్తరం: 18 మీ॥ల వెడల్పు రోడ్డు (60 అ॥ల వెడల్పు రోడ్డు), దక్షిణం: ఎస్.మారుతి & ఎస్.ఉమ (మెస్సర్స్ గౌతమీ ఇండస్ట్రీస్) వారి ఖాళీ ప్రదేశం మరియు రైస్ మిల్లు.
తేది: 28-11-2023, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

వార్త

గ్రంథాలను పఠించడం కంటే మనుషులను చదవడం ఎంతో అవసరం.

- రోష్ ఫోకాల్డ్

# ప్రకృతితో చెలగాటాలొద్దు

విశ్వవ్యాప్తంగా మానవతప్పిదాల వల్లనే విపత్తులు ఒకదానివెంట ఒకటి తోసు కువస్తున్నాయి. అపారప్రాణ, ఆస్తి నష్టాలకు కారణమవుతున్నాయి. వాతావరణంలో తలెత్తుతున్న అనేక మార్పులు ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తున్నాయి. ఇందుకు ముందుగా నిందించాల్సింది, తప్పుపట్టాల్సింది మానవుడినే. మానవుని పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సానికి, విపత్తులకు కారణమవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడుకోలేకపోతే మానవుడి మనుగడే భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు,దశాబ్దాల తరబడి పదేపదే చెబుతూ ఆందోళన వ్యక్తం చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేకుండాపోతున్నాడు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి చేటు తెస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాల నుంచి మొదలు పెడితే కొండలను తొలచి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణం, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఎకరాల పంట పొలాలను జనవాసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్ని మార్గాల్లో నిత్యం అన్వేషణ, విధ్వంసం కొనసాగుతూనే ఉన్నది. ఐక్యరాజ్య సమితి నివేదిక ప్రకారం మరో ఏడెనిమిదేళ్లలో ఇండియా జనాభా 145 కోట్లకుపైగా చేరుకుంటుందని అందుకు తగినట్టుగా దేశంలోని సహజ వనరులపై ఒత్తిడి పెరుగుతుందని ముఖ్యంగా అటవీసంపద హరించుకుపోతుందని స్పష్టం చేసింది. ఇప్పటికే భారత్‌లో దాదాపు ప్రతిరోజూ మూడువందల ముప్పైఎకరాలకుపైగా అటవీ భూమి అదృశ్యమైపోతుందని ఐక్యరాజ్యసమితి నివేదికలో వెల్లడించారు. బొగ్గు గనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు, నదీలోయలో ప్రాజెక్టుల కోసం యథేచ్ఛగా అడవులను నరికి వేస్తున్నారు. ఇలాంటి కారణాలు ఎన్నో పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్ సంచి మట్టిలో కలిసిపోవడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుంది. కొన్ని ప్లాస్టిక్ వస్తువులను నిషేధించినా అవి కాగితాలకే పరిమితమైపోతున్నది. ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి ఎంతటి నష్టం చేకూరుస్తున్నదో ప్రజల్లో అవగాహన కల్పించడంలో అధికార వర్గాలు విఫలమవుతున్నాయనే చెప్పొచ్చు. ఇక పెట్రోలు, డీజిల్ వంటి ఇంధనాల వాడకం గురించి చెప్పక్కర్లేదు. వాహన కాలుష్యం నియంత్రణ మాటలకే పరిమితం అవుతున్నది. ఎన్ని చట్టాలు చేసినా, మరెందరిపై జరిమానాలు విధించినా పెరుగుతున్న వాహనాల సంఖ్యకు రెట్టింపు స్థాయిలో వాహన కాలుష్యం పెరిగిపోతున్నది. ఇక పరిశ్రమలు వదులుతున్న పొగ, ధూళికణాలు తదితరవన్నీ కలిసి వాయు కాలుష్యాన్ని పెంచుతున్నాయి. ఇలాంటి రకరకాల కారణాలతో భూమి ఉష్ణోగ్రత పెరిగిపోక తప్పదు. ఇదే పరిస్థితి కొనసాగితే ఉష్ణోగ్రత పెరిగి ప్రపంచంలోని తీర ప్రాంతాలు, దీవులతోసహా అనేక దేశాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని, ఏనాడో పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరించారు. ఇలా ప్రకృతితో మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రతిగా ప్రకృతి తీవ్రంగానే స్పందిస్తున్నది. పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా సకాలంలో వర్షాలు కురువకపోవడం, కురిస్తే ఒకేప్రాంతంలో కుంభవృష్టి కురవడం ఇటీవల కాలంలో పెరిగిపోతున్నది. అంతేకాదు వరదలు, తుఫాన్‌లు, భూకంపాలు లాంటి ఉపద్రవాలు చోటు చేసుకుంటున్నాయి. యేటా 380కిపైగా ప్రపంచ వ్యాప్తంగా ఉపద్రవాలు సంభవిస్తున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా యేటా లక్షలాది మంది ఉపద్రవాలతో ప్రాణాలు పోగొట్టుకుంటుంటే కోట్ల సంఖ్యలో రోగపీడితులు అవుతున్నారు. పాకిస్థాన్, ఇరాన్, హైతీ, న్యూజిలాండ్, నేపాల్ లాంటి ఎన్నోదేశాల్లో ఈ యేడాది వచ్చిన భూకం పాలు ప్రళయమే సృష్టించాయని చెప్పొచ్చు. మొన్న ఫిబ్రవరిలో సిరియాలో భూకంపం కారణంగా దాదాపు యాభై తొమ్మిది వేల మందికి పైగా అసులువు బాసారు. సెప్టెంబరులో మొరాకోలో వచ్చిన ప్రకంపనాలతో దాదాపు నాలుగువేల మంది జీవితాలు సజీవ సమాధి అయిపోయాయి. ఇక పశ్చిమ అఫ్గానిస్థాన్‌లో సెప్టెంబరులో వచ్చిన భూప్రకంపనాలు విలయమే సృష్టించాయని చెప్పొచ్చు. ఇప్పటికీ ఆ బాధితులు కోలుకోలేకపోతున్నారు. మనదేశానికి సంబంధించి కూడా అనేక ప్రాంతాల్లో భూ ప్రకంపనాలు కన్పిస్తూనే ఉన్నాయి. చెన్నై, పూనే, ముంబయి, కోల్‌కతా, ఢిల్లీ, లాంటి దాదాపు డెబ్బైఎనభై నగరాలకు భూకంపాలు పొంచి ఉన్నట్లు శాస్త్రవేత్తలు హెచ్చరిస్తూనే ఉన్నారు.పాలకులు తీసుకుంటున్న ముందు జాగ్రత్తల వల్ల ఉపద్రవాలకు సంబంధించి ప్రాణ, ఆస్తుల నష్టం కొంతవరకు నియంత్రించగలుగుతున్నారు. కానీ పర్యావరణ సమతుల్యత దెబ్బతిన్న కారణంగా ఏర్పడుతున్న ప్రకృతి విజృంభణకు అడ్డుకట్టవేయలేకపోతున్నారు. ఇక వరదలు, తుఫాన్‌లతో వ్యవసాయరంగం కుదేలవుతున్నది. తుఫాన్‌ల బారి నుంచి తీరప్రాంతాలు తప్పించుకోలేకపోతున్నాయి. దివిసీమలో సంభవించిన తుఫాన్ సిరిధాన్యాలతో తులతూగే ఆ ప్రాంతాన్ని శవాల సీమగా మార్చేసింది. ఇప్పటికీ ఆ బీభత్సం గురించి కథలుకథలుగా చెప్పుకుంటారు. ఏదిఏమైనా ఉపద్రవాల నియంత్రణకు పర్యావరణాన్ని కాపాడుకునేందుకు త్రికరణ శుద్ధిగా కృషి చేయాలి. ప్రజల్లో అవగాహన కల్పించాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా మరెన్నో ప్రళయాలు తప్పవు. భారీ మూల్యం చెల్లించక తప్పదు.

మనుషులందరూ మట్టి నుంచి వచ్చినవాళ్లే. వారు పరస్పరం గౌరవ ప్రదంగా వ్యవహరించవలసిన అవసరం ఎంతైనా ఉంది.



అంబేద్కర్

మానవుడు పక్షిలా ఆకాశంలో ఎగరడం, చేపలా నీటిలో ఈదడం నేర్చుకున్నాడు కాని, మనిషిగా భూమిమీద బతకడం నేర్చుకోలేదు.



బెర్ట్రాండ్ రస్సెల్

## ప్రజావాక్కు



### మద్యం మహమ్మారిని అరికట్టాలి

మద్యం మహమ్మారిని అరికట్టకపోతే మరెన్నో ప్రమాదాలు జరిగిప్రాణాలు గాలిలో కలిసిపోతాయి. విశాఖపట్నం హార్బర్‌లో బోటు ప్రమాదం మద్యంపార్టీలో ఒక వ్యక్తి మద్యం తాగి విచక్షణారహితంగా కాల్చిన సిగరెట్ వేరే బోటుపైకి విసరడంతో మంటలు చెలరేగి వారి నిర్లక్ష్యానికి మూల్యంగా కోట్ల నష్టం వాటిల్లింది. ఎక్కడైనా ఏదైనా సంఘటన జరిగినప్పుడు మీడియా మొదలుకొని అందరూ తెగ హడావిడి చేయడం, తర్వాత దాన్ని గురించి మరిచిపోవడం షరా మామూలే. అనుకోని సంఘటనలతో ప్రభుత్వానికి ఎక్స్‌గ్రేషియా రూపంలో కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతోంది. ప్రజాధనం ఈ రకంగా కూడా వృథాఅవుతోంది. రాజుల కాలంలో మొదలైన సురాపానం తర్వాత వైద్య చికిత్స సమయంలో మత్తుకోసం, ఆ తర్వాత తరాల్లో అది అలవాటలైన సారాపానంగా మారి మన దేశంలోని స్వదేశీ మద్యంతో బ్రిటిష్ వాళ్ల పుణ్యాన విదేశీ మద్యంతోడై నేటికి మద్యం సేవించేవారి సంఖ్య దేశవ్యాప్తంగా 50 శాతానికి దగ్గరవుతోంది.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### నోటాకు ప్రాధాన్యత

ఎన్నికలు అనేవి ప్రజాస్వామ్యానికి ప్రాణం లాంటివి. అలాంటి ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే మంచి అభ్యర్థులను ఎన్నుకోవడం పౌరుల కనీస బాధ్యత. కానీ రాజకీయపార్టీలు నేరచరితులు, కులం,మతం, డబ్బు, అధికారం వంటి విషయాల ప్రాతిపదికంగా ఎన్నికల్లో అభ్యర్థుల్ని నిలబెడుతున్నాయి. పోటీలో ఉన్న అభ్యర్థుల్లో ఎవరూ నచ్చలేదని తెల్పడానికి నోటా అనే ఆప్షన్ ఉన్నప్పటికీ నోటాను ఒకఅభ్యర్థిగా పరిగణించడంలేదు. నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చినప్పటికీ పోటీచేసే అభ్యర్థులలో ఎవరికి ఎక్కువ ఓట్లు వస్తే వారిని ఎన్నికైనట్లు ప్రకటిస్తున్నారు. ఇలా నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థిని గెలిచినట్లుగా ప్రకటించడం అసలైన ప్రజాస్వామ్యం అనిపించుకోదు.

-శాగ శ్రీనివాస్, చిన్నపెండ్యాల, జనగామ జిల్లా

### అతివిశ్వాసం పనికిరాదు

తెలంగాణలో బిఆర్‌ఎస్ మూడోసారి గెలుస్తోందని కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అవుతున్నారని ప్రతి ఎన్నికల సభలోనూ చెప్పుకుంటున్నారు బిఆర్‌ఎస్ నాయకులు. అయితే ముందు ముందు ఏం జరగనుందో ఓటరు మనసులోఏముందో ఎన్నికల సమయం వచ్చేసరికి పరిస్థితులు ఎవరికిఅనుకూలంగా ఉంటాయో ఎవరుచెప్పగలరు! .

- ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ప్రచార రథాలకు విరామం

నెలరోజుల నుండి ప్రతి ప్రచారరథం వారి అభిమాన నాయకుని గొప్పతనం వివరిస్తూ, పోటీలోఉన్న అభ్యర్థి ప్రత్యేక పాటలను రూపొందించడం జరిగింది. ఉదయం ఆరు గంటల నుండి రాత్రి పదిగంటల వరకు ప్రచారంజోరుగా సాగింది. ప్రతి నియోజకవర్గంలో ప్రతి గ్రామం, ప్రతి మండల కేంద్రంలోని ప్రధాన వీధులలో విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగింది. కళాకారుల ప్రత్యేక ప్రచార రథాలు కళాకారులు చేసే ఆటపాటలు, కళారూపాలు, ప్రసంగాలు,ఓటర్లను ఆలోచింపచేశాయి. ఏ గల్లికి వెళ్లినా ప్రచార రథాల పాటలు ఆటలు వివిధ వాహనాలకు ప్రత్యేకంగా రూపొందించిన పోటీ చేస్తున్న అభ్యర్థుల ఫొటోలు, రాష్ట్రస్థాయి నాయకులు, జాతీయస్థాయి నాయకుల ఫొటోలతో కూడిన ఫ్లెక్సీలు, ఆయా రాజకీయ పార్టీలు ఎన్నికల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఎన్నికల మేనిఫెస్టోతో కూడిన పోస్టర్లు, బ్యానర్లు ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయి. ఏదిఏమైనా ఏ నియోజకవర్గంలో ఏపార్టీ ఎవరిది విజయమో, ఎవరిది అపజయమోడిసెంబర్3న జరిగే ఓట్లలెక్కింపుగురించివేచి చూద్దాం.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

### ప్రలోభాలకు లొంగకూడదు

ఈనెల 30న తెలంగాణలో జరగబోయే ఎన్నికలు ప్రజల అయిదేళ్ల భవితవ్యాన్ని నిర్దేశించేవని గుర్తుంచుకోవాలి. గెలుపే లక్ష్యంగా కొన్నిపార్టీలు మద్యం డబ్బులను విచ్చలవిడిగా పంపిణీ చేసే పనిలో నిమగ్నమయ్యాయి. ఎన్నికలకు ముందు ఒక మాట, గెలిచాక ఒక మాట మాట్లాడే పార్టీల వల్ల కొన్ని వర్గాల ప్రజలు ముఖ్యంగా నిరుద్యోగ విద్యార్థులు వారి విలువైన కాలం కోల్పోయారు. ఉద్యోగశ్రేణిలో కొత్త రకం చేరకుండా పాలనలో నవ్యత రాదన్నసంగతి తెలియకుండా నాయకులు దశాబ్దకాలంగా ఉద్యోగార్థులను నియామకాల కోసం ఎదురు చూపులకే పరిమితం చేయడం శోచనీయం. సంక్షేమం,అభివృద్ధి అనేవి ప్రభుత్వానికి రెండుకళ్లు. ఈఎన్నికల్లో ప్రజలు విలక్షణ తీర్పు ఇవ్వాలి.

-సుగంధ శ్రీనివాస్, కరీంనగర్‌జిల్లా

### పెరుగుతున్న యాచకవృత్తి

ఈ మధ్యకాలంలో చాలా మంది సర్వాంగాలు సక్రమంగా ఉన్నా యాచక వృత్తిలోకి వచ్చేస్తున్నారు. ప్రధాన కూడళ్ల వద్ద,ట్రాఫిక్ సిగ్నల్స్‌పడినప్పుడు చిన్నారులు వాహనాల దగ్గరకు వచ్చి భిక్షాటనచేస్తున్నారు. ఇటువంటి చిన్నారులను సంబంధిత అధికారులు గుర్తించి, వసతి గృహాలకు తరలించాలి. వారికి చదువు చెప్పించి వారిని యాచకవృత్తి నుంచి బయటకు తీసుకురావాలి.

-షేక్ అస్లాం , శాంతినగర్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మేనిఫెస్టోల్లో కనిపించని 'అప్పులు'!

*రాష్ట్రంలో ఉన్న అప్పు ఎంత? అదనంగా వీటికోసం చేయాల్సిన అప్పుఎంత? వీటిని నెరవేర్చేం దుకు అవసరమైన నిధులను ఎలా సమకూర్చుతారు? వాటి పట్ల పార్టీలకు ఉన్నటువంటి విధానాలు ఏమిటి? ఈ కుప్పలు తెప్పలు అడ్డగోలుగా చేసే అప్పుల వల్ల ప్రతి మనిషి తలపై, భవిష్యత్తు తరంపై మోపబడుతున్న అప్పుభారం ఎంత? అనేటువంటి విష యాలను కూడా మేనిఫెస్టోలో ఎందుకు చేర్చరు? ఇవన్నీ ప్రజలకు తెలియాల్సిన అవసరం లేదా? ఈ విషయాల్లో అన్ని రాజకీయ పార్టీల ఆలోచన ధోరణి ఒకటే కదా? ఈ పార్టీలన్నీ ఒక్కతీరు ఆలోచనలతోనే ప్రజలను మభ్యపెట్టి ఎక్కువో, తక్కువో పైసలు పంచి అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తాయి. కానీ నిజంగా సమాజంలోని అసమానతలు పోగొట్టడానికి అందరికీ సమాన అవకాశాలు, అందరికీ గౌరవప్రదమైన జీవన ప్రమాణాల మేర జీవించే సౌకర్యాలను కల్పించడానికి కృషి చేయవు.*

వి. దిలీప్

రాష్ట్రమంతా క్రమంగా చలి పెరుగుతుంటే అంతే సమాంతరంగా నిత్యం వేడి కూడా పెరుగుతున్నది. కాకపోతే అది రాజకీయ వేడి. ఎన్నికల వేడి. కొన్ని కలలు, కోటి ఆశలతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణ మళ్లీ తనను తాను అవలోకించుకుంటున్నది. తనలోనే తాను మాట్లాడుకుంటున్నది. ఎందుకోసం ఈ బిడ్డలు ఇంతగా ప్రాణాలకు తెగించి కొట్లాడింద్రు అని. మొత్తం సమాజం ఒక నివురుగప్పిన నిప్పులా ఉన్నది. ఏ గొంతును తడిమినా పదేళ్లపాలన పట్ల నిరసన వేడి తగులుతున్నది. అట్లా అని కొత్త ప్రభుత్వంపైన ఆశావాహదృక్పథంలో ఏమీ లేదు. కొంత ఉపశమనం కోసం తండ్లాడుతున్నది. వీళ్లింతే, ఎవరో ఒకరులే కాసింత ఊపిరిపీల్చుకునే సమయమైనా కాసిన్నిరోజులు దక్కుతాయని, ఓటు వేయక తప్పదు కాబట్టి ఎవరో ఒకరు వారి మొఖాన పడేద్దాం అనే తలపుతో ఓట్లు వేస్తున్నారు. కానీ నిజంగా ఈ రాజకీయ పార్టీలు ఏవి కూడా సామాన్య ప్రజల జీవితాలను మరుస్తాయనే ఆశ ప్రజల్లో లేదు. వాటికి ఆయా రాజకీయ పార్టీల ఎన్నికల హామీపత్రాలే నిదర్శనం. అన్ని రాజకీయ పార్టీల మేనిఫెస్టోల్లో ఉన్న ఏకైక సాధారణ సూత్రీకరణ ఏదైనా ఉన్నదా అంటే అది సంక్షేమం పేర డబ్బు పంచడం. ఎక్కువో తక్కువో తేడాలు తప్పితే అందులో ప్రత్యేకతలు ప్రధాన రాజకీయ పార్టీలుగా ఉన్న ఏపార్టీ మేనిఫెస్టోలో లేవు. ప్రజల సుస్థిరాభివృద్ధికి, గౌరవప్రదమైన జీవనానికి అవసరమైన ప్రణాళికలను ఏ పార్టీ అయినా చూపిస్తదేమో అని వెతికితే కూడా దొరకని స్థితి ఉన్నది. డబ్బులు పంచడాన్నే సంక్షేమంగా చూపించే స్థితికి దిగజారిన రాజకీయ పార్టీలన్నీ ప్రజల తక్షణ ప్రయోజనాల, అవసరతలను, బలహీనతలను ఆసరాగా చేసుకుని డబ్బుపంపిణీతో అధికారంలోకి రావడానికి ప్రయత్నం చేస్తున్న వారందరూ ఎన్నికంటే ఓటరు స్లిప్పులు లెక్కలు మాత్రమే చూస్తున్నారు కానీ ఆ స్లిప్పులకు ఒక విలువ ఉంటుందని, వాటిని కలిగిన ఉన్న మనుషులకు కొన్ని విలువలు, హక్కులు ఉంటాయని వాటికి దఖలు పడి పనిచేయడమే ప్రజాప్రతినిధులుగా తమ పని అనే విషయాన్ని విస్మరించి రాజకీయాలను పూర్తిగా వ్యాపార వస్తువుగా మార్చిన ఘనతమాత్రం నాయకులందరికీ దక్కుతుంది. ఇవ్వాలా ఏ రాజకీయ పార్టీ మేనిఫెస్టో ఏది చూసినా ఏమి కనపడుతుంది అంటే దానికిన్ని పైసలు ఇస్తాం, దీనికిన్ని పైసలిస్తాం అని అంకెల తేడా మాత్రమే తప్పా ఆలోచనల తేడా ఏమీ లేదు. నూటికి డెబ్బై శాతంపైగా నివసిస్తున్న గ్రామీణ జనాభాలో అధికశాతం మంది వ్యవసాయం, వ్యవసాయ కూలీల మీద ఆధారపడి వారి జీవితాలను కొనసాగిస్తున్నారు. ఏ వైపున ఏ ప్రకృతి విపత్తు వచ్చి ఆరుగాలం పడ్డ శ్రమను నీళ్లపాలు చేస్తుందో తెలియని భరోసా లేని రైతుల బతుకులకు నిజంగా కావల్సింది ఏమిటి? వీళ్ల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి పొందేటువంటి రైతు బంధో, మరే పేరుతోనో పొందే డబ్బులా లేక వారి పంటలకు పంట నష్టానికి బీమా కల్పిస్తే గౌరవంగా పరిహారం పొందే హక్కా? నిజంగా ఏది రైతుల శ్రమకు తగిన పరిహారాన్ని, గౌరవాన్ని ఇనుమడింపచేస్తుంది. కౌలు రైతులను గుర్తించమని కొందరు అంటుంటే కౌలు రైతులకు పైసలిస్తాం అని ఇంకొకరు అంటున్నారే కానీ పంట పండించుకునే ప్రతిరైతుకు మద్దతు ధర కల్పిస్తామని హామీ ఎవరి మేనిఫెస్టోల్లో మచ్చుకైనా కనపడటంలేదు ఎందుకని? ఎందుకంటే ఈ రాజకీయ పార్టీలన్నీ పని చేసేది వారి వారి అనునాయ దళారీ బంటుల కోసమే. ఇవ్వాలా ప్రతి పేద కుటుంబ సంపాదనలో నూటికి డెబ్బైశాతం డబ్బులను విద్య, వైద్యానికి ఖర్చు చేస్తున్నారు అనేది మనందరి అనుభవపూర్వక అవగాహన. రోగమొచ్చి దవాఖానలోపడితే ఇన్ని లక్షలు ఇస్తాం అంటున్నాయి. కానీ ఆ అనారోగ్యజీవి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తిరిగి వచ్చేదాకా ప్రభుత్వాల బాధ్యత అని అనట్లేదు ఎందుకు? ప్రభుత్వ వైద్యాన్ని బలోపేతం చేసి ప్రైవేట్ వైద్యాన్ని పరిమితం చేస్తామని హామీ లేదు ఎందుకు? కార్పొరేట్ స్థాయిలో వైద్యాన్ని అందిస్తామని ప్రభుత్వ వైద్యాన్ని అవమానపరుస్తున్న



రాజకీయ నాయకులు నాణ్యమైన వైద్యం అందించడం మా ప్రభుత్వాల బాధ్యత అని మాట్లాడటం లేదు ఎందుకో? ఆలోచించండి. మళ్లీ విద్యావిధానంలో కూడా అందరిదీ ఒకటే భావజాలం. కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తామని అంటాయే కానీ అన్ని విద్యాసంస్థల్లో ఒకేరకమైన, నాణ్యమైన విద్యను అందిస్తామని హామీ ఇవ్వడం లేదు ఎందుకో? కోట్లకు కోట్లు రూపాయలనువారి అనుచర దోపిడీ విద్యావ్యాపారస్తులకు కట్టబెట్టడం కోసం తాపత్రయపడే పాలకులు ఫీజు నియంత్రణ చట్టాన్ని తయారు చేసి ప్రైవేట్ విద్యాదోపిడీదారులను కట్టడి చేయడం లేదు ఎందుకు? ఎందుకంటే ఇవ్వాలా మొత్తం ప్రభుత్వాలను నడిపేది ఈ విద్య, వైద్య వ్యాపారస్తులు కాబట్టి. ఇవన్నీ ఆలోచించి అంబేద్కర్ మహాశయుడు ఆనాడే అన్నాడు 'ఈ రాజకీయ నాయకులు మీకు అన్ని ఉచితంగా ఇస్తారు కానీ ఒక్క విద్య,వైద్యాన్ని మాత్రం ఉచితంగా ఇవ్వరు' అని ఒకేలా అని గనుక ఇస్తే ప్రజలందరూ చదువుకుని ప్రశ్నించే శక్తులుగా మారుతారు. రోగాలకు, నొప్పులకు పేదల సంపదను కార్పొరేట్ జలగలు పీల్చకుంటే సగటు కుటుంబంఆర్థిక బలిమితో ఆత్మగౌరవ జెండాలనెత్తుతారు. అలా చైతన్యంతో ఆర్థిక బలిమితో కూడిన ఆత్మగౌరవం కలిగిన ప్రజలుగా ఉంటే ఆయా పార్టీల వారి రాజకీయ క్రీడలు అంత సులభంగా సాగవనే పేదలకు ఈ రెండింటినీ అందివ్వకుండా జాగ్రత్తపడతారు మన పాలకులు. నిరుద్యోగ భృతిగా డబ్బులు ఇస్తున్నాం అంటున్నారు. కానీ అత్యధిక గ్రామీణ నిరుద్యోగాన్ని కలిగిన ఈ ప్రాంతంలోని వారికి ఉపాధి కల్పనపట్ల వారికున్న ప్రణాళికలు ఏమిటో ఏ రాజకీయ పార్టీ వారి మేనిఫెస్టోలో పెట్టలేదు. ఎందుకంటే ఉద్యోగాల కల్పన పట్ల ఈ పాలకులకు స్పష్టమైన అవగాహనలేదు. అసలు నిజంగా ఉన్నది ఉన్నట్టు మాట్లాడాలి అంటే ఉద్యోగాల నియామకం అనేది అన్ని పార్టీల అతిపెద్ద అబద్ధం. అత్యంత అసహ్యకరమైన విషయం ఏమిటంటే మొత్తంగా అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు యథేచ్ఛగా పారుతున్న మద్యపానం పట్ల మద్యపాన నియంత్రణ గురించివారి విధానాలను మేనిఫెస్టోల్లో ప్రకటించినవా? అవి ఎందుకు ప్రకటించలేదు అంటే అవన్నీ కూడా వారిచ్చిన డబ్బులు పంచే హామీల పథకాల అమలుకు ఈ మద్యపానం ద్వారా వచ్చే ఆదాయాన్ని నమ్ముకునే ఇచ్చినవి కాబట్టి. రాష్ట్రంలోని అన్నిరాజకీయ పార్టీలు ప్రజలను తాగుడుకు అలవాటు చేపించి కుటుంబాలను చిత్రం చేసే దౌర్భాగ్యం ఇవ్వాలా తెలంగాణ ఏపల్లెలో పోయినా కనపడుతున్నది. ఆ పార్టీ, ఈపార్టీ అనితేడా లేకుండా నిసిగ్గుగా ఎన్నికల్లో డబ్బులు పెంచడాన్ని సమర్థిస్తున్నవే. ఏ పార్టీ ఇచ్చినా తీసుకోండి అని ప్రోత్సహిస్తున్నారు కానీ అసలు డబ్బులు ఎందుకు పంచుతున్నారో అని ప్రశ్నించమని ఏ పార్టీ చెప్పడం లేదు. ఎందుకంటే అన్ని రాజకీయ పార్టీలు ఒకేతానులో ముక్కలు. ఇక్కడ అసలు ఒక ముఖ్య విషయాన్ని ప్రస్తావించాలి. ఎన్నికల్లో మేమిచ్చే హామీలు అమలు చేయకుంటే, మేనిఫెస్టోలో చేర్చిన అన్ని వాగ్దానాలను నెరవేర్చకుంటే ప్రజలు మమ్ములను బాహాటంగా నిలదీస్తే ప్రజలపై నిర్బంధాన్ని, బలప్రయోగాన్ని మోపమని ఏ రాజకీయ పార్టీ వారి మేనిఫెస్టోలో పెట్టలేదు ఎందుకు?కనీసంగా పబ్లిక్ మీటింగ్‌లలో కూడా ఆ ప్రస్తావన తీసుకురారు ఎందుకు?సంక్షేమం పేరు మీద ప్రభుత్వాలు ప్రకటిస్తున్న డబ్బులు పంచే పథకాలకు ఎంత ధనం అవసరమవుతుంది. ఇప్పటికీ ఈ రాష్ట్రంలో ఉన్న అప్పు ఎంత? అదనంగా వీటికోసం చేయాల్సిన అప్పుఎంత? వీటిని నెరవేర్చేందుకు అవసరమైన నిధులను ఎలా సమకూర్చుతారు? వాటి పట్ల పార్టీలకు ఉన్నటువంటి విధానాలు ఏమిటి? ఈ కుప్పలు తెప్పలు అడ్డగోలుగా చేసే అప్పుల వల్ల ప్రతి మనిషి తలపై, భవిష్యత్తు తరంపై మోపబడుతున్న అప్పుభారం ఎంత? అనేటువంటి విషయాలను కూడా మేనిఫెస్టోలో ఎందుకు చేర్చరు? ఇవన్నీ ప్రజలకు తెలియాల్సిన అవసరం లేదా? ఈ విషయాల్లో అన్ని రాజకీయ పార్టీల ఆలోచన ధోరణి ఒకటే కదా? ఈ పార్టీలన్నీ ఒక్కతీరు ఆలోచనలతోనే ప్రజలను మభ్యపెట్టి ఎక్కువో, తక్కువో పైసలు పంచి అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తాయి. కానీ నిజంగా సమాజంలోని అసమానతలు పోగొట్టడానికి అందరికీ సమాన అవకాశాలు, అందరికీ గౌరవప్రదమైన జీవన ప్రమాణాల మేర జీవించే సౌకర్యాలను కల్పించడానికి కృషి చేయవు. ●

# అడవుల సంరక్షణ అందరి బాధ్యత

దుంగ జయరాం

అడవుల నిర్మూలన వలన, వాతావరణం ప్రతికూలత వలన, మానవుని చర్యల వలన సారవంతమైన భూమి బంజరు భూమి అంటే ఏ పంటలూ పండడానికి వీలు లేకుండా పోవడాన్ని ఎడారీకరణ అని అనొచ్చు. ఒక ప్రాంతంలో ఎక్కువ కాలం వర్షాలు కురవకపోవడం వలన ఆ ప్రాంతంలో పండవలసిన పంటలు పండకపోతే దానిని కరవు అంటారు. ఎడారీకరణ, కరవు రెండూ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. వాతావరణంలో వచ్చిన ఆకస్మిక మార్పులు, పశువులకు, ఇతర జంతువులకు మేత కొరకు ఎక్కువ పచ్చికను ఉపయోగించుకోవడం, అటవీ నిర్మూలన, సహజ వృక్ష సంపదను తొలగించడం, ఒక ప్రాంతంలో ఒకే పంటను దీర్ఘకాలికంగా పండించడం వంటి కారణాలు వలన నేల ఎడారీకరణ, కరవులు ఏర్పడతాయి. ఐక్యరాజ్యసమితి దగ్గర ఉన్న సమాచారం ప్రకారం ప్రపంచవ్యాప్తంగా రెండువేల సంవత్సరం నుండి కరవులు 29 శాతం పెరిగింది. 2.3 బిలియన్ల మందికి తాగడానికి మంచినీరు లేదు. 2040 సంవత్సరం నాటికి 25శాతం పిల్లలు నీటి కొరతను ఎదుర్కొంటారు. 2050సంవత్సరం నాటికి ప్రపంచ జనాభాలో 75 శాతం మంది కరవులకు లోనవుతారు. ఇక మనదేశానికి సంబంధించి మొత్తం భౌగోళిక ప్రాంతం 328.72 మిలియన్ హెక్టార్లలో 29.7 శాతం అంటే సుమారు 97.85 మిలియన్ హెక్టార్ల విస్తీర్ణం భూమి క్షీణతకు గురైంది. నీతి ఆయోగ్ ప్రకారం ప్రతీ సంవత్సరం 12 మిలియన్ హెక్టార్ల విస్తీర్ణం (నిమిషానికి 23 హెక్టార్లు) కరవు, ఎడారి కారణంగా నష్టపోతున్నాయి. ఇక్కడ 20 మిలియన్ టన్నుల ధాన్యం పండించవచ్చు. రాజస్థాన్‌లో 21.23 హెక్టార్ల ఎడారి భూమి ఉండగా, మహారాష్ట్ర, గుజరాత్‌లో వరుసగా 14.3 మిలియన్ హెక్టార్లు, 1.02 మిలియన్ హెక్టార్లు క్షీణించిన భూమి ఉంది. ఇస్రో స్పేస్ అప్లికేషన్ సెంటర్ నివేదిక ప్రకారం భారత్‌లో 90 శాతం రాష్ట్రాల్లో ఎడారీకరణ విస్తరించింది. దీంతో వ్యవసాయ రంగం కుదేలైపోతోంది. భారత్‌లో మొత్తం 29 రాష్ట్రాలకు గాను 26 రాష్ట్రాల్లో గత పదేళ్లలో ఎడారి ప్రాంతం బాగా పెరిగింది. రాజస్థాన్, ఢిల్లీ, గోవా, మహారాష్ట్ర, జార్ఖండ్, నాగాలాండ్, త్రిపుర, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో రోజురోజుకీ సారవంతమైన భూములు తగ్గిపోతున్నాయి. మిజోరంలో లంగ్లే ప్రాంతంలో నేల పెలుసుబారడం మరీ ఎక్కువగా పెరిగిపోతోంది. 5.8 శాతంగా ఇది ఉంది. 2003-11 మధ్యలో అత్యధికంగా 1.8 మిలియన్ హెక్టార్ల భూమి ఎందుకూ పనికిరాకుండా పోయింది. ఆంధ్రప్రదేశ్ 14.35 శాతం, తెలంగాణలో 31.40శాతం భూములు నిరుపయోగంగా మారాయి. ఎపిలో అనంతపురం ఉమ్మడి జిల్లా, తెలంగాణలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో అధికంగా ఎడారీకరణ జరుగుతోంది. ఈ ఎడారీకరణ, కరవుల వలన వృక్షసంపద నాశనం అవుతుంది. నేల కోతకు గురవుతుంది. నేల వంధ్యత్వంలోకి లోనవుతుంది. నీటి కాలుష్యం, కొన్ని రకాల జాతులు అంతరించిపోయి ప్రకృతి జీవవైవిధ్యాన్ని కోల్పోతుంది. పేదరికం పెరుగుతుంది. వలసలు ఎక్కువవుతాయి. ఆహార భద్రత సమస్యలు ఏర్పడతాయి. దేశ ఆర్థికాభివృద్ధి జరగదు. అందుకే అడవులను కాపాడుకోవాలి. వృక్షాలను పెంచడం, పచ్చదనం పెంపు, వర్షం నీరు నదులు సముద్రాలలో కలసిపోకుండా చెక్ డ్యామ్‌లను నిర్మించి నీటి వనరులను సంరక్షించాలి. నేల స్థిరీకరణ కోసం షెల్టర్ బెల్టులను, ఉడ్లాట్‌లను ఉపయోగించాలి. భూసార పరిరక్షణ, జీవ వైవిధ్యం పెంపుతో పాటుగా వ్యవసాయ భూములలో గృహాలు, పెద్దపెద్ద భవనాలు నిర్మాణాలు చేయకూడదు. పరిమితికి మించి వ్యవసాయ బోర్లు తవ్వకూడదు. ●

# ఉచితాలతో సాధించే అభివృద్ధి ఎంత?



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

ఉచితాల మేనిఫెస్టోలతో ప్రజలను ఓటు అడిగితే మన పాలకులు దేశంలో చేపట్టబోయే ఆర్థిక అభివృద్ధి వ్యూహం ఏది? ఆర్థిక వృద్ధి ప్రక్రియలో ప్రజలను ఎలా కలుపుకొని పోతారు అనేది కదా ముఖ్యం. తద్వారా రేపు ప్రజలు ఉచితాల కోసం ఎదురు చూడని పరిస్థితి ఏర్పడాలి కదా. దేశం స్వయం సమృద్ధి సాధించాలి కదా. తద్వారా ప్రజలు ఉచితాలు మాకు ఎందుకని అనాలి కదా. ఉచితాల వలన మనిషి ఆధారపడి జీవించే అలవాటుపోవాలి. సంక్షేమ పథకాల ద్వారా పేదలను స్వతంత్రులను చేస్తాయి. ఐదుట్రిలియన్ డాలర్ల అభివృద్ధి పథంలో ఉన్న భారత్‌లో ఉచితాలేంటి? ఈ స్థాయి జిడిపి దేశంలో ఉంటే ప్రజలకు అందే తలసరి ఆదాయం ఎంత? తలసరి ఆదాయం రీత్యా మనదేశం ప్రపంచంలో 194 దేశాలలో 142 ర్యాంకు అనే దానిని ఎలా అర్థంచేసుకోవాలి. అంటే జిడిపి అందరిదీ కదా. కొందరిదేనా. నేడు దేశంలో ఒక శాతం ధనికులు 41 శాతం దేశ సంపదను కలిగి ఉండగా కింది భాగంలో ఉన్నపేదలు 50 శాతం కేవలం మూడు శాతం సంపదనే పొంది ఉన్నారు. మనదేశం ఒకవైపు బిలియనీర్ల రాజ్యంగా మరోవైపు నిరుపేదలు అధిక సంఖ్యలో ఉన్న దేశంగా ఉంది. వాళ్ల ఇన్‌క్వాలిటీ రిపోర్టు ప్రకారం 2022 ప్రపంచ పేదల 1/4వంతు పేదలు మనదేశ ప్రజలే. అంతేకాకుండా ఈ ప్రపంచంలో ఎక్కువగా ఆదాయ అసమానతలు ఉన్న దేశం కూడా మనదే. అమెరికా కన్నా బ్రిటన్, జపాన్, జర్మనీ, సౌత్‌ఆఫ్రికా కన్నా ఎక్కువ ఆదాయ అసమానతలు మనదేశంలోనే ఉన్నాయి. నేడు దేశాభివృద్ధిలో అందరి భాగస్వామ్యం లేనందున రిజర్వేషన్ల కోసం వెనుకబడిన వర్గాలు తాము నిరుపేదలుగా ఉన్నామని, ఆర్థికంగా అత్యంత అసమానతలతో వెనుకబడి ఉన్నామని తలచుకుంటున్నారు. సామ్యవాద తరహా సమాజాన్ని నిర్మించుకోవాలని ఆనాటి పాలకులు కాంక్షించినా అలాంటి అభివృద్ధి వ్యూహాన్నిగాని, అందరిని కలుపుకొని పోయే అభివృద్ధి గాని జరగనందున నేడు కొందరు బాగా వెనుకబడిన వర్గాలుగా మిగిలినందున కొన్నికులాలే ఆధిపత్యం చేస్తూ దేశాన్ని ఏలిన కారణంగా నేడు 75 యేళ్ల తర్వాత కులగణన అవసరమని తెలుస్తున్నది. తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ కులాల వారి వృద్ధి వ్యూహాన్ని ఆచరించి ఉంటే నేడు ఈ పరిస్థితి దాపురించి ఉండేది కాదని కొందరు సామాజిక శాస్త్రవేత్తల వాదన. నేడు అశేష ప్రజానీకం ఆకలితో ఉన్నదేశం మనది గ్లోబల్ హంగర్ ఇండెక్స్‌లో 2023లో మొత్తం 125 దేశాలలో భారత్ స్థానం 111వదిగా ఉన్నదని తెలియచేశారు. మరి ఎవరు ఈ ఆకలి బాధలు అనుభవించుతున్నారు తెలుసుకోవాలి కదా? ఎవరు ఆకలితో నిద్రపోకూడదని ఉచితంగా ఐదు కిలోల బియ్యం



రాబోయే ఐదుసంవత్సరాలలో ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నయోజన ద్వారా నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ కింద 80 కోట్ల మందికి లబ్ధి చేకూర్చాలని గౌరవ ప్రధాని నిర్ణయించడం మంచిదే కానీ మరిదేనికి సంకేతం ఇది? అంటే ఇంతవరకు మనం సంక్షేమ రాజ్యాన్ని నిర్మించుకోలేదన్నమాట. సంక్షేమ రాజ్యం అంటే అందరికీ కనీస అవసరాలు లభించాలి. విద్య, ఉపాధి, తిండి, ఇల్లు ప్రతి మనిషికి ఉండాలి. ఆర్థిక వృద్ధికాదు ముఖ్యం అందరూ ఆదాయాలు పొందాలి. దేశంలో ఆర్థిక అభివృద్ధితోపాటు ఉద్యోగాలు పెరిగితే అది వెనుకబడిన వర్గాల వృద్ధి ప్రక్రియలో మమేకం చేయగలిగితే వారికి ఆదాయాలు దక్కితే దానిని ఆర్థిక అభివృద్ధి అంటారు. ఉద్యోగాల కోసం యువత విదేశాల బాటలో ఉన్నారు. స్వతంత్ర భారత్‌లో 75 సంవత్సరాల తర్వాత కూడా యువతకు ఉద్యోగాలు కల్పించలేక విదేశాలకు పంపే దుస్థితికి మనం తలదించుకోవాల్సిందే కదా? ఉండే చోట ఉపాధి దొరకక కూలీలు పక్క రాష్ట్రాలకు వలసపోతుంటే దేశంలో ఉపాధి దొరకని యువత లక్షలలో విదేశాలకు పరుగులు తీస్తున్నారు. అక్కడే సెటిల్ అయిపోతున్నారు. మనదేశంలో ఏముందిలే మన భవిష్యత్తు అనిబాధతో యువత ఉంది. ఉద్యోగాల కోసం రిజర్వేషన్ల కోసం దేశంలో 90 శాతంపైగా కులాలు వేచి ఉన్నారు. జనాభాలో 50 శాతంపైగా వెనుకబడినవర్గాల వారు ఉద్యోగాల రీత్యా పదవులు రీత్యా తమ వాటా తమకు దక్కనందున అత్యంత వెనుకబాటు తనంలో ఉండడం వలన ఇకవారికి ఉచితాలే గతి అయినందున పాలకులు దీనిని ఆసరాచేసుకొని లెక్కలేనన్ని ఉచితాలు ప్రకటించి దేశ పాలకులుగా ఆర్థిక వృత్తిని తమ గుప్పెట్లో పెట్టుకొని సింహభాగం ఆదాయాన్ని దక్కించుకొని 90శాతం జనాభాను పేదరికంలోకి నెట్టివేసి వారికి ఉచితాలు కల్పించుతూ మనదేశం ప్రపంచంలో జీడీపీరీత్యా నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థని మురిసిపోవడం విచిత్రమైన అసాధారణమైన పరిస్థితి. నిరుద్యోగంతో ఆర్థిక అసమానతలతో సంపద కేంద్రీకరణతో పెరిగిన జీడిపి ఎవరికోసం? ఆర్థిక వ్యవస్థ అంతా ప్రైవేట్‌రంగం వైపుగా రైళ్లు విమానాలు ఓడరేవులు విద్యుత్ శక్తి ఇలా ముఖ్యమైన రంగాలు ప్రైవేట్‌పరం చేశారు. నీళ్లు భూమి ప్రకృతి అంతా ప్రైవేట్‌పరం పెట్టుబడులు మా దగ్గర లేవని పాలకులు ప్రైవేట్ పెట్టుబడిదారులను ప్రోత్సహించే ప్రక్రియ ఇది అంటున్నారు. ధనికుల దగ్గర డబ్బు పేదలకు ఏమో ఉచితాలు. భారత్ బ్రిటిష్ రాజ్యం నుంచి బిలీనియ రాజ్యాంగ మారిందేమో అని అనుమానం రాక మానదు. ఆహార భద్రత స్థిర నివాసం లేనివారు దేశంలో పెరిగిపోవడం ప్రపంచ దేశాలలో ఇండ్లు లేని వారి రీత్యా మనదేశం స్థానం ఆరవది. ఆకలితో ఉండడంగానీ, ఇండ్లు లేకపోవడం కానీ డబ్బులు లేకనేకదా? దేశంలో కావాల్సి నన్ని ఆహార ధాన్యాలు ఉన్నాయి. ఇండ్లు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ రంగాన్ని పట్టణ ప్రాంతంలో చిన్న కుటీర పరిశ్రమలను నిర్లక్ష్యం చేయడంవలన అల్పాదాయాలు ఆకలి,దేశంలో విలయ తాండవం చేస్తున్నది. పేరుకేమో మన ఆర్థికవ్యవస్థ 3.75 ట్రిలియన్ డాలర్లు నెలసరి ఆదాయం ఏమో 2022-23లో 98374 రూపాయలు. ఇవి ప్రభుత్వ లెక్కలు. మరి దేశంలో ఆకలి ఎందుకు ఉన్నది ఇల్లు లేనివారు ఎవరువారే కదా వెనుకబడిన వర్గాలు వెనుకబడిన కులాలు. అందుకే నేడు 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో కులగణన అవసరం ఏర్పడింది. వారి ఆర్థిక సామాజిక స్థితిగతులను అంచనా వేసే ప్రయత్నం జరగాలి. ●

# ఎస్ఆర్ఎం వర్సిటీ వీసి మనోజ్ అరోరాకు 'భాస్కర్ అవార్డు'

### --రిమోట్ సెన్సింగ్ రంగంలో అందించిన విశేష సేవలకు గుర్తింపు

మంగళగిరి,నవంబర్ 28,ప్రభాతవార్త : ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వైస్ చాన ్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా కు సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో అత్యున్నతమైందిగా పేరున్న ప్రతిష్ఠాత్మక భాస్కర్ అవార్డు లభించింది.అంతరిక్ష పరిశోధనల్లో పేరున్న ఇండియన్ సొసైటీ ఆఫ్‌రిమోట్ సెన్ ్సింగ్ అవార్డును ప్రకటించింది.సొసైటీ వార్షిక సమావేశం సందర్భంగా మంగళవారం మధ్యాహ్నం పూణేలో ఏర్పాటుచేసి జాతీయ స్థాయి సదస్సులో ఈ పురస్కారాన్ని ప్రధానం చేశారు.కేంద్ర భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ మాజీ కార్యదర్శి డాక్టర్ శైలేష్ నాయక్,నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్

### -అవార్డు కింద రూ.2లక్షల నగదు,జ్ఞాపిక,ప్రశంసాపత్రం

ప్రెసిడెంట్ డాక్టర్ ప్రకాశ్ చౌహాన్ చేతుల మీదుగా విసి మనోజ్‌కుమార్ అరోరా అవార్డును అందుకున్నారు.ఆయన చేసిన సేవలకు గుర్తింపు భాస్కర్ అవార్డును అందజేస్తున్నామని ఇండియన్ సొసైటీ ఆఫ్ రిమోట్ సెన్సింగ్ ప్రకటించింది.ఇప్పటివరకు ఈ అవార్డును ప్రస్తుత ఇస్రో చైర్మన్ డాక్టర్ సోమనాథ్,మాజీ చైర్మన్లు డాక్టర్ రాధాకృష్ణన్,డాక్టర్ కిరణ్‌కుమార్,డాక్టర్ శివన్ వంటి ప్రముఖులు అందుకున్నారు.అంతరిక్ష రంగంలో విశేషమైన సేవలందించిన ప్రముఖులతో పాటు తనకు కూడా ప్రతిష్ఠాత్మకమైన భాస్కర్ అవార్డు లభించడం ఆనందంగా ఉందని విసి మనోజ్‌కుమార్‌అరోరా పేర్కొన్నారు.తన గురువులు,విద్యార్థులకు ఈ అవార్డును అంకితం చేస్తున్నానని డాక్టర్ మనోజ్ కుమార్ అరోరా పేర్కొన్నారు.

## సోషల్ వర్క్ విభాగంలో హెచ్ఐవిపై అవగాహన

ఆచార ్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు28, ప్రభాతవార్త: వర్సిటీలోని సోషియాలజీ అండ్ సోషల్‌వర్క్ విభాగంలో మంగళవారం ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విభాగాధిపతి ఆచార్య వి.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉన్న వివిధ రకాల రుగ్మతలను రూపుమాపేందుకు విద్యార్థులు అన్ని అంశాలపై పట్టు సాధించాలన్నారు. సామాజిక శాస్త్ర విద్యార్థులు సామాజిక బాధ ్యతలను గుర్తెరగాలన్నారు. మంగళగిరికి చెందిన మారుతి మహిళా సొసైటీ ప్రోగ్రాం ఆఫీసర్ సిహెచ్.వి.




సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎయిడ్స్‌వంటి వ్యాధిపై తీసుకోవల్సిన జాగ్రత్తలు, వ్యాధి సోకిన వారిపట్ల చూపాల్సిన ఉదారతను విద్యార్థులకు వివరించారు. వీటన్నింటికి మించి మానసికస్థైర్యాన్ని ఎవ్వరు కోల్పోకూడదని సూచించారు. అనంతరం మారుతీ మహిళా సొసైటీతో ఏఎన్‌యు సోషల్‌వర్క్ విభాగం ఎంఒయు కుదుర్చుకుంది. ఈ కార్యక్రమంలో విభాగం అధ్యాపకులు ఆచార్య ఎం.త్రిమూర్తిరావు, ఆచార్య కె.ధనలక్ష్మీ, ఆచార్య సరస్వతీ రాజు అయ్యర్, అతిథి అధ్యాపకులు డాక్టర్ రాజ్‌కుమార్, పరిశోధకులు రాజేష్, స్వరూప్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీ కేసుల పరిష్కారానికి 9న లోక్ అదాలత్

మైలవరం, నవంబరు 28, ప్రభాతవార్త: రాజీపడటానికి అవకాశం ఉన్న సివిల్ క్రిమినల్ కేసులు పరిష్కారం చేసుకునేందుకు కక్షిదారులు లోక్‌అదాలత్ ఉపయోగించుకోవాలని మైలవరం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి మద్దిబోయిన శైలజ పిలుపునిచ్చారు. మంగళవారం మైలవరం కోర్టు ఆవరణలో జరిగిన న్యాయవాదుల సమావేశంలో వారు మాట్లాడుతూ డిసెంబర్ 9న జరిగే



జాతీయ లోక్ అదాలత్ న్యాయవాదులు, పోలీసులు, కక్షిదారులు సహకారంతో ఎక్కువ కేసులు రాజీపడటానికి అవకాశం ఉందని తెలిపారు. సమావేశంలో మైలవరం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బుద్దవరపు వెంకట్రావు, న్యాయవాదులు పజ్జూరు రామకృష్ణ, ఓర్సు శ్రీనివాసరావు, మధు ఆంజనేయులు, గోనెగంటి శ్రీనివాసరావు, రావూరి రమేష్‌బాబు, ఎం.తనూజ్, దినేష్, శివ, మల్లిఖార్జునరావు, యువ మహిళా న్యాయవాదులు ఎం.దివ్యకీర్తి, నాగులూరి భావన పాల్గొన్నారు.

## మదర్‌థెరిసా చారిటబుల్ ట్రస్ట్ గౌరవ సలహాదారుగా శ్రీలత

మైలవరం, నవంబరు 28, ప్రభాతవార్త : మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధ నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో విజయవాడకు చెందిన ప్రవాస భారతీయురాలు మేక శ్రీలతను



ట్రస్టుకు గౌరవ సలహాదారుగా నియమించారు. ఆ క్రమంలో కోయసుద మాట్లాడుతూ ట్రస్టు ద్వారా జరుగుతున్న సామాజిక సేవల్లో ముఖ్యంగా మహిళ సాధికారత కొరకు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల యందు ఆశక్తితో అమెరికాకు చెందిన నార్త్ సౌత్ ఫౌండేషన్‌కి లైజన్‌గా ఉన్న మేక శ్రీలత సమాజ సేవ చేయాలనే ఆశయంతో ట్రస్టు నియమ నిబందనలకు లోబడి ఆశయాలకు అనుగుణంగా రెండ సంవత్సరాల పాటు గౌరవ సలహాదారుగా కొనసాగుతారన్నారు. ఆ క్రమంలో ప్రవాస భారతీయురాలు శ్రీలత చరవాణి ద్వారా మాట్లాడుతూ నార్త్‌సౌత్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్ అవగాహనా కార్యక్రమంలో భాగంగా లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగి సమావేశానికి హాజరైన తర్వాత గూడూరు నాగిరెడ్డి సలహా మేరకు అక్టోబర్‌లో వినాయక చవితి మట్టి వినాయక ప్రతిమల పంపిణీకి వచ్చి, మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్‌ను సందర్శించిన సందర్భములో తెలిపిన ప్రకారం నా ఆశయానికి ప్రతీకగా నేడు ట్రస్టుకు గౌరవ సలహాదారుగా నియమించడం ఎంతో సంతోషదాయకమని, ట్రస్టు ద్వారా మైలవరం ప్రాంత అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## అనాథ చిన్నారికి కాలసాని దంపతుల ఆపన్నహస్తం

ఎ కొండూరు, నవంబరు 28, ప్రభాతవార్త :ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు క్రాస్‌రోడ్డు (అడ్డరోడ్డు) చైతన్యనగర్ కాలనీలో తల్లిదండ్రులను కోల్పోయి దిక్కుమొక్కులేక అనాదగా మిగిలిన గిరిజన లంబాడా కుటుంబానికి చెందిన చిన్నారి లిఖితకు ఎ కొండూరు ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, కాలసాని



చెన్నారావు (రాడ్) దంపతులు రూ.5వేలు తన స్వంత నగదును ఆ చిన్నారికి అందచేసి ఆ దంపతులు తమ ఉదార స్వభావాన్ని దాతృత్వాన్ని చాటుకుని మానవీయ విలువలకు అద్దం పట్టారు. చిన్నారి లిఖిత తల్లిదండ్రులు, బాణావతు పృధ్వీ రాజ్,నాగమణి దంపతులు ఈ మధ్య కాలంలో మృతి చెందడంతో ఒంటరిదైన చిన్నారి లిఖితకు మేమున్నామంటూ ఎంపిపి నాగలక్ష్మి, చెన్నారావు (రాడ్) దంపతులు స్పందించి రూ.5వేలు పోషణ ఖర్చులకు అందించడంతో పాటు భవిష్యత్తులో ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా మేము ఆ చిన్నారికి తోడుగా ఉంటామని ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు (రాడ్) దంపతులు ఆ చిన్నారి లిఖితకు భరోసా కల్పించడం పట్ల చైతన్యనగర్ కాలనీకి చెందిన గిరిజన లంబాడా కుటుంబాలు, ఇంకా ఇతర వర్గాల ప్రజలు చెమ్మగిల్లిన కళ్లతో ఆనందబాష్పాలు నింపుకొని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల గృహ సారధుల కన్వీనర్ దాసరి సతీష్, చిన్నబాబు, దందుగుల శివ తదితర వైసిపి శ్రేణులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'అభ్యాస వికలాంగులకు ఉత్తమ ఉపాధి'

విజయవాడ, నవంబర్ 28, ప్రభాతవార్త :అబ్యాస వైకల్యాలున్న వ్యక్తుల్లో ప్రత్యేక ప్రతిభను పెంచేందుకు, వారికి అర్థవంతమైన, స్థిరమైన ఉపాధిని అందించేలా అరోరా ను ప్రారంభిస్తున్నట్లు అమేజాన్ సంస్థ ప్రతినిథులు ఒక ప్రకటనలో తెలిపారు. ముంబై లోని కంపెనీ డోర్ డెలివరీ స్టేషన్‌లోని యువకుల బ్యాచ్‌లోని ప్రతిభను ఉపయోగించుకోవడంలో ఆటిస్టిక్, మేథో వైకల్యం సమ్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి వృత్తిపరమైన శిక్షణనిచ్చే ముంబై, ఢిల్లీ, బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్‌లలోని లాభాపేక్షలేని సంస్థ సోల్‌లోని ఏఆర్‌సితో కలిసి అమేజాన్ ఇండియా పనిచేసిన విజయవంతమైన ప్రారంభ కార్యక్రమాన్ని అనుసరిస్తామన్నారు.

# అమరావతి వార్త

### గుంటూరు వ్యవసాయ కమిషనర్ కార్యాలయం ఎదుట ఉద్రిక్తత

## భాజపా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ముట్టడి

గుంటూరు విద్య,నవంబర్ 28,ప్రభాతవార్త : భారతీయ జనతాపార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గుంటూరు వ్యవసాయ కమీషనర్ కార్యాలయాన్ని ముట ్టడించారు.ఈ సందర్భంగా కార్యాలయం ఎదుట ఉద్రుక్త పరిస్థితులు నెలకొన్నాయి.ఒక సందర్భంలో పోలీసులకు కిసాన్ మోర్చా నాయకులకు మధ్యలో తోపులాట జరిగింది.కార్యాలయ ప్రధాన గేట్లను తోసుకుంటూ కార్యాలయంలోనికి వెళ ్ళడానికి ప్రయత్నించిన నాయకులను పోలీసులు అడ్డుకున్నారు.ఈ సందర్భంగా పలువురు



నాయకులను నల్లపాడు పోలీస్టేషన్‌కు తరలించారు.అనంతరం విడుదల చేశారు.ఈ సందర్భంగా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి మీడియాతో మాట్లాడుతూ వ్యవసాయ కమీషనర్ కార్యాలయంలో వినతిపత్రం కూడా ఇవ్వకుండా ప్రభుత్వం అడ్డుకుంటుందని,పోలీసులు బూటుకాళ్ళతో రైతుల ఉద్యమాన్ని అణచివేయాలని ప్రభుత్వం భావిస ్తుందని వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేంతవరకు పోరాడతాం అని పేర్కొన్నారు.కరువు మండలాలు ప్రకటన చేయడానికి ప్రభుత్వానికి ఇబ్బంది ఏంటి అంటూ ప్రశ్నించారు.కిసాన్ మోర్చా కార్యకర్తలను పోలీసులు వేధించారని ఇరిగేషన్,వ్యవసాయ మంత్రులు వెంటనే రాజీనామ చేయాలని డిమాండ్ చేశారు.కిసాన్ మోర్చా ఆందోళన కార్యక్రమంలో బిజేపి జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్రకుమార్,గుంటూరు జిల్లా బిజేపి ఇన్‌చార్జ్ శ్రీనివాసరాజు,బిజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సురేందనాథ్‌రెడ్డి,పాకాలపాటి రవిరాజు,కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాండురంగ విఠల్,కిసాన్ మోర్చా గుంటూరు జిల్లా అధ్యక్షుడు తులిమిల్లి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## 'కాప్-28 సదస్సులో పరిష్కారం లభించేనా?'

గుంటూరు కల్చరల్,నవంబర్ 28,ప్రభాతవార్త : ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న వాతావరణ మార్పులు ఆందోళనకరంగా మారుతున్నాయని,నవంబర్ 30వ తేది నుంచి దుబాయ్ లో ప్రారంభం



కానున్న వివిధ భాగస్వామ్యదేశాల 28వ వాతావరణ సదసు ్స కాప్-28లోనైనా భూగోళం ఎదుర్కొంటున్న వాతావరణ,పర్యావరణ సమస్యలకు ఒక పరిష్కారం చూపుతుందని ఆశిద్దామని అవగాహన సంస్థ నిర్వహించిన సమావేశం అభిప్రాయపడింది.సమావేశంలో సీనియర్ సిటిజన్స్ నాయకులు ఆర్.వెంకటరత్నం మాట్లాడుతూ అమెజాన్ ప్రాంతం సైతం కరువుకోరల్లో చిక్కుకోవడం పరిస్థితి తీవ్రతకు నిదర్శనమన్నారు.విశ్రాంత అధికారి వివిఎస్ఎన్ మల్లేశ్వరరావు మాట్లాడుతూ ప్యారిస్ ఒప్పందంలో పేర్కొనన ఉష్ణోగ్రతను పరిమితం చేయడంలో ప్రపంచ దేశాలు విఫలమవుతున్నాయన్నారు.కార్యక్రమంలో ఇందుశేఖర్,అవధానుల హరి,సాయిరామ్ తదితరులు ప్రసంగించారు.

## స్కూల్ గేమ్స్‌లో జిల్లాకు రెండు స్వర్ణాలు

గుంటూరు స్పోర్ట్ ్స,నవంబర్ 28,ప్రభాతవార్త : ఆచార్య నాగార్జున యూనివర్సిటిలో నవంబర్ 23నుంచి 25వ తేది వరకు జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అథ్లెటిక్ పోటీల్లో గుంటూరు జిల్లా నుండి క్రీడా ప్రాధికార సంస ్థ బి.ఆర్.స్టేడియంలోని అథ్లెటిక్ శిక్షకుడు ఎస్.శివారెడ్డి దగ్గర శిక్షణ పొందుతున్న పి.హాసిని,జి.పావని లు 200,400 మీటర్ల,హైజంప్‌లో 2బంగారు,1రజిత పతకాలు సాధించారు.ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లోని లక్నోలో డిసెంబర్ 16నుంచి 20వ తేది వరకు జరిగే జాతీయ క్రీడల్లో పాల్గొనబోతున్న ఈ క్రీడాకారి ణులను,కోచ్ ఎస్.శివారెడ్డిని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ జి.వేంకటేశ్వరావు అభినందనలు తెలిపారు.

## క్లైమ్ సెటిల్‌మెంట్‌లో ఐసిఐసిఐ ముందంజ

విజయవాడ, నవంబర్ 28, ప్రభాతవార్త : ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో 97.9 శాతం అత్యుత్తమ క్లెయిం సెటిల్‌మెంట్ నిష్పత్తిని తమ సంస్థ సాధించిందని ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ప్రతినిథులు ఒక ప్రకటనలో తెలిపారు. తమ కస్టమర్లకు, వారి కుటుంబాలకు చేసిన వాగ్దానాలను నెరవేర్చడంలో తమ నిబద్దతను నిలుపుకున్నామన్నారు. సరైన డెత్‌క్లైం మొత్తాన్ని ఒకటి లేదా రెండు రోజుల్లో అందించామన్నారు.

## 'అవగాహన'లో జ్యోతిరావు ఫూలే వర్ధంతి

గుంటూరు కల్చరల్,నవంబర్ 28,ప్రభాతవార్త : కులంపేరుతో తరతరాలుగా,అన్ని రకాలుగా అణచివేతకు గురైన దళిత,బడుగు,బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడిన గొప్ప సంస్కర్త జ్యోతిరావు గోవిందరావు ఫూలే అని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు.కార్యక్రమంలో సీనియర్ ఇంజనీర్ ఎన్.సదాశివమ్ మాట్లాడుతూ సామాజిక తత్వవేత్తగా,ఉద్యమకారుడిగా,సంఘ సేవకుడిగా ఫూలే భారతదేశంలో కులవివక్షకు వ్యతిరేకంగా కొట్లాగి ప్రజానీకం కోసం పేద,అణగారిన అంటరాని ప్రజల హక్కుల కోసం చివరి శ్వాసవరకు పోరాటం చేశారన్నారు.కార్యక్రమంలో విద్యావేత్త,విశ్లేషకులు,ఆర్‌వి.సింగరయ్య,తదితరులు ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులరి ్పంచారు.

## 'మూడు వేరియంట్లలో హిమాలయన్'

విజయవాడ, నవంబరు 28, ప్రభాతవార్త : ప్రముఖ మోటార్ సైకిల్ తయారీ సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్ తన అడ్వెంచర్ మోటార్ సైకిల్ మౌంటెన్ పేరుతో కొత్త హిమాలయాన్‌ను లాంచ్ చేసింది. టిఎఫ్‌టి డ్యాష్ బోర్డుతో స్మార్ట్ ఫోన్ కనెక్ట్ చేసుకునే విధంగా ఈ మోటార్ సైకిల్‌ను అభివృద్దిలో గూగుల్‌తో కలిసి నావిగేషన్ చేయటం జరిగిందని సంస్థ పేర్కొంది.

## రజకుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టటం తగదు

### -రాష్ట్రటిడిపి బిసి సెల్ ఉపాధ్యక్షుడు కంచర్ల శ్రీనివాసరావు

గుంటూరు, నవంబర్28, ప్రభాతవార్త: రజక సంఘాల ముసుగులో కొందరు ప్యాకేజీల కోసం రజకుల ఆత్మగౌరవాన్ని వైకాపా నేతలకు తాకట్టు పెట్టట్టం తగదని రాష్ట్ర టిడిపి బిసిసెల్‌ఉపాధ్యక్షుడు కంచర్ల శ్రీనివాసరావుపేర్కొన్నారు. మంగళవారం కొరిటెపాడులో తన కార్యాలయంలోఆయన మీడియాతో మాట్లాడారు.. రజక సభ పేరుతో వైకాపా నేతల వద్ద ముడుపులు తీసుకుని సమావేశాలు, సభలునిర్వహించి టిడిపిపై ఆరోపణ చేయటం తగదని అన్నారు. రజక ఫెడరేషన్లు ఏర్పాటు చేసి నిధులనుకేటాయించిన ఘనత టిడిపిదే అనిరజకుల అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని అన్నారు.

## పూలే మార్గం అనుసరణీయం: వీసి

ఆచార ్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు28, ప్రభాతవార్త: మహాత్మా జ్యోతిరావు ఫూలే మార్గం అనుసరణీయం అని వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ అన్నారు. వర్సిటీలోని పూలే అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం పూలే 133వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వీసి రాజశేఖర్ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పూలే సంస్కరణలను విద్యార్థులకు, పరిశోధకులకు వివరించారు. అనంతరం పూలే అధ్యయన కేంద్రం నూతన విభాగాన్ని



వీసి ప్రారంభించారు. ఈ సందర్భంలో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ, పూలే అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ ఆచార్య ఎం.త్రిమూర్తిరావు, ప్రిన్సిపాల్స్ ఇ.శ్రీనివాసరెడ్డి. ఎ.ప్రమీళారాణి, పి.జాన్సన్, అధ్యాపకులు వి.వెంకటేశ్వర్లు, నూటా అధ్యక్షుడు బట్టు నాగరాజు, సిడిసి డీన్ ఆచార్య కె.మధుబాబు, ఆచార్య వి.రవికుమార్, డాక్టర్ సోమశేకర్, డాక్టర్ అబ్రహాం లింకన్, డాక్టర్ పూర్ణచంద్రరావు, ఆచార్య సరస్వతీ రాజు అయ్యర్, ఆచార్య ధనలక్ష్మీ, ఆచార్య అశోక్‌కుమార్, వికాస అధ్యక్షుడు టి.అనీల్‌కుమార్, కార్యదర్శి కావూరి శ్రీనివాసరావు, సిఇ బి.నర్సారెడ్డి, ఏసిఇ రెడ్డి ప్రకాశరావు, ఇంజనీర్ కుమార్ రాజు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కంకణాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## 'డ్వాక్రా ఎపిఎంపై చర్యలు తీసుకోవాలి'


పెదకాకాని,నవంబర్28ప్రభాతవార్త: పెదకాకాని మండలఎపిఎంపైఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని టిడిపిగ్రామ అధ్యక్షుడు కుక్కల మల్లిఖార్జునరావు కోరారు.మండలలో ఎపిఎంగావిధులు నిర్వహిస్తున్న రాజు ప్రభుత్వఉద్యోగిగా కాకుండా అధికారపార్టీకి తొత్తులా వ్యవహ రిస్తున్నారు.సమావేశంపేరుతో డోక్రాయానిమేటర్లను కార్యాలయానికి పిలిచి ప్రతిఒక్కరూ యానిమేటర్ పరిధిలోఉన్నగ్రూప్‌లీడర్ల,గ్రూప్‌సభ్యులువారి కులాలు మరియు సభ్యులభర్తల పేర్లు ఫోన్‌నెంబర్లను స్వీకరించాలని ఆదేశాలను జారీ చేయడంతో తీవ్రఆరోపణలకు దారితీసింది.సమాచారం తెలుసుకొని ప్రతిపక్షపార్టీనాయకులు అక్కడికి వెళ్ళగా ఏపిఎంవారి పట్ల దురుసుగా ప్రవర్తించారు.అతనివ్యవహారిశైలి బాధ్యతగల అధికారిగా కాకుండా అధికారపార్టినాయకుడిలా వ్యవహరిస్తున్నట్లు స్పష్టమవుతుందని.అయనకుతనపార్టీపట్ల ప్రేమఅభిమానం యానిమేటర్ల గ్రూప్‌సభ్యులని ఇబ్బంది కలగజేసేలా ఉన్నాయనిఆరోపించారు.ప్రభుత్వనిబంధనలకు విరుద్దంగా విధులు నిర్వహిస్తున్న ఎపిఎం రాజుపై ఉన్నతాధికారులువిచారించి విధులనుంచి తొలగించాలని కోరారు.ఎపిఎం కలిసిన ప్రతిపక్షపార్టీనాయకులు పెండ్యాలనాగసురేష్,పాగోలురాము,గోల్లపల్లి చిట్టిబాబు తదితరులు ఉన్నారు.

## అక్కినేని ప్రతిభా పురస్కారాలు

గుంటూరు కల్చరల్,నవంబర్ 28,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాయంలో డిసెంబర్ 1వ తేది సాయంత్రం అన్నమయ్య కళావేదికగా సాంస్కృతిక బంధు సారిపల్లి కొండలరావు సారథ్యంలో యువకళావాహిని నిర్వహణలో డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి సందర్భంగా అక్కినేని ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం నిర్వహిస్తున్నట్లు యువకళావాహిని అధ్యక్షుడు కళావాచస్పతి లంక లక్ష్మీనారాయణ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ సినీ నటులు అశోక్‌కుమార్,నటులు దర్శకులు సిహెచ్ రజితమూర్తి,ప్రముఖ వీణా విద్వాంసురాలు అంపెరాయిని భారతీదేవి,ప్రముఖ రంగస్థల టివి నటులు విడుదల సాంబశివరావు,డాక్టర్ ఎ.ఎన్.ఆర్.అభిమాన సంస్థల గౌరవాధ్యక్షుడు పి.సూరిబాబు,ప్రముఖ పద్యకవి,ఐనాల మలే ్లశ్వరరావు,సినీ చరిత్రకారులు ఎస్‌వి రామారావు ప్రతిభా పురస్కారాలకు ఎంపికైనట్లు తెలిపారు.సాంస్కృతిక కార్యక్రమాల్లో వీణారాగా చంద్రిక రామరాజు శ్రీనివాస్ అక్కినేని చిత్రాల వీణానాదం,అక్కినేని జైత్రయాత్ర డాక్యుమెంటరీ ప్రదర్శన ఉంటాయన్నారు.సమావేశంలో ప్రధాన కార్యదర్శి జి.మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త

ఎ కొండూరు, నవంబరు 28, ప్రభాతవార్త :ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు పట్టణంలోని నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని ఎమ్మెల్యే రక్షణనిధి ఆధ్వర్యంలో వైసిపి శ్రేణులు, నాయకులు మంగళవారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రక్షణనిధి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల అభ్యున్నతికి వారి విద్యాభివృద్ధికి



మహిళల ఉద్ధారణకు కృషి చేసిన ప్రముఖ సంఘసంస్కర్త సామాజిక తత్వవేత్త కుల వివక్షతకు వ్యతిరేకంగా సుమారు నాలుగు దశాబ్దాల పాటు సామాజిక ఉద్యమం మహాత్మా జ్యోతిరావు పూలే అని ఆయన సేవలను స్మరిస్తూ ఎమ్మెల్యే రక్షణనిధి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో తిరువూరు ఎఎంసి చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, జడ్పీటిసి మెంబర్ యరమల రామచంద్రారెడ్డి, విస్సన్నపేట జడ్పీటిసి మెంబర్ భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, కాలసాని నాగేశ్వరరావు, వైసిపి శ్రేణులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి


ఎ కొండూరు, నవంబరు 28, ప్రభాతవార్త :మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని ఎంపిపి కాలసాని నాగలక్ష్మి చెన్నారావుల ఆధ్వర్యంలో వైసిపి శ్రేణులు మంగళవారం చైతన్యనగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త అని, పూలే చూపిన బాటలో ప్రతిఒక్కరు నడుచుకోవాలని పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపిపి నాగలక్ష్మి, చెన్నారావు (రాడ్) అన్నారు. మాజీ సర్పంచ్ డి.సతీష్, డి.శివ తదితరులు పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## లుకేమియా బాధిత బాలుడిని సంపూర్ణ వైద్యం

విజయవాడ, నవంబర్ 28, ప్రభాతవార్త : లుకేమియా బాధితుడైన రెండేళ్ళ బాలుని తమ సంస్థ వైద్యులు ఉత్తమ వైద్యమందించి ప్రాణాపాయం నుండి కాపాడినట్లు విజయవాడలోని (ఆల్) అమెరికన్ అంకాలజీ ఇన్‌స్టిట్యూట్ అధినేతలు ఒక ప్రకటనలో మంగళవారం వెల్లడించారు. గత కొంతకాలంగా తరుచుగా జ్వరం రావడం, శ్వాస ఆడకపోవడం వంటి సమస్యలెదుర్కొన్న రెండేళ్ళ బాలుని పరీక్షించి అక్యూట్ లింపోబ్లాస్టిక్ లుకేమియా తో బాధపడుతున్నట్లు గుర్తించి అత్యుత్తమ వైద్యం అందించడంలో తాము విజయం సాధించామన్నారు.

## 'రాజధాని తరలింపు రాష్ట్ర భవిష్యత్తుకు శరాఘాతం'

విజయవాడ, నవంబరు 28, ప్రభాతవార్త : ఢిల్లీ రాజధానిగా పాలించిన ఢిల్లీ సుల్తానుల్లో 18వరాజు మహమ్మద్‌బిన్ తుగ్లక్ చరిత్రలో మరచిపోలేని విధంగా ఢిల్లీ నుండి 1200 కిలోమీటర్ల దూరంలోని



దౌలతాబాద్‌కు రాజదాని మార్చాలని తీసుకున్న మూర్ఖ నిర్ణయంతో ప్రజలు ఆకలి జబ్బులతో రోడ్ల మీద మరణించారని ఇపుడు ఏపి సిఎం కూడా అదే మార్గంలో పాలన చేస్తున్నట్లు అనిపిస్తోందని, ఎలక్షన్ ముందు అసెంబ్లీ సాక్షిగా అమరావతి రాజధానికి పూర్తి మద్దతు ప్రకటించి, అమరావతి ప్రాంతంలో ఇల్లు కట్టుకుంటున్న మొదటి రాజకీయ నాయకుడిని అని చెప్పి, 'మాట తప్పం.. మడమ తిప్పం..' అని పెద్దపెద్ద మాటలు చెప్పి ప్లేట్ ఫిరాయించడం, గద్దె నెక్కడానికి కీలక పాత్ర పోషించిన ఎస్సీల మీద ఆయన వంద జన్మల పగ ఉన్నట్లు అమరావతి రాజధాని ప్రాంతం కింద ఉన్న 5 ఎస్సీ అసెంబ్లీ నియోజక వర్గాలు, 1 ఎస్సీ పార్లమెంటు నియోజకవర్గాలు ఎస్సీలకు కేంద్రంగా ఉన్న అమరావతి రాజధాని ఆయనకు కంటగింపుగా మారిందని, కోర్టు చివాట్లు పెట్టినా మూడు రాజదానుల మూడు ముక్కలాట మొండిగా ఆడుతున్నారు. రాజదాని తరలింపుతో విశాఖపట్నాన్ని 'వినాశపట్నం'గా మార్చి విశాఖపట్నం భవిష్యత్తు మీద కోలుకోలేని దెబ్బయని, ప్రజలు 'వైఎస్ఆర్‌సిపి'కి ఓటుతో సమాధానం చెప్పాలని సమతా సైనిక్‌దళ్ రాష్ట్ర అధ్యక్షులు, హైకోర్టు అడ్వకేట్ పాలేటి మహేశ్వరరావు, మాజీ సైనికుడు పార్టీ ప్రధాన కార్యదర్శి పిల్లి సురేంద్రబాబు, రాష్ట్ర కార్యదర్శి సుధీర్ కుమార్, గన్నవరం నియోజకవర్గ అధ్యక్షులు గద్దె శ్రీకాంత్ సింధే కోరారు.

## 'యువగళం' ప్రభంజనాన్ని భరించలేకే జగన్ కొత్త కుట్రలు : ప్రత్తిపాటి

చిలకలూరిపేట,నవంబర్28,ప్రభాతవార్త: యువగళం పున: ప్రారంభం ప్రభంజనాన్ని తట్టుకోలేక ముఖ్యమంత్రి జగన్ కొత్త కుట్రలకు తెరలేపారని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, జోన్2 ఇన్‌ఛార్జ్ ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. మంగళవారం కాకినాడ జిల్లా టిడిపి కార్యాలయంలో నిర్వహించిన టిడిపి నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూ వ్యవహారాలు బూచిగా చూపి కొందరు తెలుగుదేశం పార్టీ నేతలను వైసిపిలో చేర్చుకోవాలని చూస్తున్నారని ప్రత్తిపాటి మండిపడ్డారు. పల్నాడు సహా రాష్ట్ర వ్యాప్తంగా చోటు చేసుకుంటున్న కొన్ని పరిణామాలే ఇందుకు నిదర్శనం అని ప్రత్తిపాటి తెలిపారు. ఓటమి భయంతో బిత్తరపోయిన జగన్ ఇక ఆఖరిమార్గంగా టిడిపి నాయకులను బెదిరించి లొంగదీసుకునే హీనమైన ఎత్తులకు పాల్పడుతున్నారని, వైసిపి ఇటువంటి కుట్రలకు తెరలేపిందన్నారు. ఈ సందర్భంగా పేరూరు శిబిరం వద్ద లోకేష్‌ను ప్రత్తిపాటి కలిసి పలు అంశాలపై చర్చించారు. అమలాపురం, ముమ్మిడివరం నియోజకవర్గాలలో పాదయాత్ర రూట్‌మ్యాప్, ఏర్పాట్లను లోకేష్‌కు వివరించారు. భట్నవిల్లిలో ఎస్సీ సామాజిక వర్గం "హలో లోకేష్" కార్యక్రమంలో భాగంగా యువజన విభాగం ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. అనంతరం కాకినాడ జిల్లా టిడిపి కార్యాలయంలో నియోజకవర్గాల ఇన్‌ఛార్జ్‌లు, ముఖ్యనేతలతో ప్రత్తిపాటి సమావేశమయ్యారు. కాకినాడలో జరుగు యువగళం పాదయాత్ర, రూట్‌మ్యాప్ తదితర అంశాలపై నేతలతో చర్చించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు బెయిల్ రద్దుకోరే హక్కు కూడా వైసిపికి లేదన్నారు. జగన్ ఎన్ని కుయుక్తులు పన్నినా అంతిమంగా ధర్మమే గెలుస్తుందని ప్రత్తిపాటి ధీమా వ్యక్తం చేశారు.



## 'సామాజిక దార్శనికుడు మహాత్మాజ్యోతిరావు పూలే'

చిలకలూరిపేట,నవంబర్28,ప్రభాతవార్త: బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికోసం మహాత్మా జ్యోతిరావుపూలే ఎనలేని కృషి చేశారని మాజీమంత్రి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జోన్ 2 ఇన్‌ఛార్జి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా భట్నవిల్లిలో జరిగిన జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమంలో ప్రత్తిపాటి ముఖ్య అతిథిగా పాల్గొని మహాత్మా జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన ప్రజల హక్కుల సాధన కోసం మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్నాక్యాంటీన్ సేవలు

చిలకలూరిపేట,నవంబర్28,ప్రభాతవార్త: పేదలకు పట్టెడన్నం పెట్టటమే లక్ష్యంగా ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నక్యాంటీన్ ద్వారా సేవలు నిర్విరామంగా కొనసాగు తున్నాయి. మంగళవారం కళ్యాణి సెంటర్‌లో నిర్వహించిన అన్నక్యాంటీన్ ద్వారా 645 మందికి భోజనవసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తిరుమలశెట్టి శ్రీనివాసరావు, జవ్వాజి బుచ్చిబాబు ఉదయ్‌శంకర్‌సింగ్, తదితరులు పాల్గొని సేవలు అందించారు.

## 'వినియోగదారుల రక్షణ చట్టంపై అవగాహన అవసరం'

చిలకలూరిపేట,నవంబర్28,ప్రభాతవార్త: వినియోగదారుల రక్షణ చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా విజిలెన్స్ కమిటి సభ్యుడు పిల్లి యజ్ఞ నారాయణ అన్నారు. మంగళవారం పట్టణంలోని శారదా జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరుగుతున్న మధ్యాహ్న భోజనపథకం అమలు తీరును ఆయన పరిశీలించారు. భోజన సదుపాయాలు, తీసుకొన వలసిన జాగ్రత్తలపై హెచ్‌యం రత్నజ్యోతికి సూచనలు, సలహాలు అందచేశారు. తదుపరి మధ్యాహ్న భోజనం సరిగా అందుతుందా లేదా, రుచికరంగా ఉంటుందా, లేదా అని తదితర విషయాలను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకొని సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం ఏంజెల్ ఫ్రైడ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ నిర్వహించిన వినియోగదారుల రక్షణ చట్టం పై జరిగిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా నారాయణ పాల్గొన్నారు. అనంతరం వినియోగదారుల రక్షణ చట్టం పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో సిఆర్‌పిఎఫ్ ఫోరం జిల్లా కార్యదర్శి మురికిపూడి ప్రసాద్ మాట్లాడుతూ ఐఎస్ఐ, అగ్‌మార్క్, బిఎస్ఐ హాల్‌మార్క్ తదితర అంశాల గురించి విద్యార్థులు అవగాహన కల్పించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట మండల విజిలెన్స్ కమిటి సభ్యుడు షేక్ షాముల్లా, వినియోగదారుల సంఘం సభ్యుడు పిల్లి రమేష్, పల్నాడు జిల్లా సిఆర్‌పి ఫోరం కార్యదర్శి రవినాయక్, సహాయ కార్యదర్శి విక్రం తదితరులు పాల్గొన్నారు.



## ఓటు నమోదుపై అవగాహన కార్యక్రమం



చిలకలూరిపేట,నవంబర్28,ప్రభాతవార్త: పట్టణంలోని నిఖిల డిగ్రీ కళాశాలలో మంగళవారం ఓటు నమోదుపై అవగాహన కార్యక్రమాన్ని ఓటరు నమోదు అధికారి జి వసంతబాబు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటు వేయడం పౌరులుగా మన భాద్యత అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జి సుజాత, డిప్యూటి తహసిల్దార్ ఎన్ రవికుమార్, నిఖిల కళాశాల ప్రిన్సిపల్, తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## జ్యోతిరావుపూలేకు ఎమ్మెల్సీ 'మర్రి' నివాళి



చిలకలూరిపేట,నవంబర్28,ప్రభాతవార్త: మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లో గల కాంగ్రెస్‌పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ వారి కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ పూలమాలవేసి నివాళులు అర్పిచారు. జిల్లా వైసిపి అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్, డిప్యూటి మేయర్లు డైమండ్‌బాబు, షేక్ సజీలా, గుంటూరు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ నూరి ఫాతిమా, కృష్ణబలిజ కార్పోరేషన్ ఛైర్మన్ కోలా భవాని, వైసిపి మహిళా విభాగం నాయకులు, పాల్గొన్నారు.

## పట్టణంలో జ్యోతిరావుపూలే వర్ధంతి కార్యక్రమాలు










చిలకలూరిపేట,నవంబర్28,ప్రభాతవార్త: పట్టణంలో పలు రాజకీయపార్టీలు, స్వచ్ఛందసేవాసంస్థలు, బిసి సంఘాలు మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించాయి. కెబి రోడ్‌లో ఉన్న జ్యోతిరావు పూలే కాంస్య విగ్రహానికి మహాత్మా జ్యోతిరావు పూలే చైతన్య సేవా సంఘం అధ్యక్షుడు ఉప్పాల భాస్కరరావు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న గర్భిణీ స్త్రీలకు పండ్లు, కాయలు, బ్రెడ్లు పంచిపెట్టారు. మారుబోయిన నాగరాజు, తెప్పలి కాసులు, గుంజి పద్మ, అన్నపురెడ్డి వెంకటేశ్వర్లు, నిడమానూరి హనుమంతురావు, దాసరి శ్రీనివాస్, పోలూరి ఆంజనేయులు, ఉండవల్లి కోటేశ్వరరావు, దాసరి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు. బిజెపి కార్యాలయంలో ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి, నియోజకర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు పొత్తూరి బ్రహ్మానందం, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు అన్నపరెడ్డి లక్ష్మణ్, డేవిడ్ తదితరులు మహాత్మా జ్యోతిరావుపూలేచిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయర్త తోట రాజారమేష్ ఆధ్వర్యంలో కెబి రోడ్‌లో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే కాంస్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. షేక్ సుభాని, పఠాన్ ఖాదర్‌భాషా, షేక్ మునీర్‌హసన్, లీలా కిషోర్, కూరపాటి శివశంకర్, కోట సాంబ, సుభాని, సూర్య, సాయిబుజ్జి, వెంకటస్వామి, జానీభాషా, మస్తాన్, పి సాయి, కరిముల్లా, ప్రసాద్, వెంకటేశ్వర్లు, శ్రీరామ్, మాబుసుభాని, మహమ్మద్ అలీ, జనసేన పార్టీ వీరమహిళ పెద్దింటి సుమలత తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. జాతీయ బీసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘ కార్యాలయంలో నియోజకవర్గ అధ్యక్షుడు మాదాసు పృధ్వీరాజ్ పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కొండ్రముట్ల నాగేశ్వరరావు, ఆలా శివ, కె నాగేశ్వరరావు, రాచపూడి వెంకట్, గుంజి బాజీ, శివాజి, మల్లా కోటేశ్వరరావు, సాయితేజ, శివయ్య, వెంకట్ తదితరులు నివాళులు అర్పించారు.

# పల్నాడు జిల్లా వార్త



## పూలే ఆశయసాధనకు వైకాపా కృషి : ఎమ్మెల్యే గోపిరెడ్డి



నరసరావుపేట, నవంబర్ 28 ప్రభాతవార్త : మహాత్మా జ్యోతిరావుపూలే ఆశయసాధనకు సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం, పార్టీ కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయం నుండి పెద్ద సంఖ్యలో బిసి నాయకుల ర్యాలీతో ఆయన జ్యోతిరావుపూలే విగ్రహం వద్దకు చేరుకొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే అని ఆయన దేశంలో విద్యాభివృద్ధికి కృషి చేశారన్నారు. ముఖ్యంగా మహిళా విద్య కొరకు ఆయన ఎనలేని సేవలను అందించారన్నారు. సిఎం జగన్ బిసిల రాజకీయ, ఆర్థిక అభివృద్ధికి విశేషమైన కృషి చేస్తున్నారన్నారు. వివిధ సంక్షేమ పథకాలతో పాటు కార్పోరేషన్లు ఏర్పాటు చేశారన్నారు. అదే విధంగా రాజ్యసభ, ఎమ్మెల్సీ, మంత్రివర్గంలోనూ సముచిత స్థానాన్ని కల్పించడం జరిగిందన్నారు. నరసరావుపేటలోనూ ఛైర్మన్‌లుగా, ఎంపిపిలుగా, కార్పోరేషన్ డైరెక్టర్లుగా బిసిలకు అవకాశం కల్పించామని ఎమ్మెల్యే గోపిరెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు.

## టిడిపి కార్యాలయంలో పూలేకు నివాళి

నరసరావుపేట, నవంబర్ 28 ప్రభాతవార్త : మహాత్మా జ్యోతిరావుపూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్ళాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఆయన 133వ వర్థంతి కార్యక్రమాన్ని స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే అట్టడుగు వర్గాలను చైతన్య వంతులను చేయడంలో ఎంతో కృషి చేశారన్నారు. ఆయన చేసిన పోరాటాలు ప్రశంసనీయమన్నారు. ముఖ్యంగా బాలికల విద్య కోసం ప్రత్యేకంగా పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ అరవింద్‌బాబు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కడియం కోటి సుబ్బారావు, నరసింహారావు, ప్రసాద్, చంద్రశేఖర్, అంకాలు, సాంబయ్య, పూర్ణ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



## పూలేకు నివాళి




నరసరావుపేట, నవంబర్ 28 ప్రభాతవార్త : తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం జ్యోతిరావుపూలే 133వ వర్ధంతిని నిర్వహించారు. పార్టీ రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అంటరానితనం, కుల వివక్షతలపై పూలే సాగించిన ఉద్యమం తర్వాత తరాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. అదే విధంగా సమాజంలో బలహీనవర్గాల వారి హక్కులను ఎలిగెత్తి చాటారని తెలిపారు. మహిళల చదువు ఎంత ముఖ్యమో తెలియజేశారన్నారు. విద్యతోనే ఏ కుటుంబం అయినా అభివృద్ధిలోకి వస్తుందని ఆయన నమ్మారని తెలిపారు. అదే విధంగా బిసిలకు ఎల్లవేళలా తెలుగుదేశం పార్టీ అండగా నిలిచిందని డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గొట్టిపాటి జనార్ధన్‌బాబు, క్రాంతి, కుమార్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మయోజన పథకాన్ని వినియోగించుకోవాలి

నరసరావుపేట, నవంబర్ 28 ప్రభాతవార్త : ప్రధానమంత్రి విశ్వకర్మయోజన పథకాన్ని వినియోగించుకోవాలని జిల్లా పరిశ్రమశాఖ అధికారి పి.వెంకటేశ్వరరావు తెలియజేశారు. తన కార్యాలయంలో ఆయన మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. ఈ పథకంలో తొలి ఏడాది 18 సాంప్రదాయ చేతివృత్తుల వారికి ప్రయోజనం కలుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకున్నవారికి రోజుకు రూ.500లు ఉపకార వేతనంతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ తర్వాత పరికరాల కొనుగోలుకు రూ.15 వేలు ఆర్థిక సహాయం ఇస్తారన్నారు. రెండవ దఫా రూ.2 లక్షల వరకు రుణం ఇస్తారని తెలిపారు. ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, బ్యాంక్ పాసు పుస్తకం సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా పరిశ్రమశాఖ అధికారి పి.వెంకటేశ్వరరావు తెలియజేశారు.


## రక్తదానం ప్రాణదానంతో సమానం : డిఎస్పీ



నరసరావుపేట టౌన్, నవంబర్ 28 ప్రభాతవార్త : రక్తదానం ప్రాణదానంతో సమానంతో సమానమని డిఎస్పీ కె.వి.మహేష్ అన్నారు. మంగళవారం రెడ్‌క్రాస్ పల్నాడు జిల్లా శాఖ ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి సూచనల మేరకు నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి కల్నల్ సునీల్‌గౌతమ్, డిఎస్పీ కె.వి.మహేష్, రెడ్‌క్రాస్ ప్రతినిధులు శ్రీనివాస్‌గుప్తా, కళాశాల ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ శ్రీనివాసకుమార్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 76వ ఎన్‌సిసి డే సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించడం సంతోషమన్నారు. నరసరావుపేటలో కాంపోనెంట్ బ్లడ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జిల్లా ప్రజలకు ఉపయోగమని వక్తలు ఈ సందర్భంగా తెలియజేశారు.

## 7వ వార్డులో రూ.19 కోట్లకు పైగా సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట, నవంబర్ 28 ప్రభాతవార్త : పట్టణంలోని 7వ వార్డు పరిధిలో గడిచిన నాలుగేళ్ళలో రూ.19 కోట్లకు పైగా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం 7వ వార్డు పరిధిలోని బాబాపేటలో వైఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి హాజరై వార్డు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రూ.2 కోట్లతో రోడ్లు, డ్రైన్లు ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా 215 మందికి ఇళ్ళ స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు. 235 మందికి వైఎస్సార్ చేయూతను అందించామన్నారు. 385 మందికి పెన్షన్లు ప్రతి నెల క్రమం తప్పకుండా అందిస్తున్నామన్నారు. డ్వాక్రా మహిళలకు రూ.74 లక్షలకు పైగా అందించడం జరిగిందన్నారు. ప్రతి నెల 1వతేదీ ఉదయం ఇంటికి పెన్షన్ వాలంటీర్ ద్వారా నడిచి వస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు.మేలు, మంచి చేస్తున్న ప్రభుత్వానికి ఖచ్చితంగా ప్రతి ఒక్కరూ అండగా నిలవాలన్నారు. మేలు జరిగిన ప్రతి కుటుంబం ముందుకు వచ్చి భారీ మెజార్టీని నరసరావుపేటలో అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మద్దిరెడ్డి నరసింహారెడ్డి, కరిముల్లా, ఖాజావలి మాస్టరు తదితరులు పాల్గొన్నారు.



## జనసేన కార్యాలయంలో పూలే వర్ధంతి

నరసరావుపేట, నవంబర్ 28 ప్రభాతవార్త : జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం మహాత్మా జ్యోతిరావుపూలే 133వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జనసేన నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమానికి పార్టీ నాయకులు షేక్.అష్రూఫ్, గుప్తా శ్రీకాంత్, అద్దేపల్లి ఆనంద్, మిరియాల సోము, అన్నం మధు, మిరియాల సుబ్బమ్మ, అన్నం శివ, రామకృష్ణ, ప్రసన్నకుమార్, సాంబశివరావు నాయకత్వం వహించారు.పూలే ఆశయసాధనే లక్ష్యంగా తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ముందుకు వెళ్తున్నారని తెలిపారు. బలహీన వర్గాల వారికి జనసేన పార్టీ పూర్తి అండగా నిలుస్తుందని తెలియజేశారు. పూలే సమాజానికి చేసిన సేవను గుర్తు చేశారు.

## యార్డుకు 41వేలకు పైగా మిర్చిబస్తాల రాక

గుంటూరు,నవంబర్ 28, ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 41,609 బస్తాల మిర్చి మంగళవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 40,670 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 12,359 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.8,500నుంచి 23,500వరకు,ఐదవ నంబర్ రకం రూ.15,500నుంచి 20,100 వరకు, 273 నంబర్ రకం రూ.11,800 నుంచి రూ.16,000 వరకు, 341 నంబర్ రకం రూ.12,500 నుంచి 19,000 వరకు, తేజ రకం రూ.9,000నుంచి రూ.24,000వరకు, బాడిగి రూ.11,000 నుంచి 24,000వరకు,తాలురకం రూ.5,000 నుంచి రూ.13,500 వరకు ధరపలికింది.

## జ్యోతిరావుపూలే అడుగు జాడల్లో జగన్ పాలన: మాజీ ఎమ్మెల్యే మక్కెన

వినుకొండ,నవంబర్27,ప్రభాతవార్త: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే అని పూలే అడుగు జాడల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి నేడు సంక్షేమ పాలన ప్రజలందరికీ చేరువ చేశారని వైకాపా నాయకులు, మాజీ



శాసనసభ్యులు మక్కెన మల్లికార్జు నరావు కొనియాడారు. మంగళవారం పూలే 133 వర్థంతి సందర్భంగా స్థానిక కొత్తపేటలోని తన కార్యాలయంలో పూలే చిత్రపటానికి మక్కెన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ సమాజంలోని కుల అంతరాలపై అణగారిన వర్గాల ఉన్నతికై అహర్నిశలు శ్రమించిన మహా గొప్ప వ్యక్తి జ్యోతిరావుపూలే అని చెప్పారు. అంతేకాకుండా మహిళా విద్య కోసం పూలే దంపతులు ఎనలేని కృషి చేశారని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు గంటా కాలేషా, బిసి నాయకులు పారెళ్ళ రమేష్, కోటయ్య, మార్కెట్ సన్నేసా, వాసు, మస్తాన్‌నాయక్, రెడ్డి వెంకటరత్నం, గుడివాడ గురునాథం, జెట్టి తిరుపతిరావు, గాలి నాగేశ్వరరావు, ఎలిశెట్టి నరసింహారావు, మక్కెన అభిమానులు, బలహీన వర్గాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## వైకాపా పాలనలో పూలే ఆశయాలకు తూట్లు: జీ.వీ

వినుకొండ,నవంబర్27,ప్రభాతవార్త: అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావుపూలే అని జిల్లా తెదేపా అధ్యక్షులు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. మంగళవారం జ్యోతిరావుపూలే 133వ వర్ధంతి పురస్కరించుకొని పట్టణంలోని తెదేపా కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ సమసమాజ స్థాపనే లక్ష్యంగా సామాజిక అంతరాలపై, కుల వివక్షపై పూలే సాగించిన పోరాటం ఆదర్శనీయని కొనియాడారు. నేడు వైకాపా ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి రాక్షస పాలన చేస్తుందన్నారు. రాష్ట్రంలో అడుగడుగునా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలపై వైకాపా దాడులు, హత్యలకు తెగబడుతుందన్నారు. సమసమాజ స్థాపనే ధ్యేయంగా పోరాడిన పూలే ఆశయ సాధనకు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు ఏకమై వైకాపాకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు గోవిందరాజులు, గురవయ్య మాస్టర్, బత్తుల బాలరాజు, పి.వి సురేష్‌బాబు, గడిపూడి విశ్వనాథం, గద్దె వీర మస్తాన్‌రావు, సుంకర శ్రీనివాసరావు, గోరంట్ల హనుమంతరావు, బొట్ల అంజయ్య, రోడ్డా వీరాంజనేయరెడ్డి, పువ్వాడ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## దోపిడీ ప్రభుత్వాన్ని గద్దెదించాలి: తెదేపా నేతల పిలుపు

వినుకొండ,నవంబర్27,ప్రభాతవార్త: రాష్ట్రంలో తుగ్లక్ పాలన నడుస్తుందని పేదలపై పన్నులు వేసి అడ్డంగా దోపిడి చేస్తున్న జగన్‌రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పి గద్దె దించాలని తెదేపా నాయకులు అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని 20వ వార్డు నందు బాబు షూరిటి-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వార్డులోని ఇంటింటికి నాయకులు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. యూనిట్ ఇంచార్జి ఎస్.కె.జానీ మాట్లాడుతూ టీడీపీ పాలనలో ప్రజలపై పన్ను భారం లేదని, నిత్యవసర ధరలు పూర్తి స్థాయిలో అదుపులో ఉంచామన్నారు. వైకాపా దుర్మార్గపు పాలన చేస్తుందన్నారు. ఇసుక, రేషన్, మద్యం మాఫి యాలతో వైకాపా నాయకులు ప్రజలను దోచుకుతిన్నారన్నారు. వినుకొండ పట్టణంలో అభివృద్ధి జీ.వీ హయాంలోనే జరిగిందన్నారు. బొల్లా ఎమ్మెల్యేగా ప్రజా సమస్యలను తీర్చడంలో విఫలమయ్యారని విమర్శించారు. త్వరలోనే తెదేపా,జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడుతుందని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు రాములు, కోటేశ్వరరావు చౌడమ్మ, లచ్చుమ్మ, శివకుమారి తదితరులు పాల్గొన్నారు.



## 'ఎస్వీ ఛారిటీ సేవలు ప్రశంసనీయం'

బొల్లాపల్లి,నవంబర్27,ప్రభాతవార్త: మండలంలోని మూగచింతలపాలెం గ్రామానికి చెందిన పోక వెంకట్రావు ఎస్వీ ఛారిటి ద్వారా మండలంలో చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలు ప్రజల మన్ననలు అందుకుంటున్నాయి. వివిధ పనులపై మండల కేంద్రమైన బొల్లాపల్లి మండల పరిషత్ కార్యాలయంకు వచ్చే పేద ప్రజలకు ఆకలి తీర్చేందుకు ఛారిటి ఆధ్వర్యంలో నిత్య అన్నదాన ఆటోను మంగళవారం ప్రారంభించారు. పోక వెంకట్రావు తల్లి అచ్చుమ్మ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించగా సీఐ నారాయణ స్వామి, ఎస్ఐ ఏడుకొండలు అన్నదానం నిర్వహించారు. ఛారిటి సభ్యులు పాల్గొన్నారు.



## పాత ఉప్పలపాడులో 'గడప-గడపకు మన ప్రభుత్వం'

నూజెండ్ల,నవంబర్28,ప్రభాతవార్త: మండలంలోని పాత ఉప్పలపాడు గ్రామం నందు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు గ్రామంలోని ప్రతి వీధిలోని ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.



సమస్యలు ఉంటే తెలపాలని కోరారు. అనంతరం నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్ భవనాలు ఎమ్మెల్యే బొల్లా ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు ఛైర్మన్ బత్తుల చిన్నబ్బాయి, ఎంపిపి మేడం జయరామిరెడ్డి, మండల వైకాపా కన్వీనర్ నక్కా నాగిరెడ్డి, సొసైటీ ఛైర్‌పర్సన్ పొట్లపల్లి పిచ్చిరెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ ఛైర్మన్ కొమిరిశెట్టి రామారావు, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ గంధం బాలిరెడ్డి, ములకలూరు సర్పంచ్ కంచర్ల బాబు, మండల వైకాపా సీనియర్ నాయకులు జక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, జడ్డా కోటి, లెళ్ళ అంజిరెడ్డి, తుపాకుల బ్రహ్మారెడ్డి, జడ్డా రామయ్య, తలారి ఆంజనేయులు, పరిమి శేషు, నరసింహారావు, నాగరాజు, గొంగటి శ్రీనివాస్‌రెడ్డి, సింగం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'ఓటర్ల జాబితా పరిశీలన నిస్పక్షపాతంగా ఉండాలి'

యడ్లపాడు, నవంబర్ 28, ప్రభాతవార్త : ఓటర్ల జాబితా పరిశీలన నిర్వహించే బిఎల్‌ఒలు నిస్పక్షపాతంగా నిర్వహించాలని, ఎక్కడా ఎటువంటి చిన్నపాటి తప్పులు జరగకుండా ఒకటికి రెండు సార్లు పరిశీలన చేసుకోవాలని, ఎన్నికల విధులు నిర్వహించే వారు అలసత్వం వహించరాదని నియోజకవర్గ ఎన్నికలాధికారి వసంతబాబు పేర్కొన్నారు. యడ్లపాడు గ్రామంలోని సచివాలయం ఒకటిలో మంగళవారం నిర్వహించిన బిఎల్‌ఒల సమావేశంలో అయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఇప్పటివరకు నిర్వహించిన జాబితాలపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న ఎలక్షన్ క్లెయిమ్స్ పై సమీక్ష నిర్వహించారు. బిఎల్‌ఓలకు తగుసూచనలు సలహాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మండల ఎన్నికలఅధికారి మరియు తహశీల్దార్ వైవిబి కుటుంబరావు, బిఎల్‌ఒలు పాల్గొన్నారు.



## 'గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం'

యడ్లపాడు, నవంబర్ 28, ప్రభాతవార్త : మండల పరిధిలోని జగ్గాపురం గ్రామంలో బాపట్ల ఎన్‌జీ రంగా విశ్వవిద్యాలయం వ్యవసాయ కళాశాల విద్యార్ధినులు గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని పోపూరి కళ్యాణ మండపం వద్ద గ్రామస్తుల అవసరాలు, అందుకు అనుసంధానమైన గ్రామాలు, పట్టణాలు గ్రామంలోని అవసరాలకు కావల్సిన సదుపాయాలు, సాగు, నివేసిత, ప్రభుత్వ తదితర భూముల వివరాలను స్థానిక రైతుల నుండి అడిగి తెల్సుకున్నారు. రైతులు ఏఏ పంటల్ని సాగుచేస్తున్నారు, వాటి విస్తీర్ణత వివరాలను రంగవల్లుల ద్వారా పటాలు వేసి వాటిపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు జి రమేష్, సిహెచ్ ప్రసాద్, పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్ధినులు పాల్గొన్నారు.



# విగ్రహాల దైవిక స్వభావం పునరుద్ధరించడమే కుంభాభిషేకం

## -యాజ్ఞీకస్వామి దీవి ఫణికుమార్

పొన్నూరు, నవంబరు 28,ప్రభాతవార్త: కుంభాభిషేకం అనేది హిందూ దేవాలయాల యొక్క ఆచారమని, దీని ద్వారా దేవతల యొక్క ఆధ్యాత్మిక శక్తులను సజాతీయంగా, సమీకృతం చేసేందుకు తోడ్పడుతుందని యాజ్ఞీకస్వామి దీవి ఫణికుమార్ చెప్పారు. స్థానిక సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయంలో జరుగుతున్న అష్టబంధన, మహా కుంభాభిషేక కార్యక్రమంలో రెండవ రోజు అయిన మంగళవారం స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ సుందరవల్లీ రాజ్యలక్ష్మి సమేత సాక్షి శ్రీ భావనారాయణస్వామివారికి స్నపన తిరువంజనోత్సవం, 26కుండలాలతో హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యాజ్ఞీకస్వామి దీవి ఫణికుమార్ మాట్లాడుతూ మహాకుంభాభిషేకం అనేది హిందూ దేవాలయాల్లో జరిగే పవిత్రోత్సవంలో భాగమన్నారు. విగ్రహాల





దైవిక స్వభావాన్ని పునరుద్ధరించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని చెప్పారు. దేవాలయానికి, దేవతలకు ప్రాణశక్తిని మెరుగుపరుస్తుందని భక్తుల నమ్మకమన్నారు. ఏ దేవాలయానికి అయినా 12సంవత్సరాలకు ఒకసారి ఈ ఉత్సవాన్ని నిర్వహించాల్సి ఉంది. అయితే ఇక్కడ సుమారు వంద సంవత్సరాల తర్వాత స్వామివారికి ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని, తద్వారా ఈ ప్రాంతం మొత్తం సుభిక్షంగా ఉంటుందన్నారు. పవిత్రమైన రోజున గోపురాలపై ఉన్న విగ్రహాలు, కలశాలపై పవిత్ర జలం పోస్తారు. కుంభాభిషేకం జరిగిన రోజు నుండి 45రోజులపాటు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడం ఆనవాయితీ అని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, లక్ష్మీ సరస్వతి దంపతులు మాట్లాడుతూ మహాకుంభాభిషేక మహోత్సవానికి స్వర్ణపురి పట్టణ ప్రజలు ముందుకు రావడం, తన హయాంలో ఈ కార్యక్రమం జరగడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం జరిగిందంటే ఖచ్చితంగా ఇది భగవంతుని కృపేనని చెప్పారు. లోక కళ్యాణార్థం ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను చేపట్టాలని, అందులో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. దీవి ఫణికుమార్ యాజ్ఞీకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలు సుమారు40మంది ఋత్విక్కులు పాల్గొని కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దేవాలయం అర్చకస్వాములు గోవర్ధనం రామకృష్ణ, పరాశరం రఘునాథబాబు, పరాశరం కిషోర్‌బాబులు పర్యవేక్షించారు. హోమ కార్యక్రమాల్లో ఉభయదాతలుగా పేర్లు నమోదు చేసుకొన్ని దంపతులు పాల్గొని అగ్నిదేవునికి హవిస్సులను సమర్పించారు. అసిస్టెంట్ కమిషనర్ ఆర్.రవణమ్మ పర్యవేక్షణలో ధర్మకర్తల మండలి సభ్యులు, మహాకుంభాభిషేక కమిటి సభ్యులు భక్తులకు ఏర్పాట్లు చేశారు. అర్బన్ సిఐ అల్తాఫ్ హుస్సేన్ నేతృత్వంలో ఎస్సై షేక్ హసీం, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## ఓటర్ల జాబితాలో తుది దశకు వచ్చాం

పొన్నూరు, నవంబరు 28,ప్రభాతవార్త: ఓటర్ల జాబితా తుది అంకానికి వచ్చామని, నియోజకవర్గంలో ఓటర్ల జాబితా పారదర్శకంగా తయారు చేయడం జరిగిందని, సహకరించిన అన్ని రాజకీయ పార్టీల నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు నియోజకవర్గ ఓటు నమోదు అధికారి యడ్లపల్లి హరిహరనాథ్ చెప్పారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనవరి ఐదో తేదీన ఓటర్ల జాబితా విడుదల చేయడం జరుగుతుందన్నారు. వచ్చే నెల 2,3తేదీలలో ప్రతి పోలింగ్ కేంద్రంలో క్లెయిములను బిఎల్వోలు స్వీకరిస్తారని ఈ అవకాశాన్ని కూడా రాజకీయ నాయకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



రాజకీయ నాయకులు యువతలో చైతన్యం తెచ్చి అర్హులైనవారికి ఓటు హక్కు కల్పించేందుకు కృషి చేయాలన్నారు. డిసెంబరు ఒకటో తేదీ నుంచి ఫిబ్రవరి నెలాఖరు వరకు నియోజకవర్గంలో మొబైల్ ఈవిఎం ర్యాలీ ఉంటుందన్నారు. ఓటర్లలో చైతన్యం తీసుకురావడం, ఓటు వినియోగించుకునే విధానం తెలియజేయడం, మాక్ పోలింగ్ నిర్వహించడం వంటివి చేపట్టనున్నట్లు చెప్పారు. పారదర్శకంగా ఉండే విధంగా చూడడమే దీని యొక్క ఉద్దేశమన్నారు. అన్ని కళాశాలల్లో స్వీప్(సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్) నిర్వహిస్తామన్నారు. దీని యొక్క ఉద్దేశం ఓటు నమోదు చేయించుకోవడం, నమోదైన ఓటును సక్రమంగా వినియోగించుకోవడం అనే విషయాలపై యువతలో చైతన్యం తీసుకువస్తామన్నారు. మొబైల్ ఈవిఎంలను తహశీల్దార్ కార్యాలయంలో కూడా ఓటర్ల సందర్శనార్థం ఉంచడం జరుగుతుందన్నారు. సమావేశంలో పొన్నూరు, చేబ్రోలు తహశీల్దార్లు ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, కెవి గోపాలకృష్ణ, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ సివిఎల్ ఫణికుమార్, మునిసిపల్ కమిషనర్ సీఎంఎ నయీం అహ్మద్, వైకాపా నాయకులు బొద్దులూరి రంగారావు, గోపిశెట్టి వాసు, టిడిపి నాయకులు లక్ష్మీనారాయణచౌదరి, మాదల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూరావు తదితరులున్నారు.

## మార్గదర్శనికుడు జ్యోతిరావ్‌పూలే: ఎమ్మెల్యే 'కిలారి'

పొన్నూరు, నవంబరు 28,ప్రభాతవార్త: మార్గదర్శనికులు జ్యోతిరావ్‌పూలే అని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక ఐలాండ్ సెంటర్‌లోని మహాత్మాజ్యోతిరావ్‌పూలే విగ్రహానికి మంగళవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జ్యోతిరావ్‌పూలే వర్ధంతిని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కిలారి మాట్లాడుతూ సమాజంలో కుల వివక్ష, అంటరానితనంపై పోరాటం చేసి. వెనుకబడిన బడుగు, బలహీన వర్గాలకు హక్కులు, మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, కొల్లేరు శ్రీనివాసరావు, పలగాని రమేష్, ఆరేటి మధు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







**వైకాపా అసమ్మతి నాయకుల ఆధ్వర్యంలో....**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అసమ్మతి నాయకులు చింతలపూడి మురళీకృష్ణ, పి.కృష్ణ నేతృత్వంలో షేక్ నాజర్, గేరా సుబ్బయ్య, షేక్ సుల్తాన్, బోయిన శివనాగరాజు, షేక్ సంధాని, మొల్లా కరీమ్, కాంట్రాక్టర్ పోలు బోయిన ఏడుకొండలు, వెంకట్రావు, ఖయ్యూం, రవి, మౌలాలి,విజయబాబు, నాగళ్ళ శ్రీనివాసరావు, తదితరులున్నారు.

**జైభీం ఆధ్వర్యంలో.....**

జైభీం ఆధ్వర్యంలో జరిగిన జ్యోతిరావ్‌పూలే వర్ధంతి వేడుకల్లో నాయకులు పాల్గొని, జ్యోతిరావ్‌పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమాజానికి జ్యోతిరావ్‌పూలే చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో శామ్యూల్‌రాజ్, చల్లాపల్లి ఆనంద్, సోంబాబు, నాగేశ్వరరావు తదితరులున్నారు.

**టిడిపి ఆధ్వర్యంలో.....** తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన జ్యోతిరావ్‌పూలే వర్ధంతి వేడుకల్లో పలువురు నాయకులు పాల్గొని, పూలే సేవలను కొనియాడారు. సమాజాభ్యుదయానికి, మహిళా లోకానికి, మహిళల చదువుకు చేసిన కృషిని కొనియాడారు. తొలుత జ్యోతిరావ్‌పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల సాంబశివరావు,బండ్లమూడి బాబూరావు, బొర్రు రామారావు, టి.లక్ష్మీనారాయణచౌదరి పాల్గొన్నారు.

## పాత్రికేయుడు జంగం మృతికి పలువురు సంతాపం

పొన్నూరు, నవంబరు 28,ప్రభాతవార్త: ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టర్‌గా పనిచేస్తున్న జంగం శ్రీధర్ అకాల మరణం చెందడం తోటి జర్నలిస్ట్ మిత్రులను శోకసముద్రంలో ముంచింది. 6టీవి రిపోర్టర్‌గా పనిచేస్తున్న జంగం శ్రీధర్ అనారోగ్యం ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకొన్న జర్నలిస్ట్ మిత్రులు, పలు రాజకీయ పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు శ్రీధర్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంతాపం తెలిపినవారిలో ఎపియుడబ్ల్యూజె రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుల్లగూర భక్తవత్సలరావు, జిల్లా అధ్యక్షుడు షేక్ నాగుల్‌మీరా, స్థానిక ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు ఉన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



### వర్షాభావ పరిస్థితులతో రబీ సీజన్‌లో

## సాగునీరు ఇచ్చే పరిస్థితిలేదు

### -వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలి

బాపట్ల,నవంబర్28,ప్రభాతవార్త : వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రబీసీజన్‌కు సాగునీరు అందించలేని పరిస్థితులు ఏర్పడ్డాయని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు. స్థానిక జిల్లా కలెకటర్ కార్యాలయంలో మంగళవారం నీటి పారుదల సలహామండలి జిల్లా స్థాయి సమావేవంలో స్పందనసమావేశపు మందిరంలో నిర్వహించారుఈ.సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేటు ఖరీఫ్ వరి పంటలను రైతులు కాపాడు కోవడానికి మాత్రమే పచ్చిమ కృష్ణాడెల్టా పరిదిలోని భూములకు డిసెంబర 15వ తేది వరకు సాగు నీరు అందిస్తామన్నారు.చీరాల సబ్‌డివిజన్ పరిదిలోని




కారంచేడు,చీరాల ,చిన్నగంజాం,వేటపాలెం మండలాలకు వారభందీ విధానంలో సాగునీరు విడుదల చేస్తామన్నారు. అహార ధాన్యాలు,ఉత్పత్తి చేస్తున్న రైతులను విస్మరించరాదన్నారు. ఇదే క్రమంలో పంటలను కాపడుకునురైతులకు బాపట్ల శాసన సభ్యులు ప్రత్యేకంగా మోటర్లు ఏర్పాటు చేశారన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో రభీసీజన్‌లో నీరు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. తాత్కాలికంగా వరి పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలన్నారు.నాగార్జున సాగర్,పచ్చిమ కృష్ణాడెల్టా పరిదిలోని ఆయకట్ట భూములలో పోగాకు మినుము ,పెసలు వేసుకోవాలన్నారు. బావులు ,బోర్ల సౌకర్యం ఉంటే మొక్కజోన్న,జోన్న పంటలు వేసుకోవాలన్నారు. బోర్లు బావులు సౌకర్యం లేని భూములలో మినుము,పెసర వేసుకోవాలన్నారు.పచ్చిమ కృష్ణా డెల్టా 17 మండలాల్లో 3,79,997 ఎకరాలు ఆయకట్టుభూములు సాగులో ఉన్నాయన్నారు. అదే విధంగా నాగార్జున సాగర్ తెనాలి కింద 11 మండలాల్లో 1లక్షా69వేల246 ఎకరాలు సాగు అవుతున్నాయన్నారు. 40 మైనర్ ఇరిగేషన్ కింద 8381.83 ఎకరాల భూమి సాగు అవుతున్నాయన్నారు. 19 మండలాలల్లో 93 ఎత్తి పోతల పదకం కింద 1లక్షా,13వేల332 ఎకరాల భూమి ఉందన్నారు. 35 మేజర్,49 మైనర్ కాలువలు ఉన్నాయన్నారు. తాగునీటి అవసరాల కోరకు జనవరి,మార్చి నెలలో నీరు విడుదల కానుందని వాటితో తాగునీటిచెరువు లన్నింటిని నూరుశాతం అధికారులు నింపాలన్నారు. సాగునీటి సమస్య తలెత్తకుండా జలవనరుల శాఖ,ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు.రానున్న వేసవిలోనే సాగునీటి కాలువల మరమత్తులు,నిర్వహాణ పనులు చెపట్టెలా ప్రతిపాధనలు డిసెంబర్ నెలలోనే ప్రభుత్వానికి పంపాలన్నారు.వర్షాభావ పరిస్థితులను ఏదుర్కోంటున్న నేపద్యంలో రైతులకునష్టం జరుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని శాసన సభ్యులు కోనా రఘుపతి తెలిపారు.ప్రాజెక్టులు ఏగువప్రాంతాల్లో నీరు లేనందున రభీ సీజన్‌కునీరు విడుదల అయ్యే పరిస్దితి కనిపించడం లేదన్నారు. వరి పంట వేయకుండా రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గ చూపాలన్నారు. అధిశగా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతులకు మేలు చేయడమే లక్ష్యంగా అధికారులు చిత్తశుద్దితో పనిచేయాలన్నారు.ఈసమావేశంలో జలవనరులశాఖ ఎస్ఈ మురళీకృష్ణ,ఇంజనీరింగ్అధికారులు రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## 'మాతృ మరణాలు తగ్గించడానికి చర్యలు తీసుకోవాలి'

బాపట్ల,నవంబర్28,ప్రభాతవార్త : జిల్లాలో మాతృమరణాలు తగ్గించడానికి వైద్యఆరోగ్యశాఖ అధికారులు చర్యలు తీసుకొవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు.స్థానిక కలెక్టర్ చాంబర్‌లో మంగళవారం మాతృమరణాలపై జిల్లా స్థాయి కమీటి సమావేశాన్నినిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మాతృమరణాలపై పూర్తిస్థాయిలో విచారణజరిపి నివేదిక ఇవ్వాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ,ప్రవేటు వైద్యశాలలను తనీఖీలు చెపట్టాలని వైద్యశాఖ అధికారిణిఅదే శించారు. మాతృమరణాలుజరిగిన వైద యశాలల్లోని వైద్యులను సమావేశానికి హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ,జిల్లా వైద్యశాల కోఆర్డినేటర్ శశికుమార్,మహిళా శుశు సంక్షేమశాఖ అధికారి ఉమ,వైద్యులు సునీత,రామకృష్ణ,ప్రాదమిక ఆరోగ్యకేంద్రాల వైద్యులు,తదితరులు పాల్గొన్నారు.



## '11,12 తేదీల్లో వైజ్ఞానిక ప్రదర్శనలు'

బాపట్లరూరల్,నవంబర్28,ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల విధ్యాశాఖ అదేశాల మేరకు డిసెంబర్ 11,12 తేదిలల్లో స్కూల్‌స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించాలని డిఈవో పివిజే రామారావు తెలిపారు. పట్టణంలోని స్మారక బాలికోన్నత పాఠశాల అవరణలో విధ్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహాణ పై మంగళవారం డివైఈవోలు,ఎంఈవోలు,మండల సైన్సు అధికారులతో సమావేశాని నిర్వహించారు.ఈ సందర్భంగా డిఈవో మాట్లాడుతూ ఈ వైజ్ఞానిక ప్రదర్శన లో 7 అంశాలపై పోటీలు ఉంటాయన్నారు. 25 మండలాలో ప్రధమస్థానం పొందిన ప్రాజెక్టులను ఎంపిక చేసి జిల్లా స్థాయి ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటిలో ప్రతిభ కనపర్చిన ప్రాజెక్టులు రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పోటీపడతాయన్నారు. అదే విధంగా కౌశల్ 2023 ప్రతిభా పోటీలు 13,14 తేదిల్లో పాఠశాల స్థాయిలో జరపాలన్నారు. 3వ తేది జరిగే ఎన్ఎంఎంఎస్ పరీక్షల నిర్వహాణ సక్రమంగా చేయాలని అదేశించారు.అడుదాం ఆంధ్ర కార్యక్రమంలో రిజిస్ట్రేషన్‌లు వేగవంతం చేయాలని అదేశించారు.ప్రతి మండలంలో క్షేత్రస్థాయిలో నమోదు పై శ్రద్ద వహించాలన్నారు. సమావేశంలో చీరాల డివైఈవో ఆర్ .శ్రీనివాసులు, డిఎస్‌వో మహమ్మద్ సాధిక్ , విద్యాశాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కావటి మరిన్ని పదవులు అలంకరించాలి: వడ్రాణం

పొన్నూరు, నవంబరు 28,ప్రభాతవార్త: గుంటూరు నగర్ మేయర్ కావటి మనోహరనాయుడు రానున్న కాలంలో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని వైకాపా వ్యవసాయ విభాగం రాష్ట్ర నాయకుడు వడ్రాణం ప్రసాదరావు అన్నారు. కావటి మనోహరనాయుడిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. నగర మేయర్‌గా ప్రజల మన్ననలను పొందాలని, 2024లో వైకాపా అధికారంలోకి వచ్చేందుకు కృషి చేయాలని వడ్రాణం సూచించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసి కర్లపూడి రమేష్ తదితరులున్నారు.



## అంకితభావంతోనే ప్రజాసేవ: అంబటి మురళీకృష్ణ

పొన్నూరు, నవంబరు 28,ప్రభాతవార్త: అవసరార్థులకు చేయూతనందించడమే మానవ ధర్మమని నమ్మిన తాను బజరంగ్ సంస్థ ద్వారా ప్రజా సేవ చేస్తున్నట్లు బజరంగ్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ అన్నారు. చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి గ్రామంలో మంగళవారం నేత్ర జ్యోతి కార్యక్రమం ద్వారా ఉచితంగా కళ్ళజోళ్ళను పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని వారు వైద్యసేవలకు పట్టణ ప్రాంతాలకు రావాలంటే వ్యయప్రయాసలతో కూడినదని, అందుకోసమే తన సంస్థ ద్వారా ఇంటింటికి తిరిగి అవసరమైన వారికి సేవలు చేస్తున్నామన్నారు. గ్రామంలోని 767మందికి ఉచితంగా కళ్ళ జోళ్ళను అందించినట్లు చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చుతూ, ప్రజా రంజకమైన పాలన అందిస్తున్న సీఎం జగన్మోహనరెడ్డి స్ఫూర్తితో తమ సంస్థ ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ సంస్థ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## రామయ్య దివ్యాంగుల కాలనీని మోడల్ కాలనీగా అభివృద్ధి చేస్తా: 'కోనా'

బాపట్ల,నవంబర్28,ప్రభాతవార్త : మండల పరిదిలోని వెదుళ్ళపల్లి పంచాయితిలో గల రామయ్య వికలాంగుల కాలనీని మోడల్ కాలనీగాతీర్చిదిద్దుతానని బాపట్ల శాసన సభ్యులు కోనా రఘుపతి అన్నారు. మండల పరిదిలోని వెదుళ్ళపల్లి పంచాయితిలో గల రామయ్య వికలాంగుల కాలనీ 10వ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనా రఘుపతి ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోనా మాట్లాడుతూ దివ్యాంగులు కాలనీలో అన్ని మౌలిక సదుపాయాల కల్పనకు తాను కృషి చేస్తానన్నారు. కాలనీవాసులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకుంటామన్నారు.కాలనీలో అభివృద్ధిలో బాగంగా నూతనంగా ఏర్పాటు చేసిన రోడ్డును,మంచి నీటి కుళాయి పంపులను ప్రారంబించారు.అనంతరం పేదలకు,వృద్దులకు దుప్పట్లు పంపిణి చేశారు.చల్లా రామయ్య మాట్లాడుతూ బాపట్ల సాధకులు కోనా రఘుపతి సహాకారంతో జగనన్న ప్రభుత్వం ద్వారా వికలాంగుల సమస్యలు ఏమి ఉన్నా కూడా పరిష్కరించుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో కోకి రాఘవరెడ్డి,ఎంపిపి చిన్నపోతుల హారిబాబు,వడ్డిముక్కల డేవిడ్,చెట్టుపల్లి వినోద్‌కుమార్, కమలమ్మ,వైసిపి నాయకులు ఏడుకొండలు,భోగిరెడ్డిశ్రీనివాసరెడ్డి,చల్లాపల్లి గోపి పాల్గొన్నారు.



## పాలఉత్పత్తిదారుల సంక్షేమమే సంగం ధ్యేయం

### -సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

పొన్నూరు, నవంబరు 28,ప్రభాతవార్త: పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే ధ్యేయంగా సంగం డెయిరీ పనిచేస్తోందని డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని చింతలపూడి కేంద్రంలో అర్హత సాధించిన పాల ఉత్పత్తిదారులకు వివిధ రకాల బహుమతులను అందజేశారు. పాల



ఉత్పత్తిదారుడైన బోనాసి రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వీరి కుటుంబానికి డీవిసి అభయా పథకం ద్వారా రూ.50వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచి ఘంటా ప్రసాద్, సొసైటీ పాలకవర్గ సభ్యులు, అప్పికట్ల చిల్లింగ్ సెంటర్ మేనేజర్ కాట్రు నరేష్‌బాబు, తదితరులున్నారు.

## సుపరిపాలన జగన్‌కే సాధ్యం:ఎంపిపి భవనం పద్మలీల

పొన్నూరు, నవంబరు 28,ప్రభాతవార్త: సుపరిపాలన అందించడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికే సాధ్యమైందని ఎంపిపి భవనం పద్మలీల అన్నారు. మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలో మంగళవారం జరిగిన సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన, ఇవ్వని వాగ్దానాలను నెరవేర్చిన ఘనత జగన్‌కే సొంతమన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్‌ను మళ్ళీగెలిపించాలని ప్రజలను కోరారు. తాను చేసిన అభివృద్ధి నచ్చితేనే ఓటెయ్యండి అని అడుగుతున్న ఏకైక నాయకుడు జగన్ మాత్రమేనన్నారు. మిగతా రాజకీయపార్టీల నాయకులు తాము చేసిన అభివృద్ధిని చేసి ఓటెయ్యండి అని అడిగే ధైర్యం ఉందా..? అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అడిగోపుల శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు రుద్రపాటి ఆదిశేషు, దాసరి శివరామకృష్ణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## 3వ సచివాలయ పరిధిలో 31.15కోట్ల మేరా సంక్షేమం పంపిణీ: ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

తెనాలి, నవంబర్ 28, ప్రభాత వార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సమాజంలోని అట్టడగు వర్గాలతో పాటుగా అగ్రవర్ణాల్లోని ఆర్థికంగా వెసులుబాటు లేని వారికి సైతం సంక్షేమాన్ని పంపిణీ చేయడంలో చిత్తశుద్ధితో వ్యవహరించడ వల్లే సచివాలయాల పరిధిలో నిజాయితీగా సంక్షేమం పంపిణీ జరిగిందని 3వ సచివాలయ పరిధిలో 31.15కోట్ల సంక్షేమాన్ని నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ అయ్యాయని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. జీవో ఎంఎస్ 07 ప్రకారం ప్రభుత్వం




అమలు చేస్తున్న నగదు బదిలీ చేసే 25రకాల సంక్షేమ పథకాలకు సంబంధించి 8రకాల నగదు రహిత పథకాల గురించి ప్రజలకు తెలియజేసే డిస్ప్లే బోర్డుల ఏర్పాటు కార్యచరణలో భాగంగా 3వ వార్డులోని ఎన్‌విఆర్ కాలనీ 3వ సచివాలయ పరిధిలో మంగళవారం ఏర్పాటు చేసిన సంక్షేమం డిస్ప్లే కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధికా మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పొందే విషయంలో అవకాశం ఉండి ఇతర కారణాల వల్ల పొందలేని వారు మరలా వారు ఉన్న సచివాలయాల పరిధిలో దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వార్డు కౌన్సిలర్ ఆవుల కోటయ్య, వైఎస్‌ఆర్‌సిపి పట్టణ అధ్యక్షులు మద్దాలి శేషాచలం, జాయింట్ కన్వీనర్ ఎన్.శ్రీనివాసరావు, వార్డు నాయకులు మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధి ప్రకటనలకే పరిమితం: 'ఆలపాటి'

తెనాలి, నవంబర్ 28, ప్రభాత వార్త : రాష్ట్రంలో వేల కోట్ల రూపాయల సంక్షేమం అభివృద్ధి అంశాలను ప్రజల్లోకి తీసుకువచ్చామని ప్రకటనలకే పరిమితం చేస్తున్నారని వాస్తవ పరిస్థితులు గమనిస్తే ప్రతి సంక్షేమం లెక్కల వెనుక స్కాములు మినహా మరేమి లేదని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆరోపించారు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ ఉమ్మడి ఏజెండా ప్రచార పర్వంలో



భాగంగా గత మూడు రోజులుగా మండలంలోని సంగంజాగర్లమూడిలో పార్టీ నాయకులు ప్రతి ఇంటికి వెళ్ళి, రాష్ట్రంలోని వాస్తవ పరిస్థితులను వివరిస్తూ అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్న పరిస్థితులను ప్రజలకు తెలియజేసి రానున్న రోజుల్లో రాష్ట్రంలోని యువతకు, మహిళలకు భవిష్యత్తు పట్ల భరోసాను కల్పించే కార్యచరణతో చంద్రబాబునాయుడు అనుభవం, పవన్‌కళ్యాణ్ ఆశయాలు ఆలోచనలతో రూపొందిన ఉమ్మడి అజెండా పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న నేపథ్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన చర్చా వేదిక కార్యక్రమంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొని పలు అంశాలను కూలంకక్షంగా వివరించారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొడుతూ ప్రజల్లో చైతన్యం నింపడమే ప్రధాన లక్ష్యంగా జనసేన, తెలుగుదేశం పార్టీలు ముందుకు వెళుతున్నాయని ప్రజల నుండి ప్రతిచోట అనూహ్య స్పందన లభిస్తుందని ఇదే విధానాన్ని ముందుకు తీసుకువెళాలని ఇందు కోసం పార్టీ శ్రేణులు ఐక్యతా విధానంతో ప్రతి కార్యచరణలో పాలుపంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం పార్టీ మండల స్థాయి నాయకులు, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

# 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' విశేషాలు

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ వినోదాత్మక, వైవిధ్యమైన చిత్రాలతో తెలుగు సినీ పరిశ్రమలో తన మార్కంటూ ఒక సముచిత స్థానాన్ని, భారీగా అభిమానులను సంపాదించుకున్నారు. ఆయన తన తదుపరి చిత్రం గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి కోసం రచయిత, దర్శకుడు, కృష్ణచైతన్య, ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో చేతులు కలిపారు.. ప్రకటన నుంచే ఈసినిమా పట్ల ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుకుంటూ పోతోంది... ఎన్టీఆర్ జయంతి సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్లు, అలాగే మరోగీతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. నేహాశెట్టి ఈచిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది.. నటి అంజలి ఒక ముఖ్యపాత్రలో కన్పించనున్నారు. ఈచిత్రం చీకటి ప్రపంచంలో సాధారణ స్థాయినుంచి ధనవంతుడిగా ఎదిగదిన వ్యక్తి కథను వివరిస్తుంది.. అతని



కఠినమైన ప్రయాణం రాజకీయ చిక్కులను కూడ కలిగి ఉంటుంది. మేకర్స్ వాటి గురించి ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాల్లో సూచన చేశారు. ఈచిత్రంలో విశ్వక్‌సేన్ చాలా గ్రే క్యారెక్టర్‌లో కన్పిసానతరు. ఈచిత్రంపట్ల ఎంతోనమ్మకంగా ఉన్నారాయన.. ఈసినిమాను 2024 మార్చి 8న ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదలచేయాలని మేకర్స్ నిర్ణయంచారు. యువన్ శంకర్‌రాజా సంగీతం అందిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెర్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. వెంకట్ ఉప్పుటూరి, ఇన్నమూరి గోపీచంద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది.

# డిసెంబర్ 7న అందరూ ఎంజాయ్ చేయాలి: నాని

నాచురల్‌స్టార్ నాని తాజా చిత్రం 'హాయ్ నాన్న'.. వైర ఎంటర్‌టైన్‌మెంట్ మొదటి ప్రొడక్షన్ వెంచర్‌గా శౌర్యున్ దర్శకత్వంలో రూపొందిన ఈచిత్రం విడుదలకు ముందే పెద్ద మ్యూజికల్ హిట్ అవుతోంది.. ఇప్పటికే ఈసినిమాలో మూడు పాటలు చార్ట్‌బస్టర్లుగా నిలిచాయి.. తాజాగా మంగళవారం నాలుగోపాట 'ఒడియమ్మను ..' వర్దమాన్ కాలేజీలో జరిగిన ఈవెంట్‌లోవిడుదల



చేశారు. స్టూడెంట్స్‌తోకలిసి హీరో నాని వేదికపై ఒడిమమ్మ పాటకు డ్యాన్స్ చేశారు.. నాని శ్రుతి హాసన్ ఇద్దరూ తమ గ్రేస్ ఫుల్ డ్యాన్స్ మూమెంట్స్‌తో మెస్మరైజ్‌చేశారు. కలర్‌ఫుల్ సెట్‌లో ఈపాటను చిత్రీకరించారు. విజువల్స్ బ్రైట్‌గా ఉన్నాయి.. డిసెంబర్ 31న ప్రతి ఒక్కరూ న్యూ ఇయర్‌ను జరుపుకునే అద్భుతమైన మూమెంట్‌ను ఈ పాట బ్యూటిఫుల్‌గా సెలబ్రేట్ చేస్తోంది.. ఈవెంట్‌లో నాని మాట్లాడుతూ, ఇలాంటి ఎనర్జిటిక్ సాంగ్‌ను ఇంత ఎనర్జిటిక్ ఆడియెన్స్ ముందు లాంచ్ చేయటం ఆనందంగా ఉందన్నారు. ఈ పాట అందరికీ నచ్చటం ఆనందంగాఉందన్నారు. డిసెంబర్ 7న హాయ్‌నాన్న రిలీజ్ అవుతోందని, ఇది మన సినిమా అన్నారు. అందరూ థియేటర్స్ లో చూసి ఎంజాయ్ చేయండి అని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు శౌర్యున్, నిర్మాత డాక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడారు.. హాయ్ నాన్న పాన్‌ఇండియా స్థాయిలో రూపొందించారు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, బేబి కియారా ఖన్నా కీలకపాత్రలోనటిస్తోంది. మోహన్‌చెరుకూరి, డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల భారీఎత్తున నిర్మించారు. డిసెంబర్7న తెలుగు, తమిళ,కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కాబోతోంది.

# రష్మిక మందన్న 'ది గర్ల్ ఫ్రెండ్' ప్రారంభం

నేషనల్ క్రష్ రష్మికమందన్న లీడ్‌రోల్‌లో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మాణంలో రాహుల్ రవీంద్రన్‌డైరెక్ట చేస్తున్న చిత్రం ది గర్ల్ ఫ్రెండ్. అనౌన్‌మెంట్ నుంచే సినీ ప్రియుల్లో ఆసక్తిని కల్గించింది.. ఈసినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో రూపొందిస్తునానరు.. విద్య కొప్పినీడి, ధీరజ్ మొగిలినేని నిర్మాతలు..



ఈసినిమా కార్తీక పౌర్ణమి సందర్భంగా హైదరాబాద్‌లో లాంఛనంగా ప్రారంభమైంది.. తొలి సన్నివేశానికి ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ క్లాప్‌ఇచ్చారు.. స్టార్ డైరెక్టర్ మారుతి కెమెరా స్విచ్చాన్ చేశారు. సెన్సేషనల్ డైరెక్టర్ సాయి రాజేష్ తొలిసన్నివేశానికి దర్శకత్వం వహించారు. వైవిధ్యమైన ప్రేమకథతో తెరకెక్కుతోంది.. త్వరలో రెగ్యులర్ షూటింగ్‌కు వెళ్లనుంది.

# 'కంటెంట్ ఉంటే ఆడియెన్స్ ఆదరిస్తారు'



**కంచర్ల ఉపేంద్ర హీరోగా, సావిత్రి కృష్ణ హీరోయిన్‌గా, ఆర్యన్ సుభాష్ ఎస్‌కె దర్శకత్వంలో ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ పతాకంపై కంచర్ల అచ్యుతరావు నిర్మించిన ఉపేంద్రగాడి అడ్డా చిత్రం డిసెంబర్ 1న విడుదల కానుంది.. ఈసందర్భంగా హీరో కంచర్ల ఉపేంద్ర మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

కొత్తగా పరిచయం కాబోతున్న నన్ను హీరోగా పెట్టి, మా నాన్న ఐదు సినిమాలు ఒకేసారి తీస్తుండటం నా అదృష్టం... తప్పకుండా నా ప్రతిభను నిరూపించుకుంటాను.. ఒక కొత్త హీరో ప్రేక్షకులకు దగ్గరయ్యే అన్ని అంశాలు ఇందులోఉన్నాయి.. ఓరోజు వైజాగ్ కళాకారుల పిక్నిక్‌కు చీఫ్ గెస్ట్‌గావెళ్లాను.. అక్కడ నన్నుచూసి ఓ దర్శకుడు కథ చెప్పటం, సినిమా లోకి రావటం జరిగింది.. సెప్టెంబర్ 2న పవన్ కల్యాణ్ పుట్టినరోజు నాడు నా మొదటి సినిమామొదలైంది.. ఆ తర్వాత అక్టోబర్‌లోమరో సినిమా స్టార్ట్ అయ్యింది. ఇక ఉపేంద్రగాడి అడ్డా యూత్‌ఫుల్ మాస్ ఎం టర్‌టైనర్‌గా రూపొందించాం.. ప్రతిఒక్కరూ కనెక్ట్ అవుతారు. సోషల్ మీడియాను యూజ్ చేసేవారు కూడ ఈసినిమా గురిం చి తెలుసు కుంటారు. నా సినిమాలో నా పేరు ఉపేంద్ర. నను పుట్టిన అడ్డాలో కథ మొదలవుతుంది.. అందుకే ఆ టైటిల్‌పెట్టాం.. కథ పరంగా డిమాండ్ కూడ చేసింది.. నాచుట్టూనే కథ తిరుగుతుంది.. ఇందులో ఓ చక్కటి సందేశం కూడ ఉంది. ఫోన్ ఉంటే, దాన్ని యూజ్ చేసుకునే విధానంలో ఎటువంటి మంచి చెడులు అనేవిచూశాం. మహిళలు ఏవిధంగా వీటిని యూజ్ చేస్తున్నారు. ఇక సమాజంలో విలువలు ఏ విధంగా ఉటాయి అనేవి చూపించాం.. వైజాగ్‌సత్యానంద్‌గారి వద్ద నటన కొద్దిగా నేర్చుకున్నా.. ఆ తర్వాత నా కొచ్చిన కాన్ఫిడెంట్‌తో ముందుకు సాగాను.. 11 సినిమాలు చేయాలని నాన్నగారు నియమం పెట్టుకున్నారు. ఇప్పటికే నాలుగు సినిమాలు 70శాతం పూర్తయ్యాయి.. కొత్త దర్శకులను, నటీనటులను ప్రోత్సహించాలనే నిర్మాణ సంస్థను స్థాపించాం..

# రణ్‌బీర్ కపూర్ నా ఫేవరేట్ యాక్టర్:మహేష్ బాబు

రణ్‌బీర్ కపూర్ హీరోగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందిన చిత్రం యానిమల్.. రష్మిక మందన్న హీరోయిన్‌గా నటించింది.. అనిల్ కపూర్, బాబీడియోల్ ఇతర పాత్రల్లో నటించారు. ఈచిత్రం డిసెంబర్ 1న హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదలకానుంది. ప్రీరిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు.. సూపర్‌స్టార్ మహేష్‌బాబు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ, యానిమల్‌కు మీరు ఇంతగా ఆదరణ చూపిస్తుంఏ చాలా ఆనందంగా ఉందన్నారు. ఈసినిమా ట్రైలర్ చూశానని, మెంటలొచ్చేసిందన్నారు. ఇంత ఒరిజినల్ ట్రైలర్‌ను నేనుఇప్పటి వరకూ చూడలేదన్నారు. మన స్వ్రా ర్తిగా ఫీలై చెబుతున్నానని అన్నారు. రణ్‌బీర్‌కు నేను పెద్ద అభిమానిని అని అన్నారు. ఆయనతో ఈ విషయం ఎప్పుడో చెప్పాకానీ, ఆయనసీరియస్‌గా తీసుకోలేదన్నారు. అందుకే ఈ వేదికపై మరోసారి చెబుతున్నానని అన్నారు.. ఆయన ఇండియాలో ది బెస్ట్ యాక్టర్ అని నా అభిప్రాయం అని మహేష్‌బాబు ప్రశంసించారు.. తప్పకుండా బ్లాక్‌బస్టర్‌విజయాన్ని అందుకుంటుందన్నారు. రణ్‌బీర్ కపూర్ మాట్లాడుతూ, నిర్మాతలు భూషణ్, ప్రణయ్, దిల్‌రాజు యానిమల్ యూనిట్‌కు ధన్యవాదాలు అన్నారు. సందీప్‌రెడిన చాలా స్పెషల్‌డైరెక్టర్ అన్నారు.. ఆయనతో వర్క్‌చేయటం ఆనందం కల్గిందన్నారు. అనిల్‌కపూర్‌గారికి ధన్యవాదాలు అని తెలిపారు. కార్యక్రమంలో సందీప్‌రెడ్డి వంగా, రష్మిక, నిర్మాత భూషణ్‌కుమార్, నిర్మాత దిల్‌రాజు,తెలంగాణ మంత్రి మల్లారెడ్డి,అనిల్‌కపూర్, బాబీడియోల్ మాట్లాడారు.






# 'హను-మాన్' నుంచి మరోపాట

దర్శకుడు ప్రశాంత్ వర్మ, హను-మాన్‌టీం తేజ సజ్జ లీడ్‌రోల్ నటించిన ఒరిజినల్ సూపర్‌హీరో చిత్రం హను-మాన్.. రెండో పాట సూపర్‌హీరో హనుమాన్‌ను లాంచ్ చేసిప్రమోషన్స్‌లో దూకుడుపెంచారు.. బాలల దినోత్సవం సందర్భంగా విడుదలైన ఈ పాట చిన్నారులతో పాటు పెద్దలను కూడ ఆకట్టుకుంది.. మంగళవారం హనుమాన్ టీం చిత్రంలోని మూడవ సింగిల్ 'ఆవకాయ ఆంజనేయ..'సాంగ్‌ను గ్రాండ్‌గా విడుదల చేశారు.. మాసీ బీట్‌లతోకూడిన ఈ గ్రూవీ ఫోక్ సాంగ్‌ను అనుదీప్ దేవ్ అద్భుతంగా స్వరపరిచారు.. అమృత అయ్యర్‌తపాటు వయసుమళ్లిన మరో మహిళ ఆవకాయ ఊరగాయను సిద్ధం చేస్తున్న సన్నివేశంతో పాత్ర ప్రారంభమవుతుంది. హనుమాన్ చాలీసా భక్తిగీతం అయితే.. సూపర్ హీరో హనుమాన్ హిలేరియస్ సాంగ్, మూడవ పాట ఆవకాయ ఆంజనేయ..ఫోక్ నెంబర్.. ఈ ఆల్బమ్‌లో విభిన్న జానర్ల పాటలుంటాయి.. ఈసందర్భంగా హీరో తేజ సజ్జ మాట్లాడుతూ, ఇదొక ఎమోషన్..అలాంటి కల్చర్‌ను కమర్షియల్ వేలో చాలా



గొపనపగా చూపించటానికి ప్రశాంత్‌గారు ప్రయత్నించారన్నారు. ఈసంక్రాంతికి హనుమాన్ థియేటర్ల లోకి రాబోతోందని తెలిపారు. ఈ పండక్కి హనుమాన్‌తో పండగ చేసుకుందాం అని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు ప్రశాంత్ వర్మ, సంగీత దర్శకుడు అనుదీప్ మాట్లాడారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రాన్ని శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు.. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా అష్ఫిన్‌రెడ్డి, లైన్ ప్రొడ్యూసర్‌గా వెంకట్ కుమార్ జెట్టి, అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా కుశాల్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. హను-మాన్ చిత్రం వచ్చే ఏడాది జనవరి 12న తెలుగు, హిందీ, మరాఠీ, తమిళ, కన్నడ, మలయాళ, ఇంగ్లీషు, స్పానిష్, కొరియన్, చైనీస్, జపనీస్ సహా పలు భారతీయ భాషల్లో పాన్‌వరల్డ్ మూవీగా విడుదల కానుంది.

# 'ఎం4ఎం' (మోటివ్ ఫర్ మర్డర్) టైటిల్ టీజర్

నిర్మాత మోహన్ వడ్లపట్ల దర్శకులుగా మారి ఎం4ఎం అనేసినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈచిత్రంలో హీరోయిన్‌గా జో శర్మ (యుఎస్ఎ), సంబీత్ ఆచార్య హీరోగా నటిస్తున్నారు.. ఈసినామాకు మోహన్ వడ్లపట్ల, జోశర్మ, రాహుల్ అడబాల కథను అందించారు.. మోహన్ మీడియా క్రియేషన్స్ జో శర్మ మెక్విన్ గ్రూప్ సంయుక్తంగా ఈచిత్రాన్ని నిర్మించారు.. తాజాగా ఈచిత్రం నుంచి టైటిల్ టీజర్‌ను ప్రముఖ నిర్మాత దిల్ రాజు విడుదల చేశారు. ఇండస్ట్రీలో సక్సెస్,ఫెయిల్యూర్‌లు అనేది కామన్ అన్నారు. దర్శకుడిగా మారి మోహన్ తెరకెక్కించిన ఈచిత్రాన్ని తీశారన్నారు. టీజర్ ఆసక్తిగా ఉందన్నారు. మంచి సినిమాలను ప్రేక్షకులు ఎపుడూ ఆదరిస్తూనే ఉన్నారని తెలిపారు. ఈచిత్రం పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. జోశర్మ, ఎంఆర్‌సి చౌదరి, మోహన్ వడ్లపట్ల, రాహుల్ అడబాల తదితరులు మాట్లాడారు..



# పూర్వీకులకు నివాళిగా 'రజాకార్'

బాబీ సింహా, వేదిక, అనుష్య త్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ, మకరంద్ దేశ్‌పాండే నటీనటులుగా సమర్‌వీర్ క్రియేషన్స్ బ్యానర్‌పై యాటా సత్యనారాయణ దర్శకత్వంలో గూడూరు నారాయణరెడ్డి నిర్మిస్తున్న చిత్రం రజాకార్.. మంగళవారం ఈసినిమా నుంచి పోతుగడ్డ మీద.. సాంగ్‌ను విడుదలచేశారు.. హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో ఎగ్జిక్యూటివ్‌ప్రొడ్యూసర్ పోతిరెడ్డి అంజిరెడ్డి, దర్శకుడు యాటా సత్యనారాయణ, అనుష్య త్రిపాఠి, ప్రొడక్షన్‌డిజైనర్ తిరుమల



తిరుపతి, సంగీత దర్శకుడు భీమ్స్‌సిసిరోలియో తదితరులు పాల్గొన్నారు. దర్శకుడు యాటా సత్యనారాయణ మాట్లాడుతూ, సుద్దాల హనుమంత, జానకమ్మ వంటి పోరాట యోధుల ఉగ్గుపాటలతోపెరిగామని, సినిమా తీస్తున్నంతసేపు కళ్లలో ఎమోషన్, గుండెల్లో ఆవేశం వదలై పారుతుందన్నారు.. ఇవాళ స్టేజ్‌పై సుద్దాల అశోక్ తేజ, బీమ్స్ గార్లు కావాలనే ఎమోషనల్ కాలేదన్నారు. మా పూర్వీకుల చరిత్రలో అంత ఆవేదన నిండిఉందన్నారు. ఈచిత్రంలో బాబీ సింహా నటన చూస్తే ఆశ్చర్యపోతారన్నారు. తనలో కొత్త నటుడినిచూస్తారన్నారు. అనుష్య త్రిపాఠి బాగా చేసిందన్నారు. సపోర్ట్ చేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపార.కార్యక్రమంలో బాబీ సింహా, సుద్ధాల అశోక్‌తేజ, హీరోయిన్ అనుష్య త్రిపాఠి తదితరులు మాట్లాడారు.

# రాజేంప్రసాద్, అర్చన ప్రధాన పాత్రల్లో 'షష్టిపూర్తి'

రూపేష్ హీరోగా ఎంఎఎ ఎఎఐ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తున్న సినిమా షష్టిపూర్తి.. రాజేంద్రప్రసాద్, అర్చన ప్రధాన పాత్రధారులు. క్లాసిక్ ఫిల్మ్ లేడీస్ టైలర్ విడుదలై 37 సంవత్సరాల తర్వాత వాళ్లిద్దరూ కలిసి నటిస్తున్న చిత్రమిది.. ఆకాంక్షా సింగ్ హీరోయిన్. పవన్ ప్రభ దర్శకుడు.. రూపేష్‌చౌదరి నిర్మాత. సినిమా చిత్రీకరణ 80శాతం పూర్తయింది. ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి ఈసినిమా



ఫస్ట్‌లుక్‌ను విడుదలచేశారు. దర్శకుడు పవన్ ప్రభ మాట్లాడుతూ, పిల్లలు ఎవరైనా తమ తల్లిదండ్రులు పెళ్లి చూడలేరు. షష్టిపూర్తి ద్వారా ఆ లోటను తీర్చుకునే అవకాశాన్ని భగవంతుడు కల్పించాడని అన్నారు. ఈ నేపథ్యంలో రూపొందుతున్న చిత్రమన్నారు. కొంత టాకీ, ఇంపార్టెంట్ యాక్షన్ సీన్ ఒకటి బ్యాలెన్స్ ఉందన్నారు. రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో ఎక్కువగా షూటింగ్ జరిగిందన్నారు. కార్యక్రమంలో నిర్మాత, హీరో రూపేష్ మాట్లాడుతూ, కుటుంబ బంధాలు, విలువల గురించి రూపొందిన చిత్రమన్నారు.

# అందరికీ నచ్చే అంశాలతో తీశాం:

**క్రైమ్ సస్పెన్స్ థ్రిల్లర్‌లో క్లూస్ టీం ప్రాముఖ్యతను చూపించేలా తెరకెక్కిన చిత్రం అధర్వ... ఈమూవీని నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమర్పణలో పెగ్గోఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మించారు.. ఈమూవీలో కార్తీక్‌రాజు, సిమ్రాన్‌చౌదరి, ఐరా హీరోహీరోయిన్లుగా నటించారు.. ఈచిత్రానికి మహేష్‌రెడ్డి దర్శకత్వం వహించారు.. సుభాష్‌నూతలపాటి నిర్మించారు. విజయ, ఝాన్సీ ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు.. డిసెంబర్1న ఈచిత్రం థియేటర్లలోకి రానుంది. ఈనేపథ్యంలో చిత్ర నిర్మాత సుభాష్ నూతలపాటి మీడియాతో మాట్లాడారు.**



**ఈ ప్రాజెక్టు మీ దగ్గరకు ఎలా వచ్చింది? జర్నీ ఎలా సాగింది?**

మహేష్‌రెడ్డిగారు నాకు కథ నెరేట్ చేసిన విధానం నచ్చింది.. ఎంతో థ్రిల్లింగ్‌గా అన్పించింది.. క్లూస్ డిపార్ట్‌మెంట్ గురించి బాగా చెప్పారు. కథ నచ్చటంతో సిని మాను స్టార్ట్ చేశాం.

**మీకు సినిమా నేపథ్యం ఉందా? ఇంతకు ముందు ఏమైనా సినిమాలు నిర్మించారా?**

నేను యూకెలో ఉంటాను.. వెకేషన్ కోసం వచ్చినపుడు మా నాన్న ఆల్‌రెడీన సినిమాను తీస్తున్నారు. ఇంతకు ముందు వేరే బ్యానర్‌లో ఓసినిమాను కూడ చేశాం.. మాకు అధర్వ రెండో చిత్రం.

**ఈచిత్రంలో మీకు నచ్చిన పాయింట్స్ ఏంటి?**

ప్రస్తుతం అందరూ థ్రిల్లర్ మూవీస్‌ను ఇష్టపడుతున్నారు.. ఇందులో సస్పెన్స్, థ్రిల్లింగ్ అంశాలుంటాయి.. క్లూస్‌టీం డిపార్ట్‌మెంట్ మీద ఇంతవరకు సినిమా రాలేదు. వారు చేసే పనిని ఇందులో మరింత డీటైలింగ్‌గా చూపిస్తాం.. ప్రతి పది నిముషాలకు ఓ ట్విస్ట్ ఉంటుంది.

**అనుకున్న బడ్జెట్‌లో తెరకెక్కించారా?**

ప్రతిసినిమాకు బడ్జెట్ పెరుగుతూనే ఉంటుంది. అయితేసినిమాను మరింత బాగా తీయాలనే ఉద్దేశనయంతోనేఖర్చుపెడతాం.. ఈసినిమాకోసం స్పెషల్ సెట్స్ వేశాం.. వాటి గురించిఇపుడే చెప్పలేం. .సినిమా చూస్తే తెలుస్తుంది.

**మీ ఫ్యామిలీ ఈచిత్రాన్ని వీక్షించిందా? వారికి ఏ పాయింట్స్ నచ్చాయి?**

అధర్వ చిత్రంలో అన్ని రకాల ఎమోషన్స్ ఉంటాయి.. అన్ని రకాల జానర్లు ఇందులోఉంటాయి.. ఒక్కొక్కరికి ఒక్కో పాయింట్ నచ్చింది.. ముఖ్యంగా ట్విస్టులు అందరినీ ఆకట్టుకున్నాయి.

# ఐస్‌లాండ్‌లో ఒకేరోజు 700 భూకంపాలు



## అగ్నిపర్వత విస్ఫోటన ముప్పు

**ఐస్‌లాండ్, నవంబర్ 28:** ఐరోపాలో అత్యధిక క్రియాశీలక అగ్నిపర్వత వ్యవస్థలకు నిలయమైన ఐస్‌లాండ్‌లో ఆదివారం 700 భూకంపాలు సంభవించాయి. సోమవారంఉదయం గ్రిందావిక్ పట్టణానికి సమీపంలో 48 గంటల్లో బలమైన భూకంపం సంభవించినట్లు ఇండిపెండెంట్ ఒక నివేదికలో పేర్కొంది. అగ్నిపర్వత విస్ఫోటనం సంభావ్యత ఉందని ఐస్లాండ్ మెటీరియాలజికల్ ఆఫీసు హెచ్చరికలు చేసింది. అక్టోబర్ చివరలో రాజధాని రేక్‌జావిక్‌కు సమీపంలో ఉన్న ప్రాంతంలో భూకంప కార్యకలాపాలు, భూగర్భ లావా ప్రవాహాలు పెరిగినప్పటి నుంచి ఐస్‌లాండ్ అధిక ప్రమాద ముప్పును ఎదుర్కొంటోంది. ఆదివారం దాదాపు 300 భూకంపాలు సంభవించాయి. పట్టణానికి సమీపంలో అర్ధరాత్రి ఒక గంటలకు పైగా ఇవి కొనసాగాయి.

ఈ నెల 26న గ్రిందావిక్‌కు ఉత్తరాన ఉన్న డైక్ సమీపంలో దాదాపు 700 భూకంపాలు గుర్తించాం అని పేర్కొంది. గత 48 గంటల్లో 2.7 తీవ్రతతో బలమైన భూకంపం నమోదైందని వాతావరణశాఖ తెలిపింది. నగరం అంతటా పెద్ద అగాధాలు కనిపించడంతో భూకంప కార్యకలాపాలు అగ్నిపర్వత విస్ఫోటనం పొంచి ఉన్నందున పౌరులు గ్రిందావిక్‌ను వదిలి వెళ్లాలని ఆదేశించారు. ఇది ఇప్పటికీ ఇక్కడ ప్రమాదకరం. నేను ఇంతకు ముందెన్నడూ చూడలేదు. సాధారణంగా బయటికి వెళ్లడానికి కొన్ని నిమిషాల హెచ్చరిక ఉంటుంది. కానీ ఈ రోజు ఉన్న వాతావరణం మాకు ఇంకా తక్కువ ఉంది అని పౌర రక్షణ అధికారి ఒకరు చెప్పారు. ప్రతిదీ నమ్మశక్యంగా లేదు. నేను డిస్టోపియన్ సినిమాలో ఉన్నట్లు భావిస్తున్నాను. నేను ఈ పీడకల నుంచి బయటపడేందుకు ప్రయత్నిస్తున్నాం అని గ్రిందావిక్ పట్టణానికి చెందిన ఆండ్రియా అనే ఓ వ్యక్తిఅన్నారు. అయిదుగురు ఐస్‌లాండ్ మంత్రులు శుక్రవారం గ్రిందావిక్‌కు పట్టణానికి చెందిన ఆండ్రియా అనే ఓ వ్యక్తి అన్నారు. అయిదుగురు ఐస్‌లాండ్ మంత్రులు గ్రిందావిక్‌ను సందర్శించారు. అక్కడ నుంచి ఖాళీచేసిన నివాసితులను తమ వ్యక్తిగత వస్తువులను తీసుకోవడానికి అనుమతించారు. అయితే మౌలికసౌకర్యాలు దెబ్బతినడంతో అక్కడి ప్రజలు తిరిగి గ్రిందావిక్‌కి రావడానికి కొన్ని నెలల సమయం పడుతుందని పబ్లిక్ సేఫ్టీ డైరెక్టర్ విదార్ రేనిసన్ చెప్పినట్లు ఐస్‌లాండ్ మీడియా పేర్కొంది.

## పాక్ సహా మూడు దేశాలను కుదిపేసిన భూకంపాలు

**ఇస్లామాబాద్, నవంబరు 28:** పాకిస్థాన్, న్యూగినియా, టిబెట్ ప్రాంతంలో మంగళవారం తెల్లవారుఝామున భూకంపాలు చోటు చేసుకున్నాయి. పాకిస్థాన్‌లో 4.2 తీవ్రతతో మంగళవారం తెల్లవారుఝామున 3.38 గంటలకు భూకంపం సంభవించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ తెలిపింది. భూకంపకేంద్రాన్ని 34.66 డిగ్రీల ఉత్తర అక్షాంశం 73.51 డిగ్రీల తూర్పు రేఖాంశం మధ్య 10 కిలోమీటర్ల లోతులో గుర్తించినట్లు పేర్కొంది. అయితే భూకంప కారణంగా ఆస్తి, ప్రాణనష్టం గురించి ఇప్పటివరకు ఎటువంటి సమాచారం తెలియరాలేదని ఎన్‌సిఎస్ వెల్లడించింది. అయితే, దీనికి ముందు పపువా న్యూగినియా తీరంలో రిక్టర్ స్కేల్‌పై 6.5 తీవ్రతతో భూకంపం చోటు చేసుకుందని చెప్పింది. మంగళవారం తెల్లవారుఝామున 3.16 గంటలకు భూకంపం వచ్చిందని తెలిపింది. అమెరికా జియోలాజికల్ సర్వే మాత్రం భూకంప తీవ్రతను 6.6గా పేర్కొంది. ఆస్ట్రేలియా వాతావరణ విభాగం మాత్రం ఈ భూకంపం వల్ల తమ తీరానికి ప్రస్తుతం సునామీ ముప్పు లేదని పేర్కొంది. ఇక, చైనా సరిహద్దుల్లో టిబెట్ లేదా జియాంగ్‌లో ఉదయం 3.45 గంటలకు రిక్టర్ స్కేల్‌పై 5.0 తీవ్రతతో భూకంపం సంభవించిందని, భూకంప కేంద్రం 140 కిలోమీటర్ల లోతున ఉన్నట్లు గుర్తించినట్లు వెల్లడించింది. మంగళవారం ఉదయం కొద్ది నిమిషాల వ్యవధిలోనే మూడు వేర్వేరు దేశాల్లో భూకంపాలు నమోదయ్యాయి.

## భారీగా బంగారం స్వాధీనం

**న్యూఢిల్లీ, నవంబరు 28:** రెండు కిలోల బంగారంతో వెళుతున్న ఒక ట్రక్కును బెంగాల్ చెక్‌పోస్టు వద్ద తనిఖీ అధికారులు పట్టుకున్నారు. ఈ బంగారంవిలువ మొత్తం 1.27కోట్లవరకూ ఉంటుందని వెల్లడించారు. బంగ్లాదేశ్‌నుంచి వస్తున్నా ఖాళీ ట్రక్కుల ద్వారా బంగారాన్ని భారత్‌లోకి స్మగ్లింగ్ చేస్తున్నట్లు తెలిపారు. 145వ బెటాలియన్‌కు చెందిన బిఎస్ఎఫ్ జవాన్లు ఈతనిఖీలు ముమ్మరం చేసారు. తనిఖీల్లోనే 2054.110 గ్రాముల బంగారం వివిధ సైజుల్లో పట్టుబడింది. ఐసిపి పెట్రాపోల్ వద్ద బిఎస్ఎఫ్ తనిఖీల్లో ఈ బంగారం స్మగ్లింగ్ బయటపడింది. 17 బంగారం ముక్కలతో ఉన్న స్మగ్లర్‌ను పోలీసులు పట్టుకున్నారు. ట్రక్కు కానయబిన్‌లో వాటిని దాచి ఉంచి రవాణాచేస్తున్నాడు. భారత్ బంంగ్లాదేశ్ బోర్డర్ మధ్య ఉన్న 4097.70 కిలోమీటర్ల సరిహద్దును బిఎస్ఎఫ్ పహారాకరాస్తోంది. ప్రాథమిక దర్యాప్తు తర్వాత ట్రక్కును ఐసిపి పెట్రాపోల్ చెక్‌పోస్టు ఆవరణకు తరలించారు. ఎనిమిది బంగారం బిస్కట్లుతోపాటు 17 బంగారపు కడ్డాలను స్వాధీనంచేసుకున్నామని అధికారులు తెలిపారు. బంగారం క్యూబ్‌లు, ఐదు చిన్నపాటి బార్లు విభిన్న సైజుల్లో వారికి లభించినట్లు తేలింది. స్మగ్లర్‌ను అబ్దుల్ జొహాబ్ మాలిక్‌గా గుర్తించారు.

## కేజ్రీవాల్‌కు గోవా కోర్టు సమన్లు



**పనాజి,నవంబరు 28:** ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు గోవాకరోర్టు సమన్లు జారీచేసింది. అంతేకాకుండా ఆయన ఈనెల 29వ తేదీ అంటే బుధవారం కోర్టుకు హాజరుకావాలని ఆదేశించిద్ఇ. ఆమ్ ఆద్మీపార్టీ గోవా యూనిట్ దీనిపై స్పందించింది. సమన్లు అందుకున్నామరని, అయితే తమ ఢిల్లీ ముఖ్యమంత్రిపై దాఖలయిన కేసు వివరాలు తెలియవని వెల్లడించింది. కోర్టు వర్గాల వివరాల ప్రకారం ప్రజాప్రతినిధ్య చట్టం సెక్షన్ 171/ఇ, ఐపిసిలోని లంచం వ్యవహారాలకు సంబంధించిన వివరాలను పొందుపరిచారు. పనాజిలోని జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ ఈ సమన్లును జారీ చేసారు. ఆప్ గోవా చీఫ్ అమిత్ పాలేకర్ మాట్లాడుతూ మంగళవారమే తమకు సమన్లు అందాయని కేవలం ఒక్కరోజు మాత్రమే గడువు ఉన్నదని అన్నారు. 2018లోనే ఛార్జిషీటు దాఖలుచేసారని అయితే ఈకేసుకు సంబంధించిన వివరాలు తెలియవన్నారు. పాలేకర్ కూడా న్యాయవాది కావడంతో కేజ్రీవాల్ తరపున కోర్టుకు బుధవారం హాజరు కానున్నట్లు తెలిపారు.

## అమెరికా అభ్యర్థనకు ఓకే.. కెనడాకు మాత్రం నో

### కీలక కేసుల దర్యాప్తుపై భారత దౌత్యవేత్త వ్యాఖ్యలు




**ఒట్టావా,నవంబరు 28 :** ఖలిస్తా ఉగ్రవాదులు నిజ్జర్,పన్నూలకు సంబంధించిన కేసులల్లో అమెరికా, కెనడా కోరిన దర్యాప్తులకు భారత్ వేర్వేరుగా స్పందించింది. ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్‌సింగ్ పన్నూ హత్యకు కుట్ర కేసులో అమెరికా దర్యాప్తునకు భారత ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని కెనడాలోని భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మ వెల్లడించారు. కానీ, నిజ్జర్ హత్య కేసులో మాత్రం కెనడా దర్యాప్తునకు ఢిల్లీ కారణంగానే భారత ప్రభుత్వం స్పందన కూడా వీరి విషయంలో భిన్నంగా ఉందని ఆయన వివరించారు. కెనడాలో ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సంజయ్ కుమార్ వర్మ కీలక వ్యాఖ్యలు చేశారు.

నాకు తెలిసినంత వరకు (పన్నూ హత్య కుట్రకేసు) దర్యాప్తునకు సంబంధించి అమెరికా అధికారులు నిర్దిష్టమైన గురించి ఆ దేశం కీలక సమాచారం అందించింది. ఈ కుట్రలో భారత్‌లోని వారికి సంబంధం ఉండొచ్చని అమెరికా భావించింది. ఇక్కడ భారత్‌కు సంబంధం అంటే.. ప్రభుత్వానికి అని కాదు. 140కోట్ల మందిలో ఎవరో ఒకరికి అని. న్యాయపరంగా ఆ సమాచారం సమర్థించదగినది కావడంతో అమెరికా దర్యాప్తునకు భారత ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోంద్ధి అని సంజయ్ వర్మ వ్యాఖ్యానించారు. ఇక, నిజ్జర్ కేసు విషయానికొస్తే.. దీని దర్యాప్తునకు సంబంధించి కెనడా నుంచి ఎలాంటి నిర్దిష్టమైన సమాచారం లేదా ఆధారాలు అందలేదు. కేసు గురించి ఎలాంటి వివరాలు లేనప్పుడు.. మేం దానిపై ఎలా స్పందించగలం? అందుకే, ఆధారాలివ్వండని మేం అడుగుతున్నాం. ఆ సమాచారం ఇవ్వనంతవరకు కెనడా దర్యాప్తుపై మేం ఎలాంటి నిర్ణయం తీసుకోలేం. ఈ రెండు కేసుల్లో స్పందన భిన్నంగా ఉండడానికి కారణమిద్దే అని సంజయ్ వర్మ వెల్లడించారు.

## పురాతన శిల్పాల వివాదం, ప్రధానుల భేటీ రద్దు



**లండన్,నవంబరు 28 :** పురాతన శిల్పాలను తిరిగిచ్చే విషయంలో తలెత్తిన వివాదం కారణంగా ..గ్రీక్ ప్రధానితో సమావేశాన్ని బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ రద్దుచేసుకున్నారు.పురాతన శిల్పాలను తిరిగిచ్చే విషయంలో తలెత్తిన వివాదం.. బ్రిటన్-గ్రీస్ మధ్య దౌత్యపరమైన వివాదానికి కారణమైంది. దీంతో బ్రిటన్ ప్రధానిపై గ్రీస్ ప్రధాని ఆరోపణలు చేశారు. వివరాల్లోకి వెళితే.. బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ మంగళవారం లండన్‌లో గ్రీస్ ప్రధాని కిరియా కోస్ మిత్స టాకిస్‌తో సమావేశం కావాల్సి ఉంది. అనూహ్యంగా ఈ భేటీని రిషి సునాక్ రద్దు చేసుకున్నారు. బ్రిటిష్ మ్యూజియంలో ఉన్న 2500 ఏళ్లనాటి పార్థినాన్ శిల్పాలను తిరిగిచ్చే విషయంలో గ్రీస్ పట్టుదలగా ఉండడం, దాని గురించి ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉందన్న అనుమానాలతో భేటీని రద్దు చేసినట్లు వార్తలు వెలువడ్డాయి. "కేవలం శిల్పాల కోసం సమావేశం నిర్వహించాలనుకుంటే.. అది సరైంది కాదు" అని బ్రిటన్ ప్రభుత్వాధికారి ఒకరు వ్యాఖ్యానించారు. వాటిని గ్రీస్‌కు తిరిగి ఇచ్చే ఆలోచన తమకు లేదని తెలిపారు."పార్థినాన్ శిల్పాల విషయంలో గ్రీస్ వైఖరిని ఇప్పటికే స్పష్టం చేశాం. బ్రిటన్ ప్రధానితో వీటి గురించి చర్చించే అవకాశం ఉంటుందని ఆశించా. తమ పదవి ప్రాధాన్యత, దానిపై న్యాయపరమైన నమ్మకం కలిగిన వారు ఇతరుల వాదలను ఎదుర్కొనేందుకు భయపడరు. ముందే షెడ్యూల్ చేసిన సమావేశాన్ని కొన్ని గంటల ముందు బ్రిటన్ ప్రధాని రద్దు చేయడంపై నాకు కలిగిన చిరాకును వారికి తెలియజేస్తాను' అని గ్రీస్ ప్రధాని తెలిపారు. పార్థినా శిల్పాలను బ్రిటన్ మ్యూజియంలో ఉంచడం అంటే.. మోనాలిసా పెయింటింగ్‌ను రెండు భాగాలు చేయడంతో సమానమని కిరియోకోస్ మిత్స టాకిస్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుత సమస్య ఆ శిల్పాల యమజాని ఎవరనే దాని గురించి కాదు, వాటిని ఒక్కటిగా కలపడం గురించి కాదు, వాటిని ఒక్కటిగా కలపడం గురించని కిరియాకోస్ బిబిసి ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు. మరోవైపు గ్రీస్ ప్రధానితో సమావేశం రద్దుపై బ్రిటన్ ప్రధానమంత్రి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.గ్రీస్‌తో సంబంధాలు కలిగి ఉండటం బ్రిటన్‌కి ఎంతో ముఖ్యం. అక్రమ వలసలపై ఇరు దేశాలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంద్ధి అని తెలిపింది. అయితే,గ్రీస్ ప్రధానితో చర్చలు జరిపేందుకు ప్రధాని రిషి సునాక్‌కి బదులు, ఉపప్రధాని ఒలివర్ డౌడెన్ అందుబాటులో ఉంటారని ప్రకటనలో పేర్కొంది.

## హత్యకేసు నిందితుడిపై లారెన్స్ గ్యాంగ్ కాల్పులు

**భివాని,నవంబరు 28:** ఒక హత్యకేసులో నిందితుడిని మట్టుపెట్టే లక్ష్యంతో నలుగురు షార్ప్‌షూటర్లు రెండు బైకులపై వచ్చి కాల్పులు జరిపిన సంఘటన భివానిలో సంచలనం కలిగించింది. తన ఇంటి బయట నిలుచుని ఉన్న ఇంటి యజమాని హరికిషన్‌పైనే ఈకాల్పులు జరిపారు. యజమాని హరికిషన్ చాకచక్యంగా తప్పించుకుని ఇంట్లోకి పారిపోయాడు. దీనితో ఇంటి బయట బలమైన ఇనుపగేటు కావడంతో హంతకులు కాల్పులు జరిపినా హరికిషన్ తప్పించుకున్నాడు. అయితే ఇంతకూ హరికిషన్‌కూడా ఒక హత్యకేసులో నిందితుడే. లారెన్స్ బిష్ణోయి గ్యాంగ్‌లోని రవిబాక్సర్ హత్యకేసులో హరికిషన్ నిందితుడు.

ఇటీవలే బెయిల్‌పై వచ్చాడు. మూడునెలల క్రితమే భివానిపోలీసులు హరికిషన్ హత్యకు వేసిన పథకాన్ని భగ్నంచేసారు. ఐదుగురిని అరెస్టుచేసారు. మళ్లీ దుండగులు రెండు బైక్‌లపై వచ్చి భివానిలోని డాబర్ కాలనీలోని హరికిషన్ నివాసానికి చేరుకున్నారు. ఎప్పుడు బయటికి వస్తాడా అని ఎదురుచూసిన ఆగంతకులు బయటికి వచ్చిన హరికిషన్‌పై కాల్పులు జరిపారు. ఈ దాడిలో హరికిషన్‌కు నాలుగు బుల్లెట్ గాయాలయ్యాయి. రోహతక్‌లోని వైద్యసంస్థకు తరలించినట్లు పోలీసు అధికారి దీపక్ చెప్పారు. కాల్పులు జరిపిన దుండగులను సమీపంలోనే ఉన్న ఒక మహిళ చీపురుతో వెంబడించింది.

దీనితో కాల్పులు జరుపుకుంటూ దుండగులు తాము వచ్చిన బైక్‌లపై పరారయిపోయారు. దుండగుల్లో ఒకడు మహిళపైనా కాల్పులుజరిపినా ఆమె తప్పించుకోవడంతో వెనువెంటనే ప్రమాదాన్ని పసిగట్టిన దుండగులు పరారయ్యారు. అయితే ఆ మహిళ హరికిషన్ బంధువాల లేక సమీపంలో నివసిస్తున్నవారా అన్నది తెలియరాలేదు. మొత్తంగాచూస్తే ఆ మహిళ హరికిషన్ ప్రాణాలను కాపాడింది. కాల్పుల సంఘటన తర్వాత ఆ మహిళ హరికిషన్ ఇంట్లోకి వెళ్లి వాకబుచేయడం విడియోల్లో కనిపించింది.

## ఐదు రాష్ట్రాల్లో 8051 మంది అభ్యర్థులు

### 1452 మందిపై క్రిమినల్‌కేసులు

**న్యూఢిల్లీ, నవంబరు 28:** ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో పోటీచేస్తున్న అభ్యర్థుల్లు నేరచరితులు అత్యధికంగానే ఉన్నారు. మొత్తం 8051 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. మొత్తం అభనయర్థుల్లో 1452 మందిపై క్రిమినల్ కేసులున్నాయి. మరో 959 మంది తీవ్రస్థాయి నేరారోపణలు ఎదుర్కొంటున్నారనట్లు ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక ఎడిఆర్ బయటపెట్టింది. ఈనెల 30న జరుగుతున్న తెలంగాణతోపాటు మిజోరమ్, ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్;; రాజస్థాన్ రాష్ట్రల్లో పోటీచేస్తున్న 89051 మంది అఫిడవిట్లను పరిశీలించిన ఎడిఆర్ వారిలో 1452 మందినేరచరితులున్నారు.మొత్తం అభ్యర్థుల్లో 2117మంది జాతీయ పార్టీలకు చెందినవారున్నారు. 20561 మందిప్రాంతీయ పార్టీలకు చెందినవారున్నారు. ఇక ఎలాంటిగుర్తింపులేని పార్టీలకు చెందిన 537 మంది పోటీలోఉన్నారు. వీరితో పాటు స్వతంత్రులుగా మరో 3346 మంది అభ్యర్థులుగా ఉన్నట్లు ఎడిఆర్ నివేదికలో వెల్లడించింది. ఐదు రాష్ట్రాల్లో 22మంది అభ్యర్థులపై హత్యకేసులున్నాయి. మరో 82 మందిపై హత్యాయత్నం కేసులున్నాయి. మరో 1076 మందిపై మహిళలపై నేరాలకు పాల్పడినట్లు కేసులున్నాయని ఎడిఆర్ తన నివేదికలో తెలిపింది. వీరిలో ఐదుగురు అభ్యర్థులు అత్యాచారాలకు పాల్పడినట్లు కేసులు నమోదయ్యాయని ఎడిఆర్ తెలిపింది. ప్రజాస్వామ్య విధానంలో జరుగుతున్న ఈఎన్నికల్లో కూడా నేరచరిత్ర కలిగినవాళ్లు పోటీ చేస్తుండటాన్ని ప్రజా సంఘాలు మేధావి సంఘాలు తప్పుపడుతున్నాయి. ప్రబుత్వాన్ని నడిపే పాలకులు ప్రజల్ని పాలించే ప్రజాప్రతినిధులు ఎలాంటి నేరచరిత్ర లేనివారు ఉండాలని కోరుకుంటున్నారన్నారు. అలాంటి వాళ్లనే ఓటువేసి గెలిపించాలనికోరారు.

## రాజస్థాన్ ముఖ్య ఎన్నికల అధికారికి అస్వస్థత

**జైపూర్, నవంబరు 28:** రాజస్థాన్ ముఖ్య ఎన్నికల అధికారి ప్రవీణ్ గుప్తా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మంగళవారం ఆయన జైపూర్‌లోని సవాయి మాన్‌షింగ్‌ప్రభుత్వ ఆసుపత్రిలో చేరినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయ ప్రతినిధి వెల్లడించారు. అనారోగ్యానికి గురైన ప్రవీణ్ గుప్తా ఆసుపత్రిలోచేరి హెల్త్‌చెకప్, ఇసిజి పరీక్షలు చేయించుకున్నారు. పూర్తి వైద్యపరీక్షలకోసం ఆయన్ను ఐసియుకి తరించినట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. రాజస్థాన్ కేడర్‌కు చెందిన 1995 బ్యాచ్‌ఐఎఎస్ అధికారి అయిన ప్రవీణ్ కుమార్ గుప్త రాష్ట్ర సిఇఒగా అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడానికిగాను అవిరళ కృషి చేసారు. రాజస్థాన్‌లోని 200 అసెంబ్లీ నియోజక వర్గాలకుగాను 199 స్థానిలో నవంబరు 25న ఎన్నికలుజరిగాయి. డిసెంబరు 3న ఓట్లలెక్కింపు జరుగుతుంది.




## యుఎస్‌ఎ ప్రార్థనా స్థలాల్లో రాజకీయాలొద్దు

### ఖలిస్థానీల దుశ్చర్యపై 'సిఖ్స్ ఆఫ్ ఆమెరికా' ఖండన

**వాషింగ్టన్, నవంబరు 28 :** అమెరికాలో గురుద్వారాకు వెళ్లిన భారత రాయబారి తరణ్‌జీత్ సంధూను ఖలిస్థాన్ మద్దతు దారులు అడ్డుకోవడాన్ని 'సిఖ్స్ ఆఫ్ అమెరిక్లా తీవ్రంగా ఖండించింది. అమెరికాలో గురుద్వారాకు వెళ్లిన భారత రాయబారి తరణ్‌జీత్ సింగ్ సంధూను ఖలిస్థానీలు అడ్డుకున్న విషయం తెలిసిందే. ఈ దుశ్చర్యను అక్కడి సిక్కు సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని 'సిక్స్ ఆఫ్ అమెరికా కోరింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. గురుద్వారాలు ప్రార్థనా స్థలాలని.. వాటిని వ్యక్తిగత రాజకీయ అభిప్రాయాల నుంచి దూరంగా ఉంచాలని పేర్కొన్నట్లు పీటీఐ వార్తా సంస్థ తెలిపింది. 'న్యూయార్క్‌లోని గురుద్వారాలో భారత రాయబారి తరణ్‌జిత్ సింగ్‌ను కొంతమంది అగౌరపర్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. వారంతా గురుద్వారా సాహిబ్ శాంతి, పవిత్రతలను ఉల్లంఘించారు. ఎటువంటి భయం, ఒత్తిడిలేకుండా భక్తులు స్వేచ్ఛగా గరుద్వారాకు రాయగలిగేలా.. ఈ ఘటనలో ప్రమేయం ఉన్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను కోరుతున్నాం. గురుద్వారాలు ప్రార్థనా స్థలాలు. వ్యక్తిగత రాజకీయ అభిప్రాయాల నుంచి వాటిని దూరంగా ఉంచాలి అని సిక్స్ ఆఫ్ అమెరికా వ్యవస్థాపకుడు, ఛైర్మన్ జస్టీప్ సింగ్ జస్సీ అధ్యక్షుడు కన్వల్‌జిత్ సింగ్ సోనీ ఒక ప్రకటనలో కోరారు.

సిక్కుల గురుపూర్ణిమ సందర్భంగా న్యూయార్క్‌లోని హిక్స్ విల్ గురుద్వారాకు భారత రాయబారి తరణ్‌జీత్ సింగ్ సంధూ వెళ్లారు. ఈ క్రమంలోనే నిజ్జర్‌హత్యకేసులో భారత్ ప్రమేయంపై ఖలిస్థాన్ ఉగ్రవాది పన్నూ హత్యకు జరుగుతున్న కుట్రపై ప్రశ్నలు సంధిస్తూ ఖలిస్తాన్ మద్దతుదారులు.. సంధూపైకి దూసుకు వెళ్లేందుకు యత్నించారు. దీంతో గురుద్వారాలోని సిక్కులు వారిని అడ్డుకుంటూ.. తరణ్‌జీత్ చుట్టూ కవచంగా ఏర్పడి ఆయనను సురక్షితంగా బయటికి వంపారు. గతంలోనూ భారత హైకమీషనర్ విక్రమ్ దొరైస్వామిని గురుద్వారాలోకి వెళ్లకుండా అడ్డుకున్న విషయం తెలిసిందే.

## కోటలో 28కి పెరిగిన విద్యార్థుల ఆత్మహత్యలు



**కోట(రాజస్థాన్), నవంబరు 28:** విద్యార్థుల పోటీపరీక్షలకు శిక్షణ హబ్‌గా మారిన కోటలో విద్యార్థుల బలవన్మరణాలు కొనసాగుతున్నాయి. ఆత్మహత్యలను నిలువరించేందుకు అధికారులు ఎంతటి చర్యలు చేపట్టినా ఫలితం శూననయంగా మారింది. విదానయర్థుల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. పరీక్షల భయం, మానసిక ఒత్తిడితో అర్థాంతరంగా తనువుచాలిస్తున్నారు. తాజాగాకోటాలో మరోవిద్యార్థి ఉరేసుకుని ప్రాణాలు విడిచాడు.

దీనితోఈ ఏడాదిలో కోటలో ఇప్పటి వరకూ ఆత్మహత్య చేసుకున్నవారి సంఖ్య28కి చేరింది. పశ్చిమబెంగాల్‌కు చెందిన 20 ఏళ్ల ఫరీద్ హుస్సేన్ కోటాకు వచ్చి వైద్యవిద్యలో అర్హతకోసం నిర్వహించే నీట్‌పరీక్షకు సన్నద్ధం అవుతున్నాడు. వక్ఫ్‌నగర్ ప్రాంతంలో ఇతర విదానయర్థులతో కలిసి గది అద్దెకుతీసుకుని ఉంటున్నాడు. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం గదిలో ఒంట రిగా ఉన్న హుస్సేన్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని సోమ వారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బయటకు పోయిన స్నేహితులు రాత్రి ఏడు గంటలకు గది వద్దకు వచ్చేసరిక గడియపెట్టి ఉంది. ఆనుమానం వచ్చి కాల్‌చేయగా ఫోన్‌లో స్పందించకపోవడంతో తలుపులు పగలగొట్టిచూస్తే హుస్సేన్ విగత జీవిగా కనిపించాడు. ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటిక మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమితం తరలించారు. విదానయర్థుల ఆత్మహత్యపై కుటుంబీకులకు సమాచారం ఇచ్చామని ఆతని మృతికి గల కారణాలపై విచారణ జరుపు తున్నామని పేర్కొన్నారు. పోటీపరీక్షలకు ప్రసిద్ధిచెందిన కోటలో పొరుగు రాష్ట్రాలనుంచి కూడా ఎంతోమంది విద్యార్థులు వచ్చి శిక్షణ పొందుతారు.

ఈక్రమంలోనే అక్కడ విద్యార్థుల ఆత్మ హత్యలు కలవరం కలిగిస్తున్నాయి. గత సంవత్సరంతోపోలిస్తే 2023లోనే అత్యధికంగా ఆత్మహత్యా కసులు 28 నమోదయినట్లు తెలిపారు. విద్యార్థుల బలవన్మరణాలను నిలిపేందుకు కోటలోని వసతి గృహాల్లో భవనాలచుట్టూ ఇనుపవలలు గదుల లోపల స్ప్రింగ్ కాయిల్ ఫ్యాన్లు అమర్చారు. అయినా కూడా బలవన్మారణాలు ఆగడంలేదు.

## రాష్ట్రపతి ముర్ముకు కొత్త ఓటరు కార్డు



**న్యూఢిల్లీ, నవంబరు 28:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కొత్త ఓటర్లు గుర్తింపు కార్డును ఢిల్లీ సిఇఒ పి.కృష్ణమూర్తి అందచేసారు. రాష్ట్రపతి భవనకు వెళ్లిన కృష్ణమూర్తి ద్రౌపది ముర్ముకు ఉన్న కొత్త కార్డును అందచేసారు. ఓటరు గుర్తింపు కార్డులో చిరునామాను మార్చుకోవడం కోసం కృష్ణమూర్తి ఈనెల 10వ తేదీ రాష్ట్రపతి భవన్‌కువెళ్లారు. అప్పటినుంచి ఆమె ఒడిశాలో ఓటుహక్కు కలిగి ఉన్నారు.

ఓటరు ఐడిని ఇపుడు ఢిల్లీకి మారుస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి రాష్ట్రపతి కార్యాలయం ప్రకటన జారీచేసింది. ఒడిశాకు చెందిన ద్రౌపది ముర్ము భారత 15వ రాష్ట్రపతిగా గతేడాది జులై 25న ప్రమాణ స్వీకారంచేసారు. దీనితో ఆమె తన ఓటరు గుర్తింపు కార్డులో చిరునామాను బదలీచేసుకునేందుకు నిర్ణయించి అధికారులకు సమాచారం ఇచ్చారు.

## భారత న్యాయవ్యవస్థకు విదేశాల్లో పెరిగిన ప్రతిష్ట

### సుప్రీం చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్



**న్యూఢిల్లీ, నవంబరు 28:** ప్రపంచంలోని విభిన్నదేశాలకు చెందిన న్యాయమూర్తులు సుప్రీంకోర్టును సందర్శించడం భారత న్యాయవ్యవస్థ పట్ల వారికున్న గౌరవాన్ని సూచిస్తోందని చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ అన్నారు. ఐవరీకోర్టు, సౌత్ సూడాన్; కామేరూన్, బోట్సావానా, ఘనా ఇతర దేశాలకు చెందిన న్యాయమూర్తులు మంగళవారం సర్వోన్నత న్యాయస్థానం సందర్శించారు. న్యాయసహాయం అమలుతీరుపై సుప్రీంకోర్టులోజరిగిన అంతర్జాతీయ సదస్సులో పాల్గొనేందుకు వీరంతా వచ్చారు. నేషనల్ లీగల్ సర్వీసెస్ థారిటీ, ఇంటర్నేషనల్ లీగల్ ఫౌండేషన్, యుఎన్‌డిపి, యునిసెఫ్ తదితర విభాగాలు ఈ సదస్సును పర్యవేక్షిసున్నాయి. రెండు రోజులపాటు జరిగిన ఈసదస్సులో న్యాయవ్యవస్థకు ఎదురవుతున్న సవాళ్లు, అత్యున్నత ప్రమాణాలతో న్యాయసేవలు అందించడం వంటి అంశాలపైనే వారంతా ప్రసంగాలుచేసారు. దక్షిణాది ప్రపంచదేశాల్లో అమలవుతున్న న్యాయసేవలపైనా చంద్రచూడ్ ప్రసంగించారు. ఈ సదస్సుద్వారా ఛీఫ్ ఝస్టిస్‌లు, న్యాయశాఖ మంత్రులు,న్యాయ సహాయక అధికారులు, విధాన నిర్ణేతలు, వంటివారు సుమారు 70 మందివరకూ ఆఫ్రియా ఆసియా పసిఫిక్ దేశాలనుంచి హాజరయానయరు. సుమారు సదస్సు మొత్తంగా రెండు రోజులపాటు 200 మందికిపైగా ప్రతినిధులు పాల్గొన్నట్లు సుప్రీంకోర్టు ప్రకటన విడుదలచేసింది.

# ప్రత్తిపాడులో వైఎస్సార్సీకి ఎదురుదెబ్బ

## - నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిన వైఎస్సార్సీ ఎంపిపిలు

## - రాజకీయ దురంధరులకు, ప్రత్యర్థులకు షాక్ ఇచ్చిన ఇన్‌చార్జి సత్యప్రభ



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , నవంబర్ 28, ప్రభాతవార్త :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైసిపికి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నేతలు టిడిపి గూటికి చేరారు. ఏలేశ్వరం ఎంపిపి గొల్లపల్లి నరసింహమూర్తి, రౌతులపూడి ఎంపిపి గంటిమళ్ల రాజ్యలక్ష్మి, భద్రవరం ఎంపిటిసి కొప్పుల బాబ్జీ, తూర్పు లక్ష్మీపురం సర్పంచ్ వీరంరెడ్డి సత్యనాగ భార్గవితో పలువురు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో మంగళవారం పేరూరు విడిది కేంద్రంలో టిడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి లోకేష్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ప్రత్తిపాడులో ఈ సారి టిడిపి భారీ మెజార్టీతో గెలవాలని ఈ సందర్భంగా లోకేష్ అన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి స్వర్గీయ వరుపుల రాజా సతీమణి వరుపుల సత్యప్రభ నియోజకవర్గంలో గ్రామ గ్రామాన తిరుగుతూ అన్ని సామాజిక వర్గాలను కలుపుకుని వెళుతూ అందరి మనస్సుల్లోనూ స్థానం సంపాదించుకున్నారని గత నాలుగున్నరేళ్లుగా వైసిపి ప్రభుత్వ విధానాలు తమకు నచ్చడం లేదని స్థానిక ఎమ్మెల్యే నియంతృత్వ ధోరణి మరింత నచ్చక పార్టీ వీడినట్లు తెలిపారు.

ప్రత్తిపాడులో నియోజకవర్గ టిడిపి ఇంచార్జి సత్యప్రభ రాజాను అత్యధిక మెజార్టీతో గెలిపించి విజయదుందుభి మోగిస్తామని పార్టీలో చేరిన నేతలు హామీ ఇచ్చారు.

దీంతో టిడిపి ఇంచార్జి సత్యప్రభ రాజకీయ దురంధరులకు షాక్ ఇచ్చినట్లు అయ్యింది. ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంట్ అధ్యక్షుడు జ్యోతుల నవీన్, ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జ్ వరుపుల సత్యప్రభ రాజా, నియోజకవర్గం ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# వైభవంగా దర్బార్ సేవ



**ఇంద్రకీలాద్రి, నవంబర్ 28, ప్రభాతవార్త** బెజవాడ దుర్గమ్మ ఆలయం లో సాయం సంధ్యా కాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు మంగళవారం వైభవంగా దర్బార్ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ జాయింట్ సెక్రటరి సూర్యనారాయణ సతీసమేతంగా పాల్గొన్నారు. అనంతరం ఆయన శ్రీ స్వామి అమ్మవార్లకు జరిగిన సహస్ర దీపాలంకార సేవలో పాల్గొన్నారు. అంతకు ముందు ఆయన శ్రీ మల్లేశ్వర స్వామివారి ఆలయ అభివృద్ధి పనులు పరిశీలించి ఇఒ కెఎస్ రామారావుకు, ఇంజనీర్లకు, ఆలయ స్థపతి పరమేశ్వరప్పలకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన ఆలయ క్యూలైన్లు, ఆలయ పరిసర ప్రాంతాలన్ని పరిశీలించారు.

**- దుర్గమ్మకు బంగారు ఆభరణాల కానుక:** దుర్గమ్మను మంగళవారం విశాఖపట్నంకు చెందిన సత్యనారాయణరెడ్డి, విజయ దంపతులు 20.8 గ్రాముల బంగారు రాళ్ళబొట్టు, 15.8 గ్రాముల బంగారు సత్తు, 10.7 గ్రాముల బులాకీలను విరాళంగా అందించారు. ఆలయ ట్రస్టు బోర్డు సభ్యురాలు బచ్చు మాధవీ కృష్ణ ద్వారా దాతలు అందించగా, తదుపరి వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసి, వారికి వేదాశీర్వచనం తో పాటు ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అధికారులు అందజేశారు.

**- వేదోక్తంగా సహస్ర లింగార్చన:** అర్చకస్వాములు లోకసంక్షేమార్థం సహస్ర లింగార్జనను మంగళవారం నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో అర్చించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని దీపాలు వెలిగించారు.

# సుప్రీం కోర్టు వ్యాఖ్యలను వక్రీకరిస్తున్న నీలిమీడియా

## - టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ధ్వజం

**అమరావతి, నవంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశ అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యలను నీలిమీడియా వక్రీకరిస్తోందని రాష్ట్రటిడిపిఅధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆరోపించారు..తమ పార్టీ అధినేత చంద్రబాబును రాజకీయ కార్యక్రమాలకు దూరంగా ఉంచాలన్న సిఐడి వాదనను గౌరవ న్యాయసథ్థానం తిరస్కరించిందని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు బెయిల్ రద్దుపై వెంటనే విచారణ చేపట్టాలన్న సిఐడి వాదనను అత్యున్నత న్యాయస్థానం తీరస్కరించిందని అచ్చెన్నాయుడు వెల్లడించారు.. అయినా నీలి మీడియా పైఅంశాలను వక్రీకరించి స్ర్కోలింగ్ ఇచ్చిందన్నారు. చంద్రబాబు రాజకీయ కార్యకలాపాలు, ప్రజాకార్యక్రమాలపై గౌరవ న్యాయస్థానం ఆంక్షలు విధించలేదన్నారు. మంచి చేసి ఉంటే జగన్‌రెడ్డి ఎందుకు చంద్రబాబును ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుపడే ప్రయత్నాలు చేస్తున్నారని ప్రశ్నించారు.. అబద్ధపు ప్రచారాలు నీలిమీడియాలోఎందుకు వేస్తున్నారని నిలదీశారు.. చంద్రబాబు బహిరంగ సభల్లో పాల్గొనరాదని గౌరవ న్యాయస్థానంచెప్పినట్టు నీలిమీడియాలో అబద్ధపు స్ర్కోలింగ్స్ ఇచ్చారన్నారు. గౌరవ న్యాయస్థానం ఆవిధంగా ఆంక్షలు పెట్టలేదనేదినిజమని అన్నారు. కేవలం స్కిల్ కేసుకు సంబంధించి మాత్రమే ఇరుపక్షాలు మాట్లాడవద్దని మాత్రమే గౌరవ కోర్టు చెప్పిందన్నారు. చంద్రబాబును రాజకీయకార్యకలాపాలకు, ప్రజా సమస్యలపై ఆయన పర్యటనలను అడ్డుకునేందుకు సిఐడి ద్వారా అడ్డుకునే కుట్ర జగన్‌రెడ్డి చేస్తున్నారన్నారు. చంద్రబాబును రాజకీయ కార్యక్రమాలకు దూరంగాఉంచాలన్న ప్రభుత్వ వాదనను అత్యున్నత న్యాయస్థానం అంగీకరించలేదన్నారు. చంద్రబాబు బెయిల్ రద్దుపై వెంటనే విచారణ చేపట్టాలన్న సిఐడి వాదనను గౌరవ కోర్టు తిరస్కరించిందని తెలిపారు.విచారణను డిసెంబర్ 8కి వాయిదా వేసిందన్నారు. జగన్‌రెడ్డి 99శాతం మేనిఫెస్టో హామీలు అమలు చేసి ఉంటే, లక్షల కోట్ల కుంభకోణాలు చేయకుండా ఉండి ఉంటే చంద్రబాబు ప్రజా పర్యటనలను అడ్డుకోవాల్సిన అవసరం లేదు కదా. అని అన్నారు. తన ప్రజా వ్యతిరేక విధానాలు, లక్షల కోట్ల లూఠీని కప్పిపుచ్చుకోవటానికి వ్యవస్థల్ని మేనేజ్ చేసి అక్రమ కేసులు సిఐడితో పెట్టించారన్నారు.. దొంగే ..దొంగ.. అన్నట్టు అబద్ధపు ప్రచారాలు నీలిమీడియా ద్వారాచేస్తున్నారన్నారు.. తన లవలక్షణాలన్నీ ఎదుటివారికి అంటకట్టి చెప్పిన అబద్ధమే వందసార్లు చెప్పటం జగన్ నైజమని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.

# మంత్రాలయం ప్రత్యేక రైళ్లు డిసెంబర్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 28 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని గుంతకల్లు-మంత్రాలయం-గుంతకల్లు మధ్య ప్రస్తుతం రైల్వే శాఖ నడుపుతున్న ప్రత్యేక రైలు సర్వీసులను డిసెంబర్ ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. గుంతకల్లు నుంచి మంత్రాలయం వెళ్లే నెంబర్ 07411 ప్రత్యేక రైలును డిసెంబర్ 01 నుంచి 31 వరకు పొడిగించారు. అలాగే తిరుగు ప్రయాణంలో మంత్రాలయం నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07412 ప్రత్యేక రైలు సర్వీసును డిసెంబర్ 02 నుంచి 2024 జనవరి 01 వరకు పొడిగించామన్నారు.

# తమ్ముడిని హత్య చేసిన అన్న

## - ఆస్తి తగాదాలే హత్యకు కారణం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , పెదాపురం (గండేపల్లి), నవంబర్ 28, ప్రభాతవార్త :** కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం గుడివాడలో ఆస్తి తగాదాల నేపథ్యంలో తమ్ముడిని అన్న హత్య చేసిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. పెద్దాపురం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... పెదాపురం మండలం గుడివాడకు చెందిన నల్లంశెట్టి త్రిమూర్తులు అతని తమ్ముడు నల్లంశెట్టి ఉదయ భాస్కర్‌కు గత మూడు నెలలుగా ఇరువురి మధ్య ఎకరం పొలం కోసం తగాదా నడుస్తుంది. మంగళవారం ఉదయం యదావిధిగా మాటల యుద్ధం పెరగడంతో ఆగ్రహానికి లోనైన అన్న త్రిమూర్తులు తమ్ముడు ఉదయభాస్కర్‌ను అత్యంత కిరాతకంగా పదునైన ఆయుధంతో నరకడంతో ఉదయ భాస్కర్ (55), అక్కడికక్కడే మృతి చెందాడని పోలీసులు తెలిపారు. హత్యా సంఘటన తెలిసిన వెంటనే పెద్దాపురం సిఐ రవికుమార్, ఎస్సై వి సురేష్‌లు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం పెదాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సామాజిక న్యాయం ఇదేనా?

## సొంత సామాజిక వర్గంతో జగన్ అక్రమాలు, అరాచకాలు - అడ్డొచ్చినవారిపై ఊచకోత

## - మీడియా సమావేశంలో అచ్చెన్నాయుడు




మంగళవారం మీడియా సమావేశంలో అచ్చెన్నాయుడు, పార్టీ నాయకులు

**అమరావతి, నవంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోతన సామాజిక వర్గాన్నిఅడ్డుపెట్టుకుని అక్రమాలు, అరాచకాలు చేయిస్తున్న జగన్‌రెడ్డి, తనకు అడ్డొచ్చే ఇతర వర్గాల్ని ఊచకోతకోయిస్తున్నారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు విమర్శించారు..పెరిగిన మద్యం ధరలు, కల్తీ మద్యం అమ్మకాలపై ప్రశ్నించాడన్న అక్కసుతో ఓం ప్రతాప్ అనే దళిత యువకుడినిదారుణాంగా చంపించటమేనా జగన్ అముల చేసిన సామాజిక న్యాయం? అని ప్రశ్నించారు. మంగళవారం తెదేపా జాతీయ కార్యాలయంలో అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. ఇసుక దోపిడీపై ప్రశ్నించిన పాపానికి వరప్రసాద్ అనే దళిత యువకుడిని ఈ ప్రభుత్వం ఇచ్చిన కానుక శిరోముండనమేనా? ఇదేనా? జగన్‌రెడ్డి చేసిన సామాజిక న్యాయమా? అని అన్నారు. తాము చేసిన తప్పులకు తమను టిడిపి ప్రభుత్వం శిక్షిస్తుందనే భయంతోనే కొందరు అధికారులు తిరిగి కేంద్రసర్వీసులకు వెళ్లటానికి వెంపర్లాడుతున్నారని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో జగన్‌రెడ్డి.. అతని ప్రభుత్వం తమ మార్క్ పాలనకు విరుద్ధంగా కొత్త పల్లవి పాడుతోందన్నారు.. నా ఎస్సీలు, నా ఎస్టీలు, నాబిసీలు,నా మైనారిటీలు అనే నైతిక హక్కు జగన్‌రెడ్డికి, అతని పార్టీ, ప్రభుత్వానికి లేదని ఘంటాపథంగా చెబుతున్నామన్నారు. పరిపాలన అంటేఏంటో జగన్‌రెడ్డికి తెలియదని, అధికారంలో ఉన్నానన్న అహంకారంతో జగన్‌రెడ్డి ప్రజాసంక్షేమాన్ని, రాష్ట్రాభివృద్ధిని పూర్తిగా విస్మరించారన్నారు. ప్రజలు తనను సిఎంనిచేసింది కేవలం దోపిడీ, అవినీతి కోసమే అన్నట్టు సిఎం తీరుందన్నారు.. జగన్‌రెడ్డి తన సామాజిక వర్గాన్ని అడ్డుపెట్టుకుని అక్రమాలు, అరాచకాలు చేయిస్తూ, అడొచ్చేఇతర వర్గాల్ని ఊచకోతకోయిస్తున్నారని అన్నారు. మంచి అనుభవజ్ఞులైన అధికారులుకూడ స్వప్రయోజనాల కోసం జగన్ దుర్మార్గాలు, దోపిడీకి వంతపాడే దుస్థితిని రాష్ట్రంలో చూస్తున్నామన్నారు.

**15 మందిలో 10 మంది తన వర్గంవారే:** జగన్ రాష్ట్రానికి 15 మంది సివిల్ సర్వీసు అధికారుల్ని కేంద్రం నుంచి డిప్యూటేషన్‌పైతీసుకొస్తే, వారిలో 10 మంది తన వర్గం వారే ఉండేలా చూసుకున్నారన్నారు. ఆ 10 మందిని కావాలనే ఎక్కువ ఆదాయం వచ్చే శాఖల్లో జగన్‌రెడ్డి నియమించారన్నారు.. ప్రజల, ప్రభుత్వ సొమ్మును..ప్రకృతి సంపదను దోచుకునేది జగన్‌రెడినడ అయితే. ఆయన దోపిడీకోసం మానప్రాణాలు పోగట్టుకోవాల్సింది దళితులు, బడుగువర్గాలా? అని ప్రశ్నించారు. టిడిపి ప్రభుత్వం వస్తే తమకు శిక్ష తప్పదని తెలిసి తప్పుచేసిన అధికారులు తిరిగి వెనక్కు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వంలోని దళిత, బిసి నేతలు, ఆయా వర్గాల మంత్రులు పేరుకే నాయకులు అని అచ్చెన్నాయుడు ఎద్దేవాచేశారు. మీడియా సమావేశంలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్‌బాబు, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, మాజీ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# 4న రాప్తాడులో సామాజిక సాధికార బస్సు యాత్ర



మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, నవంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో** గతంలో పేపర్‌లో రాతలు, ప్రసంగాలకే పరిమితమైన సామాజిక న్యాయం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో 100 శాతం అమలైందని ఆయా వర్గాలు చేపడుతున్న సామాజిక సాధికార బస్సు యాత్ర డిసెంబర్ 4న రాప్తాడు నియోజకవర్గంలో పర్యటిస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కనగానపల్లి మండలంలో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. బానుకోట, కెఎన్ పాళ్యం, మద్దెల చెరువు, నరసంపల్లి, తగరకుంట సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో తిరిగి సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వచ్చిన తర్వాత కెఎన్ పాళ్యం సచివాలయంలో 23 కోట్ల రూపాయలు, మ ద్దెల చెరువు గ్రామ సచివాలయం పరిధిలో 24 కోట్ల 79 లక్షల రూపాయలు, నరసంపల్లి 15 కోట్లు, తగరకుంట సచివాలయ పరిధిలో 25 కో ట్లు, లబ్ది చేకూరిందన్నారు. నరసంపల్లిలో ఉచిత బోర్లు ద్వారా లబ్ది పొందిన రైతులు ఎమ్మెల్యేను సన్మానించారు.

**.ప్రభుత్వం మీ వద్దకే వచ్చింది.. :** వైఎస్ఆర్‌సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల ముంగిటకే ప్రభుత్వం వచ్చిందని ఎమ్మెల్యే అన్నారు. రాప్తాడు నియోకవర్గంలో ఇప్పటి దాకా 10 వేళ ఇళ్ల పట్టాలిచ్చాం. నియోజకవర్గ వ్యాప్తంగా 17 ఇళ్ల నిర్మాణాలు మంజూరు చేయించామన్నారు. మరో 12 వేల ఇళ్ల నిర్మాణాలకు మంజూరు కోసం పంపామన్నారు. నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం. గతంలో పథకాలు కావాలంటే గ్రామంలో ఉండే జన్మభూమి కమిటీ సభ్యులు అనుమతి తీసుకోవాల్సి ఉండేది. అధికారులకు లంచం ఇవ్వాల్సి ఉండేది. జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత పూర్తిగా పరిస్థితి మారిందన్నారు. ఏ నాయకుడి ఇంటి వద్దకు వెళ్లాల్సిన పనిలేదన్నారు. ఏ అధికారి వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే వివరించారు. రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పథకాలు పొందిన వారు ఆలోచించండి.

గత 25 ఏళ్లలో రాప్తాడు నియోజకవర్గంలో మీకు ఏదైనా మేలు జరిగిందా..? గత ఐదేళ్లలో ఎంత మేలు జరిగిందో ఆలోచించండి, ప్రకాష్‌రెడ్డి అనే వాడికి ఒకసారి ఓటు వేసి గెలిపిస్తే 27వేల ఇళ్లను తీసుకొచ్చాడు. చరిత్ర గమనించండి, ఒకసారి ప్రకాష్‌రెడ్డికి ఓటు వేస్తే పేరూరు డ్యాంకు నీల్లు తీసుకొచ్చాడు. ఒకసారి ప్రకాష్‌రెడ్డి అనే వాడికి ఓటు వేస్తే 2 వేల బోర్లు ఉచితంగా వేయించాడన్నారు.

# పక్క రాష్ట్రాల నుంచి మద్యం రవాణా

**హైదరాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పక్క రాష్ట్రాల నుంచి భారీగా మద్యం తరలుతోంది. అక్రమ పద్ధతులలో చీప్ లిక్కర్, గుడుంబాను తరలిస్తున్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, ఒడిషా, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల నుంచి మద్యం విచ్చలవిడిగా రాష్ట్రానికి చేరుతోంది. గురువారం తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరుగనుండటంతో బుధవారం నుంచి మూడు రోజుల పాటు రాష్ట్రంలో మద్యం షాపులు మూసివేయాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఈమేరకు ఎక్కడా మద్యం విక్రయాలు జరుగకుండా చూడాలనీ, అక్రమంగా మద్యం విక్రయాలు జరిపే దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులకు స్పష్టం చేసింది. దీంతో ఆ శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఎక్కడికక్కడ నిఘా ఉంచారు. అలాగే, హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ట్రై కమిషనరేట్ల పరిధిలోని మద్యం దుకాణాలు, బార్లు నిబంధనలు పాటించేలా ఆయా కమిషనరేట్ల పోలీసు అధికారులు చర్యలకు ఉపక్రమించారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. దీంతో ఎన్నికలలో పోటీ చేస్తున్న కొందరు అభ్యర్థులు మద్యం, గుడుంబా, చీప్ లిక్కర్ రవాణాపై దృష్టి సారించారు. పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చే అరటి పండ్లు, కొబ్బరి బోండాల లారీలలో గుట్టుగా గుడుంబా, చీప్ లిక్కర్‌ను తరలిస్తున్నారు. వనపర్తి జిల్లాలో అక్రమంగా తరలిస్తున్న 150 కార్టన్ల లిక్కర్ బాటిల్స్‌ను ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

# రాష్ట్రంలో మంటగలిసిన సామాజిక న్యాయం

## ప్రధానికి స్వాగతం పలికే అర్హత వేరే కులాలకు లేదా?

## రాష్ట్రంలో ప్రజాస్వామ్యమా? రెడ్డిరాజుల పాలనా?

## టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు వర్ల రామయ్య నిలదీత



**అమరావతి, నవంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల వెంటేశ్వరసామిని దర్శించుకునేందుకు వచ్చిన ప్రధాని మోడీకి స్వాగతం పలికేందుకు వెళ్లిన వ్యక్తులనుచూసి ప్రధానమంత్రి ఆశ్చర్యానికి గురైనసంఘటన దేశం మొత్తం మీద ఎపిలోనేచోటుచేసుకుందని టిడిపిపొలిట్ బ్యూరోసభ్యుడు వర్ల రామయ్య పేర్కొన్నారు.. కేవలం ఒకే సామాజికి వర్గానికి చెందిన వారు మాత్రమే ప్రధానికి స్వాగతం పలకటంపట్ల యావత్‌రాష్ట్ర ప్రజలు విస్మయానికి గురయ్యారన్నారు. సిఎం మొదలు టిటిడి ఇఒ వరకు మొత్తం రెడ్డి సామాజికవర్గానికిచెందిన వారే ప్రధానికి స్వాగతం పలకటం వెనుక ఉన్నఆంతర్యమేంటో జగన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు చెప్పాలన్నారు. ఓవైపు సామాజిక సాధికార బస్సు యాత్రలు చేస్తూనే.. ఇతర కులాలను ఈ విధంగా అవమానించడమేనా? సామాజిక సాధికారత అంటూ.. సిఎం మౌన బుషిలా కాకుండా దీనిపై నోరుమెదపాలన్నారు.. ప్రధానికి స్వాగతం పలకటానికి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, ఇతర కులాలకు అర్హత లేదా? అని ప్రశ్నించారు. నా ఎస్సీ, నాబిసి, నా ఎస్టీ, నా మైనారిటీ, నా అక్కలు, నా చెల్లెల్లు అంటూ బహిరంగసభలు, ప్రభుత్వ సభల్లో గుండెలు బాదుకునే జగన్‌కు వీళ్లెవరూ ప్రధానికి స్వాగతం పలికే సమయంలో గర్తుకురా రాలేదా? అని ప్రశ్నించారు.. సిఎం జగన్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి జవహర్‌రెడ్డి, డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి, తిరుపతి కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి, టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ధర్మారెడ్డి మాత్రమే రాష్ట్రంలో ఉన్నతమైన వారా? అని నిలదీశారు. ప్రధానికి స్వాగతం పలికే అర్హత వీళ్లకే ఉందా? అంటూ నిలదీశారు.. ఇతర కులాల వారు ఎవరూ ఉన్నతమైన వారు కాదా,. వీళ్లకు అర్హలేదా? దుయ్యబట్టారు. ప్రధానికి స్వాగతంపలకటానికి ప్రాధాన్యతనిచ్చిన సిఎం వైఖరిపై రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనారిటీ మంత్రులు తమకు దక్కిన సామాజిక న్యాయంపై నోరెత్తగలరా? అని పేర్కొన్నారు.వైకాపా పాలనలోసామాజిక న్యాయం మంటగలిసిందని, 2024లో టిడిపి-జనసేన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాబోతోందన్నారు. సామాజిక న్యాయం తిరిగి జీవం పోసుకోబోతోందని వర్ల రామయ్య పేర్కొన్నారు.

# అప్పులు, గ్యారెంటీల్లో దేశంలోనే నెం.1గా ఎపి

## - టిడిపి సీనియర్ నేత యనమల రామకృష్ణుడు

**అమరావతి, నవంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, అప్పుల భారం లెక్కలేనంతగా పెరిగిందని టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు, ఆర్థికశాఖ మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం కోరుతూ తాను రాసిన లేఖలకు ఆర్థికశాఖ మంత్రి, కార్యదర్శుల నుంచి జవాబు రాకపోవటం వల్ల మా అవగాహన సరైనదిగా భావిస్తున్నామని యనమల పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం 2024 మార్చికి 10 లక్షల కోట్ల అప్పు, ఏడాదికి రూ.50వేల కోట్ల ఆయిదా కట్టే పరిస్థితినిసిద్ధంచేస్తుందన్నారు.. దీనికి అదనంగా ఎడాపెడా ప్రభుత్వం గ్యారెంటీల పేరుతో రుణాలకు ఎగపడుతోందన్నారు.. 2018-19 నాటికి ప్రభుత్వం గ్యారెంటీలు రూ.50వేల కోట్ల లోపు ఉంటే గత ఏడాది అంతానికి రూ.1,50,000 కోట్లు దాటాయన్నారు.. ఈ ప్రభుత్వం 2024లో దిగే నాటికి 2లక్షల కోట్లకు చేరే అవకాశం ఉందన్నారు.. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలపై కూడప్రభుత్వ గ్యారెంటీలు నిర్దిష్ట ప్రాజెక్టుల కోసం మాత్రమే ఇవ్వాలని, ఈ ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల పేరుతో అప్పులు తెచ్చివాటిని చెప్పిన పనులకు వినియోగించకుండా తన రెవెన్యూ ఖర్చులకు వినియోగించుకుంటోందన్నారు. కేంద్రప్రభుత్వం, అప్పులు ఇచ్చిన బ్యాంకులు, కాగ్ వంటి సంస్థలు వీటిని నియంత్రించాలన్నారు. అప్పును తీసుకున్న పనులకు ఉపయోగించేలా అప్పు ఇచ్చిన బ్యాంకులు, సంస్థలు పర్యవేక్షణ నిర్వహించటం చేయటం వారి విధి అన్నారు. అది వారు పాటించకపోతే భవిష్యత్‌లో చాలా పర్యవసానాలు ఉంటాయని గుర్తుంచు కోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం ప్రభుత్వ గ్యారెంటీలుప్రైవేటు కంపెనీలకు , సంస్థలకు ఇవ్వటం నిషిద్ధం అన్నారు. దీన్ని ఉల్లంఘించి తమకు నచ్చిన కాంట్రాక్టు సంస్థలకు బ్యాంకు గ్యారెంటీలు ఇస్తున్నారని వస్తున్న సమాచారం ఆందోళన కల్గిస్తోందన్నారు.




బిసిల భరోసా కార్యక్రమంలో ఇంటింటి పర్యటన చేస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, టిడిపి నాయకులు.

# బిసిలకు మంచి భవిష్యత్తు ఇవ్వగలిగేది చంద్రబాబు మాత్రమే

## - టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, నవంబర్ 28, ప్రభాతవార్త :** వెనుకబడిన తరగతుల వారికి, సమాజంలో పేదరికంతో ఇబ్బందులపాలయ్యేవారికి మంచి చెయ్యాలంటే చంద్రబాబు నాయుడికే సాధ్యం అవుతుందని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని పదమూడవ వార్డులో మంగళవారం జరిగిన బాబూ షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ, బిసిల భరోసా కార్యక్రమంలో పాల్గొన్న రాజగోపాల్ ఇంటింటికి తిరిగి జగన్మోహనరెడ్డి ప్రజావ్యతిరేక విధానాల గురించి, చంద్రబాబు పరిపాలనాదక్షత గురించి అవగాహన కలిగిస్తూ ప్రతి ఇంటికి వెళ్ళి ఆత్మీయంగా పలకరించి రాబోవు ఎన్నికల్లో చంద్రబాబును సిఎం చేసేందుకు సహకరించాలని కోరారు. అనంతరం మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతి సందర్భంగా పట్టణంలోని కమలా థియేటర్ కూడలిలోగల జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలు అలంకరించి ఘనంగా నివాళులర్పించారు. మంగళవారానికి అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి 512 రోజులు కాగా 1,216 మంది క్షుద్బాధ తీర్చుకున్నారు. కాగా కార్యక్రమాల్లో పార్టీ నాయకులు మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, కన్నెబోయిన రామలక్ష్మి, పున్నా ఉపేంద్ర, పేరం సైదేశ్వరరావు, మారేపల్లి శౌరి, ఒర్సు వీరన్న, జగన్నాధం, శివ, మొగిలి శ్రీనివాసరావు, పొట్టాబత్తిన గంగాధర్, గెల్లా వైకుంఠేశ్వరరావు, కర్నాటి రమేష్, మహేశ్వర దుర్గాప్రసాదు, పర్వతం అమర్‌నాథ్, దేవరశెట్టి మహేష్, తోకల సత్యనారాయణ, వల్లకాటి వెంకన్న, దువులపల్లి రామస్వామి, భారత జగన్, గోశిక శ్రీను, గాలం శ్రీను, బత్తుల శ్రీను, ఏనుగుల సాయి, తుమ్మ శారద, ఏనుగుల సీతరావమ్మ, దాసరాజు సైదులు, పున్న రాజమ్మ, పొట్టాబత్తిన రమాదేవి, బత్తుల గోపి తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట ప్రజలే నా బలం..బలగం

## 30న జరిగే పోలింగ్‌లో సిద్దిపేట పేరును రాష్ట్రం, దేశంలో మార్మోగేలా చేద్దాం: రోడ్ షోలో మంత్రి హరీష్‌రావు



మంగళవారం సిద్దిపేట రోడ్ షోలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** అప్పుడే పుట్టిన బిడ్డ తల్లి చేతిలో ఉంటే ఎంత సురక్షితంగా ఉంటుందో తెలంగాణ రాష్ట్రం సైతం సిఎం కెసిఆర్ చేతిలో ఉంటే అంతే సురక్షితంగా ఉం టుందని పొరపాటున కాంగ్రెస్ చేతిలోకి రాష్ట్రం వెళ్తే కుక్కలు చింపిన ఇస్తారల్లా మారుతుందని మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం చివరి రోజు భారీ ర్యాలీతో రోడ్ షో నిర్వహించారు. నర్సాపూర్ చౌరస్తా నుంచి బయలు దేరిన రోడ్‌షో సిద్దిపేట పాత బస్టాండు వరకు సాగింది. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి హరీష్‌రావు పాల్గొని మాట్లా డారు. అభివృద్ధి, పని చేసే వారిని చూసి ఓటు వేయాలన్నారు. కా ంగ్రెస్ పార్టీ చేసిం దేమిలేదని ప్రతిపక్షలకు ఓటుతోనే గుణపాఠం చెప్పాలన్నారు. సిద్దిపేట నియోజకవర్గ ప్రజల దయ సిఎం కెసిఆర్ అశీస్సులతో ఎంతో అభివృద్ధి చేసుకున్నామన్నారు. దేశ వ్యాప్తంగా అభివృద్ధిలో అవార్డులు ఇస్తే సిద్దిపేట పేరులేనిది అవార్డులే లేవన్నారు. అవార్డులు అంటే సిద్దిపేట, సిద్దిపేట అంటే అవార్డులు అన్నారు. అభివృద్ధికి మారు పేరుగా సిద్దిపేట మారిందన్నారు. ఒకప్పుడు చుక్క నీరు లేని సిద్దిపేట నేడు జలశాయలుగా మారిందన్నారు. సిద్దిపేటే నా కుటుంబం బలం బలగం దేవుడి ఇచ్చిన శక్తితో మరింత సేవ చేస్తానని తెలిపారు. నా జన్మంతా సిద్దిపేట ప్రజలకే అంకింతమని మీకు ఎంత సేవ చేసిన తక్కువేనని తెలిపారు. సిద్దిపేట ప్రజల ప్రేమ అదారాభిమానులు వెలకట్టలేనివన్నారు. ఈనెల 30న జరిగే పోలింగ్‌లో సిద్దిపేట పేరును రాష్ట్రంలో దేశంలో మార్మోగేలా చేద్దామన్నారు. సభలో ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, పార్టీ ప్రజాప్రతి నిధులు, పార్టీనాయకులు రోజాశర్మ, మారెడ్డి రవీందర్‌రెడ్డి, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, కొండం సంపత్‌రెడ్డి, కడవెర్గు రాజనర్సు, రాధాకృష్ణశర్మ తదితరులు పాల్గొన్నారు. మంత్రినిర్వహించిన రోడ్ షోలో ప్రజలు గులాబీ పూలవర్షం కురింపించారు.

# న్యాయం జరగాలంటే ఆ నలుగురిని ఎన్నికల్లో బొంద పెట్టాలి

## దొర అహంకారానికి, తెలంగాణ ఆత్మగౌరవానికి యుద్ధం: కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్ విజయశాంతి



మంగళవారం మంథనిలో నిర్వహించిన సభలో మాట్లాడుతున్న విజయశాంతి

**మంథని - ప్రభాతవార్త:** ఎంతో మంది ప్రాణత్యాగాల తో సాధించుకున్న తెలంగాణను దొరల చేతిలో పెట్టడంతో పది సంవత్సరాలు తెలంగాణను అన్ని విధాలుగా దోచుకున్న దొర కెసిఆర్ అన్నారు. ఆ కుటుంబంలోని నలుగురిని ఎన్నికల్లో ఓట్లతో బొందపెట్టాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు దొర అహంకారానికి తెలంగాణ ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్ మాజీ ఎంపి విజయశాంతి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరిరోజైన మంగళవారం పెద్దపల్లి జిల్లాలోని మంథనిలో ఆమె ఎన్నికల బహిరంగ సభలో ఆమె మ్యానిఫెస్టో కమిటి చైర్మన్ మంథని కాంగ్రెస్ అభ్యర్థి శ్రీదర్‌బాబుతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ మాజీ మంత్రి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో రూపొందించిన మ్యానిఫెస్టోను తెలంగాణ ప్రజలు మనసుకు హత్తుకుంటున్నారన్నారు. ఆత్మబలిదానంపైన అధికారంలోకి వచ్చిన తెలంగాణను అన్నివిధాలుగా దోచుకున్న 420 కెసిఆర్ అని ఆమె అన్నారు. దొర అహాంకారం దించాలంటే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని బొందపెట్టాలా ప్రజలు తీర్పు ఇవ్వాలన్నారు. కెసిఆర్ రూ.1600కోట్ల కట్టిన సెక్రటరేట ఎవరికోసమన్నారు. సెక్రటరేట్‌కు ఎమ్మెల్యేలను ప్రజలను, ప్రతిపక్ష నాయకులకు ప్రవేశం లేకపోతే ఎందుకోసం నిర్మించినట్లని ఆమె అన్నారు. అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు, అమరవీరుల స్తూపం ఏర్పాటులో వందల కోట్లు జేబులో వేసుకున్నాడని ఆమె అన్నారు. తెలంగాణ బతకాలంటే కెసిఆర్‌ను రాజకీయంగా సమాధి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలతో రాష్ట్రంలోని అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈసారి 2023లో రాష్ట్రప్రజలు ఆలోచించి డబ్బులకు మద్యానికి లోంగకుండా తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. లిక్కర్‌కేసులు కవితను జైలుకు పంపిస్తామని చెప్పిన మోడీ, అమిత్‌షా, నడ్డాలు ఎందుకు కవితను అరెస్టు చేయలేక పోతున్నారని అన్నారు. స్వయంగా ప్రధాని మోడీ కెసిఆర్ అవినీతి గురించి మాట్లాడినా ఎందుకు కేంద్రం చర్యలు తీసుకోవటం లేదన్నారు. బిజెపికి ఓటు వేస్తే అది కెసిఆర్‌కు ఓటు వేసినట్లే నని ఆమె అన్నారు. విజయశాంతి బహిరంగ సభలో తెలంగాణ సమాజ్ కాంగ్రెస్ అధ్యక్షుడు పి. వినయ్ కుమార్‌తో పాటు మంథని నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 1న పోలింగ్‌లో పాల్గొన్న వారికి సెలవు

## ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్లు

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 30న జరగనున్న పోలింగ్‌లో పాల్గొన్న సిబ్బందికి డిసెంబర్ 1న ఐచ్చిక సెలవును ప్రకటించారు. ఈ నెల 30న పోలింగ్ ఉన్నందున పోలింగ్ పనుల్లో భాగంగా 30వ తేదీతోపాటు 29న కూడా వారు పోలింగ్ విధుల్లోనే ఉంటారు. కాబట్టి రెండు రోజులపాటు పోలింగ్ విధుల్లో ఉంటున్నందున వారికి డిసెంబర్ 1న ఐచ్చిక సెలవును ఇస్తున్నట్టు జిల్లా కలెక్టర్లు వేర్వేరుగా ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలను విద్యాశాఖు చెందిన పాఠశాల, ఇంటర్ విద్యజిల్లా అధికారులు అమలు చేయాలని ఉత్తర్వుల్లో కలెక్టర్లు పేర్కొన్నారు. పోలింగ్ విధుల్లో లేని వారు డిసెంబర్ 1న యధావిధిగా విధులకు హాజరు కావల్సి ఉంటుంది. కేవలం పోలింగ్ విధుల్లో పాల్గొన్నసిబ్బందికి మాత్రమే ఐచ్చిక సెలవును అమలు చేయనున్నారు. రెండురోజుల క్రితం పోలింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బందికి డిసెంబర్ 1నఐచ్చిక సెలవును ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘాలు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి(సీఈవో)కి విజ్ఞప్తి చేశారు. అందుకు స్పందించిన సీఈవో ఇందుకు తగిన ఆదేశాలు ఇస్తామని ఉపాధ్యాయ సంఘాలనేతలకు హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఇప్పుడు జిల్లా కలెక్టర్లు ఇందుకు అనుగుణంగా ఉత్తర్వులను జారీ చేయడం గమనార్హం.

# విద్యా సంస్థలకు రెండు రోజులు సెలవులు

## 30న పోలింగ్ నేపథ్యంలో కలెక్టర్ల నిర్ణయం

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 30న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఉన్నందున రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విద్యా సంస్థలకు సెలవులను ప్రకటించారు. గురువారం పోలింగ్ ఉన్నందున రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కువ పోలింగ్ కేంద్రాలు పాఠశాలలు, కాలేజీలను కేటాయించడంతో నేడు(బుధవారం) పోలింగ్ కేంద్రాలలో పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లను చేసుకోవాల్సి ఉంటుంది కాబట్టి పోలింగ్ జరిగే గురువారంతోపాటు బుధవారం కూడా విద్యాసంస్థలకు సెలవులను ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని విద్యా సంస్థలకు పోలింగ్ కేంద్రాలు లేకపోయినప్పటికీ కొన్ని స్కూల్స్‌ను కొనసాగిస్తే మిగిలిన వాటికి ఇబ్బంది కలుగుతుంది కాబట్టి విద్యా సంస్థలకు అన్నింటికీ కూడా సెలవులను ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని జిల్లా కలెక్టర్లు ఎక్కడికక్కడ తీసుకున్నారు. దీంతో అధికారికంగా ప్రభుత్వం రెండు రోజుల సెలవులు విద్యాసం స్థలకు ప్రకటించకపోయినప్పటికీ అనివార్యంగా ఇవ్వాల్సిన పరిస్థితులు ఏర్పడటంతో జిల్లా కలెక్టర్లు ఈ నిర్ణయం తీసుకున్నారు. పోలింగ్ విధుల్లో ఎక్కువ మంది స్కూల్ టీచర్లతోపాటు ఇంటర్మీడియట్ విద్యకు చెందిన వారు ఉన్నారు.

# ఐదు రాష్ట్రాల్లో ప్రచారం చేసినా మిజోరం వెళ్లని ప్రధాని

## అవినీతిలో బిఆర్ఎస్ నంబర్ వన్: రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్

**హైదరాబాద్,నవంబరు28,ప్రభాతవార్త:** మిజోరంలో నరమేధం సంభవిస్తే అక్కడికి వెళ్ళి గిరిజనులను పరమార్శించని దేశ ప్రధానమంత్రి ఇప్పుడు ఐదు రాష్ట్రాలతో ఎన్నికల ప్రచారం చేస్తున్నారని రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్ విమర్శించారు. మంగళవారం గాంధీ భవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ బిజెపి రెండు కలిసిపోయాయని అన్నారు. ఎన్నికలలో గెలవడానికి బిజెపి ఇడిని ప్రయోగిస్తుందనిఆయనతెలిపారు. తెలంగాణలో ఆరు గ్యాంరెంటీలు బాగున్నాయని వీటి వల్ల ప్రజలు సంక్షేమంగా సంతోషంగా బ్రతుకుతారని ఆయన తెలిపారు. ఢిల్లీలో సర్కార్ ఆటోమూడ్‌లో వుంది తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతున్నది. రాజస్థాన్‌లో పేపర్‌లీకేజి కసులో బాధ్యులను కఠినంగాశిక్షించాం. అవినీతిలో బిఆర్ఎస్ సర్కార్‌నెంబర్‌వన్ తెలంగాణలో అధికారంలోకి వస్తున్నాం అని ఆయన అన్నారు.

# హైదరాబాద్ ఆడబిడ్డ రాజస్థానీ కోడలు నీలిమను గెలిపించండి

## రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్



మంగళవారం రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్‌ను భారీ గజమాలతో సత్కరిస్తున్న కార్యకర్తలు.

**హైదరాబాద్ (బేగంపేట) నవంబరు 28,ప్రభాత వార్త:** హైదరాబాద్ ఆడబిడ్డ, రాజస్థానీ కోడలు అయిన సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కోట నీలిమను భారీ మెజార్టీతో గెలిపించాలని రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ఓటర్లను కోరారు. సనత్‌నగర్ నియోజకవర్గం రాంగోపాల్‌పేట డివిజన్ డీవీ కాలనీ, గల్ఫ్‌బేకరి వద్ద మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిధిగా హాజరైన రాజస్తాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కేసీఆర్‌కు బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. రాజస్థాన్ కోడలైన నీలిమకు తమ ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. తెలంగాణా కల సాకారం చేసిన సోనియా గాంధీకి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసి కానుక ఇవ్వాలని పిలుపు నిచ్చారు. అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ న్యాయాన్ని గెలిపించుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపైన ఓట్లు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఒక్క అవకాశం ఇచ్చి సనత్‌నగర్ భవిష్యత్ మార్చే అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు.

**భారీ బైక్ ర్యాలీ:** కాంగ్రెస్ పార్టీ ప్రచారం ముగింపులో భాగంగా రామ్‌గోపాల్ పేట లోని కిమ్స్ ఆసుపత్రి వద్ద నుంచి పద్మారావునగర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కోట నీలిమ మాట్లాడుతూ కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు.

# కెసిఆర్‌కు ఓటు వేస్తే కాటు ఖాయం

## కామారెడ్డి భూములు కంచెవేసి కాపాడుకుంటా

## మాస్టర్ ప్లాన్ మళ్లీ తెరపైకి వస్తుంది

## దోమకొండ బిబిపేట కామారెడ్డిలో రేవంత్ ఎన్నికల ప్రచారం



**కామారెడ్డి(హైదరాబాద్)నవంబర్ 28,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ అధినేత చంద్రశేఖర్‌రావు పాములాంటి వాడు ఓటు వేశారో మిమ్మల్ని కాటు వేస్తాడని కామారెడ్డి అభ్యర్థి టిపిసిసిఅధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. మంగళవారం కామారెడ్డి నియోజకవర్గంలో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. కామారెడ్డి పట్టణంలో రోడ్‌షో వీధికూడలిలో సమావేశాలు చేశారు. దోమకొండ, బీబీనపేటలో ఆయన సభల్లో పాల్గొని ప్రజలను తనకుఓటు వేయాలనికోరారు. పదేళ్ళుగా సిఎం గా ఉన్న కెసిఆర్ ఇక్కడి ప్రజలను మోసం చేశారు. పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు ఇవ్వలేదు. భూములకు పట్టాలు ఇవ్వలేదు. నిరుద్యోగులకు ఉద్యోగాలలుఇవ్వలేదు. కానీఇప్పుడు వచ్చిఓటు వేయాలని అడుగుతుండు అని రేవంత్ విమర్శించారు. పదేళ్ళుగా గుర్తుకు రాని అమ్మగారి వూరు ఇప్పుడు ఆయనకు గుర్తుకు వచ్చింది. సిద్దిపేట సిరిసిల్ల కాదని ఇక్కడ ఆయన పోటికిదిగిండు అంటే కారణం మీ భూముల పై కన్నేసిండు కనుకనే అని ఆయన హెచ్చరించారు. ఎన్నికల తరువాత మాస్టర్ ప్లాన్ తెరపైకితెస్తాడు. మీ భూములు గుంజుకుంటడుఅని రేవంత్ జోస్యంచెప్పారు. కెసిఆర్‌నునమ్మడంల అంటే పాములను పక్కన పెట్టుకొని పడుకోవడమే అని ఆయన జాగ్రత చెప్పారు. కామారెడ్డిభూములు కంచెవేసి కాపాడుకుంటా నేను అందుకే ఇక్కడ పోటికిదిగిన అని ఆయన అన్నారు. కెసిఆర్ గెలిచినా ఓడినా ఫామ్ హౌజ్‌లో పడుకుంటారు అని అపహాస్యం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేదలకు సంక్షేమ పథకాలు అందుబాటలోకి వస్తాయి. ఇందిరమ్మరాజ్యంలో ఆరు గ్యారెంటీలు అమలులోకి వస్తాయి. బీబీపేటలో మాట్లాడుతూ గజ్వేల్‌లో భూములను పందికొక్కువలే కెసిఆర్ మేసిండు, అల్లుడికి సిద్దిపేట కొడుక్కు సిరిసిల్ల పంచిపెట్టిండు కెసిఆర్ ఉపాయంతో కామారెడ్డికి వచ్చిండుకామారెడ్డి నియోజకవర్గంలో రైతులకున్న భూములు కొల్లగొట్టడానికి కెసిఆర్ వచ్చాడు. డిసెంబర్ 9న ఇందిరమ్మ రాజ్యం వస్తుంది. కాంగ్రెస్ వచ్చిన రైతు బంధు ఆగదు అని ఆయన భరోసా ఇచ్చారు. పాముకు ఎవరైనా పాలు పోస్తారా? మీరు కెసిఆర్‌నెత్తిన పాలు పోయకండి అది మీకే ప్రమాదం అని కామారెడ్డిలో జరిగిన వీధికూడలి సమావేశాల్లో ప్రజలకు హెచ్చరిక చేశారు.

# నేటి నుంచి మూడు రోజులు మద్యం దుకాణాలు బంద్

## ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవన్న ఇసి

## వైన్స్ షాపుల ఎదుట మందుబాబుల క్యూ

**హైదరాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజుల పాటు మద్యం దుకాణాలు, బార్లు మూతపడనున్నాయి. బుధవారం నుంచి శుక్రవారం వరకు మద్యం దుకాణాలను విధిగా మూసి వేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఈమేరకు తమ ఆదేశాలు కచ్చితంగా అమలయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ అధికారులకు సూచించింది. నిబంధనలు ఉల్లంఘించిన మద్యం దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ అధికారులు చర్యలను ముమ్మరం చేశారు. అలాగే, హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ట్రై కమిషనరేట్ల పరిధిలోని మద్యం దుకాణాలు, బార్లు నిబంధనలు పాటించేలా ఆయా కమిషనరేట్ల పోలీసు అధికారులు చర్యలకు ఉపక్రమించారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. బెల్టు షాపులను సైతం వదలకుండా ఎక్కడా బహిరంగంగా మద్యం విక్రయాలు జరుగకుండా చర్యలు చేపట్టాలరు. ఈ నేపథ్యంలో మంగళవారం మద్యాహ్నం నుంచే వైన్స్ షాపుల ఎదుట మందు బాబులు భారీగా బారులు తీరారు. ఒకరిపై ఒకరు ఎగబడి మరీ మద్యం బాటిళ్లను కొనుగోలు చేశారు. మూడు రోజులకు సరిపడా మద్యాన్ని ముందస్తుగా స్టాక్ చేసి పెట్టుకున్నారు. అయితే, కొన్ని చోట్ల మద్యం కోసం మందుబాబుల మధ్య తోపులాట కూడా జరిగింది.

# కెసిఆర్ నియంత పాలనకు చరమగీతం పాడాలి

## తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం



మంగళవారం మీడియాతో మాట్లాడుతున్న టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోదండరాం.

**తాండూరు, నవంబరు 28, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నియంత పాలనకు చరమగీతం పాడాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. మంగళవారం తాండూరు పట్టణంలోని ఎస్వీఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నిరుద్యోగ యువ గర్జన సభకు ముఖ్య అథితిగా కోదండరాం హాజరయ్యారు. ఉద్యమ కారులు విఠల్, అశోక్‌తో పాటు కాంగ్రెస్ అభ్యర్థి మనోహార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఉమ్మడి పోరాటాల ఫలితంగా అమరవీరుల బలిదానాలతో సాధించుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ నియంతన పాలన సాగిస్తున్నారని అన్నారు. ఉద్యమ ఆకాంక్ష దిశగా అడుగులు వేయకపోగా రాజ్యాంగ విలువలకు తిలోదకాలిచ్చి.. రాజ్యాంగ వ్యవస్థను కుప్పకూల్చి తెలంగాణ రాష్ట్రాన్ని ఒక కుటుంబ జాగీరుగా మార్చుకున్నారని విమర్శించారు. నిధులను తన కుటుంబానికి మళ్లించుకొని నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మించిన మన నీటి ప్రాజెక్టులు కుంగిపోయి ప్రమాదంలో పడ్డాయని తెలిపారు. కాలువల్లో కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి నిళ్ల పారుడేమో గాని ప్రాజెక్టుల పేరుతో కేసీఆర్ సాగించిన అవినీతి డబ్బుల కట్టలు ఎన్నికల్లో ప్రవహిస్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజలంతా ఐక్యంగా నిలిచి కేసీఆర్ కుటుంబాన్ని సాగనంపాలని పిలుపునిచ్చారు. మరోవైపు కాంగ్రెస్ పెట్టిన 6గ్యారెంటీ పథకాలు నిరుపేద ప్రజలకు ఎంతో లబ్ది చేకూరుతుందని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తుందని తెలిపారు.

రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలనను అంతం చేసి కాంగ్రెస్ పార్టీని గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ తాండూరు నియో జకవర్గ కన్వీనర్ సోమశేఖర్, కాంగ్రెస్ రాష్ట్రనాయకురాలు కల్వ సుజాత, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా ప్రకటనలు ఎన్నికల ఉల్లంఘన కానేకాదు

## కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ వివరణ

**హైదరాబాద్,నవంబర్28,ప్రభాతవార్త:** తెలంగాణలో పత్రికా ప్రకటనలు ఇవ్వడం ఉల్లంఘన కాదని కర్నాటక ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ సమర్థించుకున్నారు. బెంగళూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ కర్ణాటక ప్రభుత్వం ప్రకటనలు ఆపాలని ఇచ్చిన ఉత్తర్వులు ఎన్నికల ప్రవర్తన నిబంధనలు ఉల్లంఘన కిందికి రావని ఆయన అన్నారు. ఈ ప్రకటనలో ఎక్కడ కూడా ప్రజలను ఓట్లు వేయాలని అభ్యర్థించలేదని ఇదే విషయాన్ని ఈసికి తెలియజేస్తున్నామని తెలిపారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం గత ఆరు నెలలుగా అమలు చేస్తున్న పథకాల గురించి తెలంగాణ వార్తా పత్రికల్లో ప్రకటనలు ఇవ్వడాన్ని నిలిపివేయాలని సోమవారం ఈసి ఆదేశించింది. ఇప్పటి వరకు ఇచ్చిన ప్రకటనలపై సంజాయిషీ ఇవ్వాలని ఆ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి సోమవారం మెమోను జారీచేశారు. కర్ణాటకలో గ్యారెంటీలు సక్రమంగా అమలు చేయడం లేదంటూ ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శల నేపథ్యంలో తమ ప్రభుత్వం చేసినవే ప్రకటనలో రూపంలో ఇచ్చామని డికె అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి మేం ఉల్లంఘించలేదు. మేం ఏం చేశామో దాన్నే కర్ణాటకతోపాటు వేర్వేరు రాష్ట్రాలలో ప్రతిక ప్రకటన ఇచ్చాం అది కర్ణాటక తమిళనాడు, తెలంగాణ కావొచ్చుఇందులో తప్పేముందని డికె ప్రశ్నించారు ఒక వేళ ఓట్లు అభ్యర్థిస్తే తప్పు అవుతుంది.


# బిఆర్ఎస్ ఉద్యమ ఆకాంక్షలను పాతరేసింది

## ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలి: సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి




**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అధికార బీఆర్ఎస్ ఉద్యమ ఆకాంక్షలకు పాతరేసిందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి విమర్శించారు. రేపు జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను చిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్‌పాష, జస్టిస్ చంద్ర కుమార్, ఓట్ నీట్ గ్యారంటీ సంస్థ అధ్యక్షురాలు సౌగ్రబేగం, తెలంగాణ ఉద్యమకారుడు పాశం యాదగిరితో కలిసి మంగళవారం మీడియాతో మాట్లాడారు. పదేళ్ల కాలంలో కేసీఆర్ ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చలేదని చాడ విమర్శించారు. ఎన్నికల హామీలను అమలు చేయలేదన్నారు. ఆత్మగౌరవ పరిపాలన కూడా లేదన్నారు. సీఎంను మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా కలిసే పరిస్థితులు లేవన్నారు. రాష్ట్రంలో పదేళ్లుగా రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగుతోందని .. ప్రజలు మార్పు కావాలని కోరుకుంటున్నారని అన్నారు. ఏపీలో రాజకీయంగా నష్టపోతామని తెలిసినప్పటికీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని చాడ వెంకట్‌రెడ్డి గుర్తు చేశారు. తెలంగాణను ఇచ్చిన కాంగ్రెస్‌కు ప్రజలు పట్టం కట్టాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ గెలిసే ప్రజా ప్రభుత్వం ఏర్పడుతుందని చాడ ఆశాభావం వ్యక్తం చేశారు. జస్టిస్ చంద్ర కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో 2.70 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని.. వాటిని భర్తీ చేయడంలో కేసీఆర్ విఫలమయ్యారని విమర్శించారు.

# బూటకపు హామీలతో ప్రజలను మోసగిస్తున్న కాంగ్రెస్: బిజెపి ఎంపి డా.లక్ష్మణ్



**హైదరాబాద్, నవంబరు 28 ప్రభాతవార్త:** కాంగ్రెస్ బూటకపు హామీలితో ప్రజలను మోసం చేస్తోందని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ మండిపడ్డారు. మంగళవారం మీడియా సెంటర్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. గత మూడు రోజులుగా బిజెపి జాతీయ నాయకత్వం మోడి, అమిత్ షా, నడ్డాలు ప్రచారంలో పాల్గొన్నారని, ఈ ప్రచారానికి అనూహ్యమైన స్పందన వచ్చిందన్నారు. మోడిపై ప్రజలకు అపారమైన విశ్వాసాన్ని వ్యక్తంచేస్తున్నారన్నారు. బిజెపి మేనిఫెస్టో ఒక పవిత్రగ్రంథంగా ప్రజలు భావిస్తున్నారన్నారు. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాన్ని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ప్రధాని రోడ్ షోకు, సభలకు విశేష ఆదరణ లభించింది. ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు ప్రజలు నమ్మడం లేదన్నారు. కెసిఆర్ అబద్ధపు మాటలు, వాగ్దానాలు విని ప్రజలు విసిగి వేసారి పోయరన్నారు. బిజెపి మేనిఫెస్టో ప్రజలు మనోగతాన్ని ప్రభావితం చేసే సంకల్ప పత్రం అన్నారు. వేలపాట మాదిరిగా పోటీ పడి పథకాలను ప్రకటిస్తున్నారన్నారు. ప్రజల దీర్ఘకాలిక ప్రయోజనాలకు సంబంధించిన ఆమోదయోగ్యమైన హామీలను బిజెపి ఇచ్చిందన్నారు. అప్పుల కుప్పగా మారిన తెలంగాణ అధోగతి పాలు కావద్దు అన్నారు. కర్ణాటక ప్రజలు సొమ్ముతో తెలంగాణలో ఎన్నికల ప్రకటనలు ఇస్తున్నారు. కర్ణాటక కాంగ్రెస్‌కు ఏటిఏంగా మారిందన్నారు. బిజెపికి ఓటు వేయాలని బిసిలు, ఎస్సీలు, మహిళలు నిర్ణయించుకున్నారన్నారు. కారు షెడ్యూకు పోతుందని, కమలం వికసిస్తుందన్నారు. చరిత్రలో కాంగ్రెస్‌కు 60 సీట్లు దాటిన దాఖలాలు లేవు అన్నారు. ఇప్పుడు 60 సీట్లు వస్తాయని ఎట్లా ఊహించుకుంటున్నారని ప్రశ్నించారు. తెలంగాణప్రాంతంలో ఇప్పటి వరకు కాంగ్రెస్‌కు 60 సీట్లు ఇచ్చిన పరిస్థితి లేదన్నారు. ఆంధ్రా ప్రాంతం ఎమ్మెల్యేలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందన్నారు. మోడి మూడు రోజుల పర్యటన పార్టీ విజయానికి ఎంతో దోహదం చేసిందన్నారు. బిజెపి ఏ మతానికి వ్యతిరేకం కాదన్నారు.

# రాష్ట్రంలో ఎస్ఎంఎస్‌లపై నిషేధం

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి గడువు ముగియడంతో బల్క్ ఎస్ఎంఎస్‌లపై అధికారులు నిషేధం విధించారు. పోలింగ్ ముగియనున్న ఈ నెల 30వ తేదీ సాయంత్రం వరకూ అభ్యంతరకర, రాజకీయ పరమైన, బల్క్ ఎస్ఎంఎస్‌ల ప్రసారంపై ఎన్నికల అధికారులు నిషేధం ఉన్నట్లు ప్రకటించారు. వీటిపై నిశితంగా పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల కమి షన్ ఆదేశాలు, సూచనలను ఉల్లంఘించేలా ఎస్ఎంఎస్‌లు పంపరాదని స్పష్టం చేశారు. ఈ నిబంధనలు ఉల్లంఘిస్తే విచారణ జరిపి భారత శిక్షాస్మృతి ప్రజా ప్రాతినిధ్యం చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఐపిఎల్ తరహాలో కొత్త క్రికెట్ లీగ్



## మార్చి 2 నుండి 9 వరకూ జరగనున్న టోర్నీ

హైదరాబాద్, నవంబరు 28: ప్రభాతవార్త: ఇండియన్ క్రికెట్‌లోకి మరో కొత్త లీగ్ రాబోతున్నది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) తరహాలోనే ఈ కొత్త లీగ్ ఉంటుంది. దీనికి సంబంధించి ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వచ్చే ఏడాది 2024 నుండి లీగ్ ప్రారంభమవుతుందని సంబంధిత వర్గాలు ప్రకటించాయి. టీ 10 ఫార్మాట్‌లో టెన్నిస్ బాల్ క్రికెట్ లీగ్‌ను తీసుకొస్తున్నారు. దీనికి ఇండియన్ స్ట్రీట్ ప్రీమియర్ లీగ్ (ఐఎస్‌పీఎల్) గా పేరు పెట్టారు. ఇందులో ఆరు ఫ్రాంచైజీలు పాల్గొబోతున్నాయి. మహారాష్ట్రకు చెందిన ముంబై, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన హైదరాబాద్, కర్నాటకకు చెందిన బెంగుళూరు, తమిళనాడులోని చెన్నై, పశ్చిమబెంగాల్‌లోని కోల్‌కతా, జమ్మూ అండ కశ్మీర్‌కు చెందిన శ్రీనగర్ ఫ్రాంచైజీలు ఇండియన్ సిట్ ప్రీమియర్ లీగ్‌లో ఉండనున్నాయి. ఈ 6 టీములు మొత్తం 19 మ్యాచ్‌లను ఆడతాయి. ప్రతీ జట్టులో 16 మంది ప్లేయర్లు, మరో 6 గురు సపోర్ట్ స్టాఫ్ ఉంటారు. స్టాఫ్‌కు 10 లక్షల రూపాయలను ఫీజుగా నిర్ణయించారు. ప్రతీ ఫ్రాంచైజీ పర్స్ కోటి రూపాయలుగా పేర్కొంది. వేలంలో ప్లేయర్ బేస్ ప్రైస్ 3 లక్షల రూపాయలుగా ఉంటుంది. వచ్చే ఏడాది ఫిబ్రబరి 24వ తేదీన వేలం నిర్వహించనున్నారు. మార్చి 2 నుండి 9వ తేదీ వరకూ టోర్నీ జరగనుంది. ఇండియన్ స్ట్రీట్ ప్రీమియర్ లీగ్ వెల్లడించిన వివరాల ప్రకారం అంతర్జాతీయ క్రికెట్ ఆడే క్రికెటర్ల మాదిరిగా ఆడాలని కలలు కనే పదుల సంఖ్యలో యువకుల కోసం ఈ చొరవను తీసుకున్నారు. భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) కోశాధికారి ఆశిష్ షెలార్, ముంబై క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అమోల్ కాలేలు ఈ కొత్త ఇండియన్ స్ట్రీట్ ప్రీమియర్ లీగ్‌లో కమిటీ సభ్యులుగా ఉన్నారు.



# సయ్యద్ మోడీ టోర్నీ నుండి వైదొలగిన భారత్ షట్లర్లు

హైదరాబాద్, నవంబరు 28: ప్రభాతవార్త: భారత్ స్టార్ షట్లర్లు హెచ్‌ఎస్ ప్రణయ్, లక్ష్యసేన్ కీలక టోర్నీ నుండి తప్పుకున్నారు. మంగళవారం ప్రారంభమైన సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నుండి ఈ ఇద్దరూ వైదొలగడం విశేషం. ప్యారిస్ ఒలింపిక్స్-2024 బెర్తుపై గురిపెట్టిన ప్రణయ్, లక్ష్యసేన్‌లు తీరిక లేని షెడ్యూల్ ఉండటంతో దాని నుండి కాసింత విశ్రాంతి తీసుకోవాలని నిర్ణయించుకున్న మీదట సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నుండి వైదొలగారు. వచ్చే సీజన్‌లో ప్రణయ్, లక్ష్యసేన్‌లు తమ ర్యాంక్ మెరుగుపరుచుకోవడంపై దృష్టి పెట్టనున్నారు. మరోవైపు గాయం నుండి కోలుకుంటున్న పివీ సింధు కూడా ఈ టోర్నీలో ఆడటం లేదు. భారత్ నుండి ఆరో సీడ్ కిదాంబి శ్రీకాంత్, ప్రియాన్షు రజావత్, బి సాయి ప్రనీత్, సమీర్ వర్మలు పురుషుల సింగిల్స్‌లో పోటీ పడనున్నారు. శ్రీకాంత్ తొలి రౌండ్‌లో చియా హావో లీ (చైనీస్ తైపీ)తో, దిమిత్ర పనరిన్ (కజకిస్థాన్)తో తలపడనున్నారు. మాజీ వరల్డ్ నంబర్ వన్ సమీర్ వర్మ తొలి మ్యాచ్‌లో వాంగ్ జూ వీ (చూనీస్ తైపీ)ని ఢీకొట్టనున్నాడు. 19వ ఆసియా గేమ్స్ టీమ్ విభాగంలో ప్రణయ్, లక్ష్యసేన్, శ్రీకాంత్ రజతం గెలిచిన విషయం తెలిసిందే. ఫైనల్‌కు ముందు వెన్ను నొప్పితో బాధపడిన ప్రణయ్, తాజగా చైనా మాస్టర్స్ సూపర్ 750 టోర్నీలో సెమీస్ వరకూ వెళ్లాడు. ఇక కెనడా ఓపెన్ విజేత లక్ష్యసేన్ వచ్చే సీజన్‌లో రాణించాలనే పట్టుదలతో ఉన్నాడు.

# అలుపెరుగని వీరుడు

### వెయ్యి వికెట్ల క్లబ్‌లో భారత్ బౌలర్ చావ్లా అరుదైన ఘనత

హైదరాబాద్, నవంబరు 28: ప్రభాతవార్త: టీమిండియా వెటరన్ ఆటగాడు, స్పిన్నర్ పీయూష్ చావ్లా క్రికెట్‌లో అరుదైన ఘనత సాధించాడు. పోటీ క్రికెట్‌లో 1,000 వికెట్లు తీసి భారత్ గొప్ప బౌలర్లలో ఒకడిగా నిలిచాడు. ప్రస్తుతం విజయ్ హాజరే ట్రోఫీ ఆడుతున్న ఈ సీనియర్ స్పిన్నర్ అరుణాచల్‌ప్రదేశ్‌తో మూడు వికెట్లు తీసి ఈ మైలు రాయిని అందుకున్నాడు. ఈ రికార్డును ముంబై ఇండియన్స్ తమ సోషల్ మీడియాలో షేర్ చేసింది.




మెగా మైల్ స్టోన్-1001 వికెట్లు పీసీ భాయ్ అంటూ పోస్ట్‌లో పేర్కొన్నారు. 2005 నుండి చావ్లా పోటీ క్రికెట్‌ను ఆడుతున్నాడు. గుజరాత్‌కు చెందిన ఈ లెగ్ స్పిన్నర్ ఫస్ట్ క్లాస్, లిస్ట్ ఎ గేములు ఆడాడు. మొత్తం ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 445 వికెట్లు, లిస్ట్ ఏ క్రికెట్‌లో 254 వికెట్లు, టీ20 క్రికెట్‌లో 302 వికెట్లు పడగొట్టాడు. ప్రస్తుతం చావ్లా ఖాతాలో 1,001 వికెట్లు ఉన్నాయి. 2006లో ఇంగ్లాండ్‌పై టీమిండియా తరపున అంతర్జాతీయ క్రికెట్ లోడి అడుగుపెట్టిన చావ్లా, జట్టులో పెద్దగా ప్రభావం చూపించ లేదు. టీమిండియాలో చోటు కోల్పోయినా 17 ఏళ్లుగా తన క్రికెట్ ప్రస్తానాన్ని కొనసాగిస్తూనే ఉన్నాడు. 3 టెస్ట్‌ల్లో 7 వికెట్లు, 25 వన్డేల్లో 35 వికెట్లు తీసుకున్న చావ్లా 7 టీ20లో 4 విరుటేకల సడగొట్టాడు. అయితే ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో మాత్రం చావ్లాకు మంచి రికార్డ్ ఉంది. అలాగే 181 మ్యాచ్‌ల్లో 179 వికెట్లు తీసి టాప్ 5 బౌలర్లలో ఒకడిగా నిలిచాడు. కోల్ కత్తా నైట్ రైడర్స్ తరపున ఈ లెగ్ స్పిన్నర్ ఎక్కువ మ్యాచ్‌లు ఆడాడు. ప్రస్తుతం ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ముంబై ఇండియన్స్ జట్టులో ఉన్నాడు. 2023లో జరిగిన ఐపీఎల్‌లో చావ్లా 22 వికెట్లు తీసి ముంబై తరపున టాప్ బౌలర్‌గా నిలిచాడు.

# ఆసిస్‌కు పెద్ద షాక్




## టి20 మధ్యలోనే స్వదేశానికి 6గురు ప్లేయర్స్

హైదరాబాద్, నవంబరు 28: ప్రభాతవార్త : భారత్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో మధ్యలోనే ఆస్ట్రేలియాకు పెద్ద షాక్ తగిలింది. వరుస ఓటములను చవిచూస్తున్న ఆసిస్‌కు ఇది మరో షాక్ తగిలినట్లయింది. సిరీస్ డిసైడర్ అయిన మంగళవారం జరుగుతున్న మూడో టీ20కి ఇద్దరు ఆస్ట్రేలియాకు చెందిన స్టార్ ఆటగాళ్లు దూరం అయ్యారు. వరల్డ్ కప్ జట్టులోని ఆరుగురు ప్లేయర్లు స్వదేశానికి బయలుదేరాలని నిర్ణయించుకున్నారు. ఇప్పటికే స్టీవ్ స్మిత్, అడం జంపా మంగళవారమే ఆస్ట్రేలియాకు బయలుదేరగా, మ్యాక్స్‌వెల్, జోష్ ఇంగ్లిష్, మార్కస్ స్టోయినిస్, సియాన్ అబాట్‌లు మంగళవారం జరిగిన మ్యాచ్ తరువాత, ఇంకా రెండు మ్యాచ్‌లు జరగాల్సి ఉండగానే బుధవారం ఆస్ట్రేలియా విమానం ఎక్కనున్నారు. దీంతో భారత్, ఆసిస్ మధ్య జరగాల్సిన రెండు టీ20లకు మంగళవారం ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు స్క్వాడ్‌ను ప్రకటించింది. ఇప్పటికే రెండు మ్యాచ్‌ల్లో నెగ్గి 2-0 ఆధిక్యంలో ఉన్న సూర్యకుమార్ సేన సిరీస్‌పై నజర్ వేసింది. గువాహటిలోని బర్సపర స్టేడియంలో మంగళారం 3వ సిరీస్ మ్యాచ్ జరిగింది. కాగా ఆస్ట్రేలియా స్క్వాడ్‌లో మాథ్యూ వేడ్ (కెప్టెన్), టిమ్ డేవిడ్, బెహ్రాన్‌డార్ఫ్, తన్వీర్ సంగా, కేన్ రిచర్డ్‌సన్, బెన్ ద్వార్‌షుస్, నాథ్ ఎల్లిస్, క్రిస్ గ్రీన్, ఆరోన్ హార్డీ, ట్రావిస్ హెడ్, బెన్ మెక్‌డెర్మాట్, జోష్ ఫిలిపేస ఉన్నారు. కాగా వరల్డ్ కప్ ఫైనల్లో ఓటమి నుండి తెరుకున్న భారత జట్టు టీ20 సిరీస్‌లో ఆసిస్ ఆటగాళ్లను హడలెత్తిస్తోంది. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని యువకులతో నిండిన టీమిండియా ఇప్పటికే రెండు టీ20ల్లో ఆస్ట్రేలియాను చిత్తుగా ఓడించింది. ప్రస్తుతం మూడో మ్యాచ్ జరుగుతుండగా, మధ్యలోనే ప్లేయర్లు ఈ నిర్ణయం తీసుకోవడం సంచలనమైంది. వైజాగ్‌లో జరిగిన మ్యాచ్‌లో ఆఖరి బంతికి గెలుపొందిన భారత్, తిరువనంతపురంలో రెండో మ్యాచ్‌ను సైతం ఇరగదీసింది. ఈ నేపథ్యంలో 6 గురు ప్లేయర్లు ఆస్ట్రేలియాకు పయనమవడం చర్చనీయాంశమైంది.

# చాంపియన్స్ ట్రోఫీకి మేమే ఆతిథ్యమిస్తాం

### అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌కు ఐస్‌లాండ్ క్రికెట్ బోర్డు లేఖ

హైదరాబాద్, నవంబరు 28: ప్రభాతవార్త : ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ నేతృత్వంలో జరుగనున్న ప్రతిష్టాత్మక చాంపియన్ ట్రోఫి-2025 కోసం తమ జట్టును పాకిస్థాన్‌కు పంపేందుకు భారత్‌తో సహా పలు దేశాలు ఇష్టపడటం లేదు. దాంతో ఈ టోర్నీ వేదికను పాక్ నుండి తరలిస్తారనే వార్తలు ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలో భారత్ తమ జట్టును పాక్‌కు పంపించకపోయి నట్లయితే అందుకు తమకు తగిన నష్టపరిహారాన్ని ఇవ్వాలని ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌కు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు స్పష్టం చేసింది. ఈ విధంగా పాక్‌లో జరగనున్న చాంపియన్స్‌ట్రోఫి విషయమై రోజు రోజుకూ వివాదాస్పదం కావడంతో ఐస్‌లాండ్ క్రికెట్ బోర్డు దీనిపై స్పందించింది. చాంపియన్ ట్రోఫీ 2025కు తాము ఆతిథ్యాన్ని ఇస్తామని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌కు ఐస్‌లాండ్ క్రికెట్ బోర్డు మంగళశారం లేఖ రాసింది. చాంపియన్స్ ట్రోఫీ నిర్వహణ హక్కులు తమకు ఇవ్వాలని ఎక్స్ వేదికగా క్రికెట్ కౌన్సిల్‌ను కోరింది.' మేము వెనక్కి తగ్గేవాళం కాదు. ఈ రోజు మేము ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ చాంపియన్ ట్రోఫీ-2025 ఆతిథ్యం కోసం బిడ్ వేశాం. గ్రెగ్ బార్క్లే బృందం ఏం చెప్తుందనే దాని కోసం ఎదురు చూస్తున్నాం' అని పేర్కొంది. కాగా షెడ్యూల్ ప్రకారం చాంపియన్స్ ట్రోఫీ-2025కి పాక్ ఆతిధ్యం ఇవ్వాల్సి ఉంది. కానీ భద్రతా కారణాల దృష్ట్యా భారత్ జట్టును పాకిస్థాన్‌కు పంపబోమని బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బిసిసిఐ) తేల్చిచెప్పింది. మరికొన్ని జట్లు కూడా పాక్ గడ్డపై ఆడేందుకు సిద్ధంగా లేవు. దాంతో అంతర్జాయతీయ క్రికెట్ మండలి ఈ సారి చాంపియన్స్ టోర్నీని తటస్థ వేదికై నిర్వహించే ఆలోచన చేస్తోంది. ఇక వన్డే వరల్డ్ కప్ పాయింట్ల పట్టికలో టాప్-7 స్థానాల్లోని జట్లు నేరుగా చాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించాయి. వీటిలో భారత్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, పాకిస్థాన్, అఫ్గానిస్థాన్, ఇంగ్లండ్, బంగ్లాదేశ్ క్రికెట్ జట్లు క్వాలిఫై అయ్యాయి. చివరి రెండు బెర్తుల కోసం శ్రీలంక, నెదర్లాండ్స్ పంకూనలతో పోటీపడనున్నాయి. ఈఏడాది ఆసియా కప్‌నిర్వహణలోనూ అనిశ్చితి నెలకొంది. చివరకు అంతర్జాతీయ క్రికెట్ మండలి హైబ్రిడ్ మోడల్‌లో శ్రీలంక, పాక్‌లో కొన్ని మ్యాచ్‌లు ఇప్పటికే నిర్వహించింది. ఈ నేపథ్యంలో పాక్‌లో జరపతలపెట్టిన ఛాంపియన్స్‌టోర్నీ నిర్వహణపై సందిగ్ధత నెలకొంది.

# రిలయన్స్ రిటైల్ టర్నోవర్ రూ.8 లక్షల కోట్లు!

ముంబై, నవంబరు 28: ఆసియాలోనే సంపన్నుడైనముఖేష్ అంబానీ రిలయన్స్ గ్రూప్‌ను విస్తరిస్తూ మార్కెట్‌ను ఏలుతున్నారు. నెమ్మదిగా ఆయన వ్యాపార బాధ్యతలు తన పిల్లలకు అప్పగిస్తు న్నారు. అందు లో ఇషా అంబానీ తండ్రికి తగ్గ తనయగా గుర్తింపు పొందుతోంది. ఇషా రిలయన్స్ రిటైల్ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి కంపెనీని దశల వారీగా విస్తరిస్తూ ప్రస్తుతం రూ.8 లక్షల కోట్ల కంపెనీగా మలిచింది. కంపెనీ అనేక ప్రఖాత విదేశీ బ్రాండ్లను దేశీయ వినియోగదారులకు అందుబాటులోకి తీసుకొస్తోంది. దాదాపు 7వేల టౌన్‌ల్లో సుమారు 18వేల స్టోర్లతో దూసుకెళ్తున్న రిలయన్స్ రిటైల్ అభివృద్ధి వెనుక ఇషా అంబానీతో పాటు కంపెనీలో ఉన్నత స్థానంలోని వ్యక్తుల కృషి ఎంతో ఉందని ఆమె తెలిపారు.




ఇప్పటికే బర్‌బెరీ, స్టీవ్ మాడెన్, అర్మానీ, బాలెన్సియాగా వంటి ప్రముఖ అంతర్జాతీయ బ్రాండ్లతో రిలయన్స్ జతకట్టడానికి ఇషా అంబానీ ఎంతో కృషి చేసింది. రోజూ కొత్త పుంతలు తొక్కుతున్న ఈ కంపెనీకి సారథిగాఉండడం కొంత కష్టమైన పని. అయితే కంపెనీలో కీలక నిర్ణయాలు తీసుకునే కొందరు విశ్వసనీయ సహాయకులను ఆమె నియమించుకున్నారు. రిలయన్స్ రిటైల్ కన్జూమర్ ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్ అండ్ లైఫ్‌స్టైల్, గ్రాసరీ, ఫార్మా రిటైల్ ఉత్పత్తులను విక్రయిస్తోంది. కంపెనీ తన మొదటి స్టోర్‌ను హైదరాబాద్ లోనే ప్రారంభించింది. 2020లో అమెరికా పెట్టుబడి సంస్థ సిల్వర్‌లేక్ 1.75 శాతం వాటాను రూ.7500 కోట్లకు కొనుగోలు చేసింది. కంపెనీలో కెకెఆర్ సంస్థ 1.28 శాతం వాటా కలిగి ఉంది. 2021లో ఫ్యూచర్‌గ్రూప్‌నకు చెందిన రిటైల్, హోల్‌సేల్, లాజిస్టిక్స్, వేర్‌హౌజింగ్ బిజినెస్‌ను రూ.24,713 కోట్లకు కొనుగోలు చేసింది. రిలయన్స్ రిటైల్ గత సంవత్సరం ఏకంగా 3,300 స్టోర్లను ప్రారంభించింది. 78 కోట్ల మంది ఈ స్టోర్లను కస్టమర్లు సందర్శిస్తుండగా, 100 కోట్ల లావాదేవీలు జరుగుతు న్నాయి. దీంతో కంపెనీ ప్రపంచంలో అత్యధికంగా ప్రజలు సందర్శిస్తున్న టాప్-10 రిటైల్ కంపెనీల్లో ఒకటిగానిలిచింది. రిలయన్స్‌రిటైల్ గత రెండేళ్ల కాలంలో ఏకంగా రూ.82,646 కోట్లను పెట్టుబడిగా పెట్టింది. ప్రస్తుతం దేశంలో 7వేల టౌన్‌ల్లో మొత్తం రూ.18వేల రిటైల్ స్టోర్లను కలిగి ఉంది. కంపెనీల్లో 2.45 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నట్లు సమాచారం. ఇషా కంపెనీ పగ్గాలు చేపట్టిన తర్వాత రిలయన్స్ రిటైల్ విలువ భారీగా పెరిగింది.

# వాహన విక్రయాలు రయ్..రయ్

న్యూఢిల్లీ, నవంబరు 28: ఈ పండుగ సీజన్లో వాహన రిటైల్ విక్రయాలు రికార్డుస్థాయిలో నమోదయ్యాయని ఆటోమొబైల్ డీలర్ల సమాఖ్య 'ఫాడా' వెల్లడించింది. ఒక్క ట్రాక్టర్లు మినహాయించి అన్ని విభాగాల అమ్మకాల్లో గణనీయ వృద్ధి నమోదైనట్లు తెలిపింది. నవరాత్రితో మొదలై ధన త్రయోదశి తర్వాత 15 రోజుల వరకు కొనసాగే 42 రోజుల పండుగ సీజన్‌లో మొత్తం వాహన విక్రయాలు 19 శాతం పెరిగాయి. క్రితం యేడాది 31,95,213 యూనిట్ల అమ్మకాలు జరగ్గా, ఈ సారి ఆ సంఖ్య 37,93,584 యూనిట్లకు చేరింది. ప్రయాణికుల వాహన విక్రయాలు 4,96,047 యూనిట్ల నుంచి 10 శాతం పెరిగి 5,47,246 యూనిట్లకు చేరాయి. సీజన్ మొదట్లో ఈ విభాగంలో విక్రయాలు స్తబ్దుగా ఉన్నప్పటికీ, దీపావళి నుంచి పుంజుకున్నాయని ఫాడా అధ్యక్షుడు మనీశ్ రాజ్ సింఘానియా తెలిపారు. ఈ విభాగంలో ఎస్‌యువిలకు అత్యధిక గిరాకీ లభించినట్లు పేర్కొన్నారు. కొత్త ద్విచక్ర వాహన విక్రయాల్లోనూ 21శాతం వృద్ధి నమోదైంది. క్రితం యేడాది 23,96,665 యూనిట్లు



అమ్ముడుకాగా, ఈసారి 28,93,107 యూనిట్లకు చేరాయి. గ్రామీణ ప్రాంతాల్లో గిరాకీ పుంజుకోవడంతో ఈ విభాగంలో రికార్డు స్థాయి విక్రయాలు నమోదైనట్లు ఫాడా తెలిపింది. వాణిజ్య వాహన విక్రయాలు ఎనిమిది శాతం పెరిగి 1,23,784 యూనిట్లకు చేరాయి. త్రీవీలర్ల రిజిస్ట్రేషన్లు 1,01,052 యూనిట్ల నుంచి 41శాతం పెరిగి 1,4,875 యూనిట్లకు చేరాయి. ట్రాక్టర్ల విక్రయాలు 86,951 యూనిట్ల నుంచి 86,572 యూనిట్లకు తగ్గాయి. ఈ ఒక్క విభాగపు అమ్మకాల్లోనే స్వలనప క్షీణత నమోదైంది. నవరాత్రి సమయంలో 8.3శాతం తక్కువ విక్రయాలు జరిగినప్పటికీ, క్రమంగా పుంజుకున్నాయి.

# భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, నవంబరు 28: ఉదయం స్వల్ప లాభాలతో ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్లు సమయం గడిచేకొద్దీ లాభాల బాటపట్టాయి. అదానీగ్రూప్ షేర్ల విజృంభణతో సూచీలు సూపర్ ర్యాలీని కొనసాగించాయి. మార్కెట్లు ముగిసే సమయంలో బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 204 పాయింట్లు, సూచి నిఫ్టీ 95 పాయింట్ల లాభంలో నిలిచాయి. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి 112పాయింట్లు, నిఫ్టీ మిడ్ క్యాప్ సూచి 228పాయింట్ల లాభంతో తమ ప్రయాణాన్ని ముగించాయి. అదానీ గ్రూప్ లిస్టెడ్ కంపెనీలు సుప్రీంకోర్టు ప్రకటన తర్వాత భారీ ర్యాలీని నమోదు చేశాయి. దీంతో ఒక్కరోజులోనే అదానీ గ్రూప్ మార్కెట్ విలువ దాదాపు 15 బిలియన్ డాలర్ల మేర పెరిగింది. ఇదే సమయంలో రాజీవ్ జైన్ జిక్యూజి పార్ట్నర్స్ కొన్నిగంటల్లోనే రూ.3వేల కోట్ల లాభాన్ని పొందింది. ఎన్ఎస్ఇలో అదానీఎంటర్‌ప్రైజెస్, అదానీపోర్ట్స్, టాటామోటార్స్, బిపిసిఎల్, కోల్ ఇండియా, ఓఎన్‌జిసి, బజాజ్ ఫిన్ సర్వ్, హీరో మోటార్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, గ్రాసిమ్ ఇండియా, హిండాల్కో, బజాజ్ ఆటో, బ్రిటానియా, ఎయిర్‌టెల్, ఎన్‌టిపిసి, టైటాన్, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఎస్‌బిఐ, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా స్టీల్, యుపిఎల్, విప్రో, టిసిఎస్, ఇన్ఫోసిస్ సహా మరిన్ని కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇదే క్రమంలో సిప్లా, అపోలో హాస్పిటల్స్, హిందుస్థాన్ యూనిలీవర్, సన్‌ఫార్మా, ఐటిసి, ఐషర్‌మోటార్స్, పవర్‌గ్రిడ్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, దివీస్‌ల్యాబ్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేర్లు నష్టాల్లో ముగిసాయి.

# డిసెంబర్ నుంచి మారిపోతున్న సిమ్‌కార్డు రూల్స్..

ముంబై, నవంబరు 28: మారిన ఆధునిక జీవితంలో మొబైల్ ఫోన్ అంతర్గత భాగంగా మారిపోయింది. ప్రతి ఒక్కరి ఇంట్లో మనుషుల కంటే ఫోన్ల సంఖ్య ఎక్కువగా ఉంటోంది. పైగా ఎలాంటి ప్రభుత్వ పథకాలు పొందాలన్నా అందుకు మొబైల్ నంబర్ తప్పనిసరిగా మారిపోయింది. ఈ క్రమంలో డిసెంబరు 1, 2023 నుంచి దేశంలో సిమ్ కార్డు నియమాలు మారిపోతున్నాయి. మీరు కొత్త సిమ్‌కార్డు కొనాలనుకుంటున్నట్లయితే ఈ మారిన నిబంధనలు తప్పక తెలుసుకోవాలి. దేశంలో విచ్చలవిడిగా పెరిగిపోతున్న నకిలీ సిమ్ మోసాలను అరికట్టేందుకు టెలికమ్యూనికేషన్ డిపార్ట్‌మెంట్ వీటిని ప్రవేశపెడుతోంది. రోజురోజుకూ పెరుగుతున్న స్కామ్ కేసులను అరికట్టేందుకు ఇవి డిసెంబర్ నుంచి అమల్లోకి వస్తున్నాయి. ఈ నిబంధనలను ఉల్లంఘించినందుకు జరిమానాలు, జైలు శిక్ష నుంచి చర్యలను ప్రభుత్వం అమల్లోకి తీసుకొస్తోంది. సిమ్ కార్డులను విక్రయించే డీలర్లు దీనికోసం ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. అలాగే వీరి పోలీస్ వెరిఫికేషన్ బాధ్యత సంబంధిత టెలికం ఆపరేటర్‌పైనే ఉంటుంది. దీనిని గనుక పాటించకపోతే రూ.10లక్షల జరిమానా విధించబడుతుంది. కస్టమర్లు తమ ప్రస్తుత నంబర్‌ల కోసం సిమ్‌కార్డ్‌లను కొనుగోలు చేస్తే, ఆధార్ స్కానింగ్, డెమోగ్రాఫిక్ డేటా సేకరణ తప్పనిసరి. కొత్త నిబంధనల ప్రకారం, పెద్ద మొత్తంలో సిమ్‌కార్డుల జారీ వ్యాపార కనెక్షన్లపై మాత్రమే ఉంటుంది. ఇదే క్రమంలో ఒక వ్యక్తి గతంలో మాదిరిగా ఒక ఐడిపై 9 సిమ్ కార్డులను పొందే దుకు అనుమతి ఉంటుంది. ఎవరిదైనా కార్డు సేవలను పూర్తిగా నిలిపివేసినట్లయితే ఆ నంబరు 90 రోజుల వ్యవధి తర్వాత మాత్రమే మరొక వ్యక్తికి ఇవ్వడం జరుగుతుంది. కొత్త నిబంధనలకు లోబడి ఉండడానికి సిమ్ అమ్మకం విక్రేతలు నవంబరు 30లోపు నమోదు చేసుకోవాలి. వీటిని ఉల్లంఘిస్తే రూ.10 లక్షల వరకు జరిమానా, జైలు శిక్షపడే అవకాశం ఉంది.



# వాణిజ్యం

# ఆన్‌లైన్ మోసాలకు చెక్!


న్యూఢిల్లీ, నవంబరు 28: పెరుగుతున్న ఆన్‌లైన్ లావాదేవీల మోసాలను అరికట్టేందుకు ప్రభుత్వం సరికొత్త వ్యూహం సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. ఇద్దరు వ్యక్తుల మధ్య ఒకస్థాయి మొత్తానికి మించి జరిగే తొలి లావాదేవీని నిర్దిష్ట సమయం పాటు నిలిపి ఉంచాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఏమైనా తప్పు జరిగినట్లు గుర్తిస్తే ఆ సమయంలో ట్రాన్సాక్షన్‌ను రద్దు చేసుకునే వెసులుబాటు ఉంటుందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఇద్దరు కీలక ప్రభుత్వ అధికారులు వెల్లడించినట్లు ఒక నివేదిక తెలిపింది. ఈ కొత్త విధానం వల్ల డిజిటల్ లావాదేవీల విషయంలో కొంత జాప్యం జరిగే అవకాశం ఉంది. అయినప్పటికీ సైబర్ మోసాలను అరికట్టేందుకు ఈ చర్య తప్పదనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. దాదాపు నాలుగు గంటల వ్యవధి తర్వాతే ట్రాన్సాక్షన్‌ను ప్రాసెస్‌చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. అయితే రిటైల్ లావాదేవీల్లో ఇబ్బందిలేకుండా రూ.2వేల కంటే ఎక్కువ మొత్తం చెల్లింపులకు మాత్రం నాలుగు గంటల వ్యవధి నిబంధనను వర్తింపచేయనున్నట్లు తెలుస్తోంది. ఐఎంపిఎస్, ఆర్‌టిజిఎస్, నెఫ్ట్‌తో పాటు యుపిఐ చెల్లింపులకు కూడా ఈ కొత్త నిబంధనను అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోందని అధికారులు తెలిపారు. ఇప్పటికే కొత్తగా క్రియేట్ చేసిన అకౌంట్‌లకు ఈ నిబంధన అమల్లో ఉన్న విషయం విదితమే. కొత్తగా యుపిఐ ఖాతా తెరిచినప్పుడు తొలి 24 గంటల్లో రూ.50వేలు మాత్రమే పంపగలం. కానీ తాజాగా ప్రభుత్వ యోచనలో ఉన్న ప్రణాళిక ప్రకారం గత చరిత్రతో సంబంధం లేకుండా ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగే తొలి లావాదేవీలన్నింటికీ నాలుగు గంటల వ్యవధి



నిబంధనను వర్తింపచేయను న్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి ఈ నిబంధనపై ఎప్పటి నుంచో చర్చ జరుగుతోందని అధికారులు తెలిపారు. కానీ ఇటీవల యూకో బ్యాంకు ఖాతాదారుల అకౌంట్లలో పొరపాటున రూ.820 కోట్లు జమ అయిన ఉదంతంతో ప్రభుత్వం అప్రమత్త మైనట్లు పేర్కొంది.

# 5యేళ్ల తర్వాత లాభాల్లోకి భారత్ పే..

ముంబై, నవంబరు 28: ప్రారంభమైన 5యేళ్ల తర్వాత ఫిన్ టెక్ పేమెంట్స్ స్టార్టప్ కంపెనీ భారత్ పే తొలిసారిగా లాభాలను నమోదు చేసింది. అక్టోబరులో కంపెనీ ఎబిటా పాజిటివ్ అంకెలను నమోదు చేసింది. అంటే పన్నులు, వడ్డీలు, డిప్రీసియేషన్ తగ్గింపులకు ముందు లాభాలు నమోదయ్యాయి. కంపెనీ చెల్లింపుల వ్యాపారంలో గణనీయమైన వృద్ధి కారణంగా గత యేడాదితో పోలిస్తే 31శాతం పెరిగింది. దీంతో వార్షిక ఆదాయం రూ.1500 కోట్లకు చేరుకున్నట్లు యూనికార్న్ ప్రకటించింది. 2023లో నెలకు సగటున రూ.60 కోట్లు నగదు కరిగిపోవటాన్ని కంపెనీ గణనీయంగా తగ్గించుకున్నట్లు తెలుస్తోంది. రాబోయే నెలల్లో సైతం కంపెనీ ఇదే వేగంతో వృద్ధిని కొనసాగిస్తుందని యాజమాన్యం ఆశాజనంగా ఉంది. ఈ విజయంపై భారత్‌పే సిఎఫ్ఒ స్పందిస్తూ అక్టోబరు తమకు గొప్ప నెలగా నిలుస్తుందని అన్నారు. ప్లాట్‌ఫారమ్‌లో రుణాలను అందించడం ద్వారా గణనీయమైన వృద్ధిని సాధించగలిగినట్లు పేర్కొన్నారు. అక్టోబర్‌లో కంపెనీ దాని ఎన్‌బిఎఫ్‌సి భాగస్వాముల ద్వారా వ్యాపారులకు రూ.640 కోట్లకు పైగారుణలను అందించింది. రుణ సేవలను తొలిసారిగా కంపెనీ 2019లో ప్రవేశపెట్టినప్పటి నుంచి ఇప్పటివరకు మొత్తంగా రూ.12,400 కోట్లకుపైగా రుణాలను అందించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Sy No.358/A, NH-5, Ankireddy Palem, Guntur Dist-522 005. Ph: 2355939, 2512322(0863), 9848812526 RNI No.APTEL/2004/13725, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act.